శనివారం
8•2•2020
కరీంనగర్
• వెల. రూ. 6.50
• సంపుటి 9 • సంచిక 224
• పేజీలు : 12 + 16

నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం • మన పత్రిక

PUBLISHED FROM KARIMNAGAR I HYDERABAD I WARANGAL I KHAMMAM I NALGONDA I MAHABUBNAGAR I NIZAMABAD

WWW. NTNEWS.COM
/NTDAILYONLINE

పులకించిన మేడారం

శుక్రవారం వరకు తల్లుల సేవలో 1.20 కోట్ల మంది

సమ్మక్క, సారలమ్మకు మొక్కులు చెల్లించుకున్న భక్తులు

అమ్మవార్లను దర్శించుకున్న ఇద్దరు గవర్నర్లు, సీఎం కేసీఆర్, మంత్రులు

మహానగరాన్ని తలపించిన వనం.. నేడు తల్లుల వనప్రవేశం


శుక్రవారం కోలాహలంగా మేడారంలోని గద్దెల ప్రాంగణం

సమ్మక్క, సారలమ్మల నామస్మరణతో మేడారం మారుమోగింది. శుక్రవారం ఇద్దరు అమ్మలు గద్దెలపై కొలువై ఉండటంతో భక్తులు ప్రవాహంలా తరలివచ్చారు. ఊరు వాడ, పట్టణం, నగరం అనే తేడాలేకుండా దారులన్నీ మేడారానికే పయనమయ్యాయి. మేడారం వనమంతా జనమై మహానగరాన్ని తలపించింది. రాష్ట్రంతోపాటు దేశంలోని పలు ప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు చెట్టు చేమల్లో గుడారాలు వేసుకొని పిల్లాపాపలతో నిద్రచేశారు. పిల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండా తల్లుల సేవలో తన్మయులయ్యారు. రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకున్నారు. అనంతరం అమ్మవార్లను దర్శించుకొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు ఇతర వీవీఐపీలు అమ్మవార్ల దీవెనలందుకున్నారు. ఐదు కిలోమీటర్ల చొప్పున ఏర్పాటుచేసిన క్యూలైన్లలో భక్తకోటి ప్రవాహంలా తరలివచ్చింది. భక్తులను దీవించి, ఆశీర్వదించిన సమ్మక్క శనివారం సాయంత్రం తిరిగి వనప్రవేశం చేయనున్నది. సారలమ్మ కన్నెపల్లికి, పగిడిద్దరాజు పూనుగుండ్లకు, గోవిందరాజులు కొండాయికి అదే సమయంలో వెళ్లనున్నారు.

2

శుక్రవారం మేడారంలో సమ్మక్కకు మొక్కుతున్న సీఎం కేసీఆర్. చిత్రంలో మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, ఎర్రబెల్లి తదితరులు

శుక్రవారం జేబీఎస్ స్టేషన్‌లో మెట్రోరైలును పచ్చ జెండా ఊపి ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు. చిత్రంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు, మంత్రులు కే తారకరామారావు, తలసాని శ్రీనివాస్‌యాదవ్, మల్లారెడ్డి, సీఎస్ సోమేశ్‌కుమార్, ఎల్‌అండ్‌టీ ఎండీ సుబ్రమణ్యన్, జీహెచ్‌ఎంసీ మేయర్ బొంతు రామ్మోహన్, సీపీ అంజనీకుమార్ తదితరులు

వరంగల్‌లో మైండ్‌ట్రీ

- మరో ప్రముఖ ఐటీ కంపెనీ సెంటర్ ఏర్పాటు
- సీఎం సలహాతో ముందుకొచ్చిన ఎల్‌అండ్‌టీ ఎండీ
- సంతోషకరమైన విషయమంటూ మంత్రి కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: మరో అంతర్జాతీయ ఐటీ కంపెనీ వరంగల్‌లో అడుగుపెట్టనున్నది. ఎల్‌అండ్‌టీ అనుబంధ మైండ్‌ట్రీ ఐటీ కంపెనీ వరంగల్‌లో తన సెంటర్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కే తారకరామారావు ట్విట్టర్ ద్వారా వెల్లడించారు. మెట్రో ప్రారంభంతోపాటు మరో సంతోషకరమైన విషయం అంటూ శుక్రవారం ట్వీట్‌చేశారు. ద్వితీయశ్రేణి పట్టణాలకు ఐటీ పరిశ్రమను విస్తరించాలనే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా అంతర్జాతీయంగా ప్రముఖ కంపెనీలు రాష్ట్రానికి వచ్చేందుకు ఆసక్తికనబరుస్తున్నాయి. తెలంగాణలో హైదరాబాద్ తరువాత అతిపెద్ద నగరమైన వరంగల్‌లో ఇప్పటికే రెండు ప్రముఖ ఐటీ కంపెనీలు తమ సంస్థలను స్థాపించాయి. తాజాగా మైండ్‌ట్రీ కూడా ఇదే బాటలో నడిచేందుకు సిద్ధమైంది. మెట్రోరైలు రెండో కారిడార్ ప్రారంభోత్సవంలో భాగంగా ఎల్‌అండ్‌టీ సీఈవో, ఎండీ ఎన్ సుబ్రమణ్యన్ శుక్రవారం ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ సలహాతో.. వరంగల్‌లో మైండ్‌ట్రీ సెంటర్‌ను ఏర్పాటుచేయడానికి సుముఖత వ్యక్తంచేశారు. మైండ్‌ట్రీ సంస్థ.. గ్లోబల్ టెక్నాలజీ కన్సల్టింగ్ అండ్ సర్వీసెస్ కంపెనీగా ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్నది. ఈ సంస్థ వరంగల్‌కు రావడం ద్వారా మరిన్ని కంపెనీలు ఇక్కడకు తరలివచ్చే అవకాశాలున్నాయి. వరంగల్ నగరానికి ఐటీ రంగంలో మంచి భవిష్యత్ ఉండనున్నది.

మెట్రో కొత్త చరిత్ర

జేబీఎస్ – ఎంజీబీఎస్ మార్గాన్ని ప్రారంభించిన సీఎం కేసీఆర్

మంత్రులతో కలిసి 11 కి.మీ మెట్రోలో ప్రయాణం

ఆధునిక విమానాశ్రయాలను తలపించేలా జేబీఎస్, ఎంజీబీఎస్ స్టేషన్లు

మెట్రో నిర్మాణంపై సీఎం కేసీఆర్ ప్రశంసలు.. అధికారులకు అభినందనలు

అందుబాటులోకి 69 కి.మీ.మార్గం

రెండు బస్‌స్టేషన్ల మధ్య నేటినుంచి మెట్రో సేవలు

దేశంలోనే రెండో అతిపెద్ద మెట్రోగా ఆవిర్భావం

హైదరాబాద్ సిటీబ్యూరో, నమస్తే తెలంగాణ:

హైదరాబాద్ మెట్రోలో కీలకఘట్టం ఆవిష్కృతమైంది. నగరంలో రెండు ప్రధాన బస్‌స్టేషన్లు.. జూబ్లీబస్‌స్టేషన్–మహాత్మాగాంధీ బస్‌స్టేషన్ల మధ్య 11 కిలోమీటర్ల మెట్రో మార్గం అందుబాటులోకి వచ్చింది. దీంతో ఢిల్లీ తర్వాత రెండవ అతిపెద్ద మెట్రోగా హైదరాబాద్ మెట్రో రైలు కొత్త చరిత్ర సృష్టించింది. కారిడార్–2 (జేబీఎస్– ఫలక్‌నుమా)లో భాగంగా నిర్మించిన మార్గాన్ని శుక్రవారం ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రారంభించారు. ఈ మార్గంలో శనివారం నుంచి ప్రయాణికులను అనుమతించనున్నారు. జేబీఎస్ మెట్రోప్రాంగణంలో ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించిన సీఎం.. తర్వాత ఈ మార్గంలో మెట్రోరైలుకు పచ్చజెండా ఊపారు. అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులతో కలిసి మెట్రోరైలులో ఎంజీబీఎస్ వరకు ప్రయాణించారు. మధ్యలో చిక్కడపల్లి స్టేషన్‌లో రైలు దిగి ప్రజలతో ముచ్చటించారు. అక్కడి నుంచి ఎంజీబీఎస్ మెట్రోస్టేషన్‌కు చేరుకొన్నారు. అక్కడ మంత్రులు, ప్రజాప్రతినిధులు, రాష్ట్రప్రభుత్వ, మెట్రో అధికారులతో సమావేశమయ్యారు. మెట్రోరైలు అధికారులు, ఇంజినీర్లు, సిబ్బందితో కలిసి ఫొటో దిగారు. ఎంజీబీఎస్ మెట్రోస్టేషన్ నిర్మాణాన్ని, అక్కడినుంచి బస్‌స్టేషన్‌కు కనెక్ట్ చేసిన స్కైవాక్‌ను పరిశీలించారు. అక్కడి మౌలికవసతులపై ఆరాతీశారు. జేబీఎస్, ఎంజీబీఎస్ మెట్రోస్టేషన్లు ఆధునిక విమానాశ్రయాలను తలపిస్తున్నాయని ప్రశంసించారు. మెట్రోస్టేషన్లు నిర్మించిన విధానం, వినియోగించిన అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంపై సంతోషం వ్యక్తంచేశారు. మెట్రో రైలు తియ్యని ఫలాలను నగరవాసులు ఇప్పటికే అనుభవిస్తున్నారని, హైదరాబాద్‌లో కాలుష్యం తగ్గించడంతోపాటు నగరాన్ని గ్లోబల్ సిటీగా మార్చేందుకు నగరంలోని

మిగతా 2వ పేజీలో

అవగాహన లేకే.. సైబర్ మోసాలు!

ఓఎల్ఎక్స్ 2020 సర్వే

హైదరాబాద్, నమస్తే తెలంగాణ:

వినియోగదారుల అవగాహనారాహిత్యంతో సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయి. టెక్నాలజీ, ఇంటర్నెట్ వంటివి అందుబాటులోకి వచ్చాక మోసాలు పెచ్చుమీరుతున్నాయి. ఆన్‌లైన్ లావాదేవీలకు సంబంధించిన ముఖ్య సమాచారాన్ని ఇతరులతో పంచుకొంటుండటంతో నష్టాలను తెచ్చిపెడుతున్నాయి. ఈ నెల 11న 'సేఫర్ ఇంటర్నెట్ డే' సందర్భంగా ఆన్‌లైన్ ఆర్థిక లావాదేవీల అంశంపై 'ఓఎల్ఎక్స్–2020 ఇంటర్నెట్ బిహేవియర్' పేరిట దేశవ్యాప్తంగా నిర్వహించిన సర్వేలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ఫోన్‌నంబర్, వ్యక్తిగత సమాచారం, క్రెడిట్, డెబిట్ కార్డుల వివరాలు, ఓటీపీ వంటి సమాచారం ఆన్‌లైన్‌లో ఇతరులతో పంచుకోకూడదని పోలీసులు, నిపుణులు హెచ్చరిస్తున్నప్పటికీ.. ఆన్‌లైన్‌లో ఆర్థిక లావాదేవీలు నిర్వహించేవారు వాటిని పట్టించుకోవడం లేదు. దేశంలో ఆన్‌లైన్ ఆర్థిక లావాదేవీలు నిర్వహిస్తున్నవారిలో 52 శాతం మంది తమ ఫోన్‌నంబర్, చిరునామాను స్వేచ్ఛగా అందరికీ వెల్లడిస్తున్నట్టు సర్వేలో తేలింది.

73% షరతులు, నిబంధనలు, పట్టించుకోని వారు

26% దేశంలో ఇంటర్నెట్ వినియోగించేవారిలో ఓటీపీ (వన్ టైమ్ పాస్‌వర్డ్)ని ఇతరులతో పంచుకుంటున్నవారు.

22% బ్యాంకు ఖాతాలు, పాస్‌వర్డ్‌లు, యూపీఐ పిన్, క్రెడిట్, డెబిట్‌కార్డుల వివరాలను ఇతరులకు చెప్తున్నవారు.

'ఓఎల్ఎక్స్ ఇంటర్నెట్ బిహేవియర్' సర్వేలో వెల్లడి

డిజిటల్ అక్షరాస్యత అవసరం

ప్రజలకు ఆర్థికపరమైన డిజిటల్ అక్షరాస్యత లేని కారణంగా ఓటీపీలు, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకుంటున్నారు. ఆర్థిక లావాదేవీలు చేసే యాప్‌లు వాడుతున్నప్పుడు వాటిపై అవగాహన కల్పించాలి. బ్యాంకుల నుంచి కూడా ప్రజల సమాచారం చోరీ అవుతున్నది. బ్యాంకు, మొబైల్ యాప్‌లను వినియోగించేముందు షరతులు, నిబంధనలు కచ్చితంగా చదువాలి. ప్రజలకు అర్థమయ్యే పరిభాషలో సంస్థలు.. నిబంధనలను అందుబాటులో ఉంచడం లేదు. ప్రజలు ఆన్‌లైన్‌లో ఆర్థిక లావాదేవీలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలి.

– నల్లమోతు శ్రీధర్, సైబర్ నిపుణుడు

48% తాము మోసపోయిన విషయాన్ని అంగీకరిస్తున్నవారు.

48% ఆన్‌లైన్ లావాదేవీలు, వెబ్‌సైట్లు, యాప్‌లు వినియోగించేటప్పుడు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలేదు.

- దేశంలోని మెజారిటీ ప్రజలు ఇప్పటికీ ఆఫ్‌లైన్ ద్వారానే ఆర్థిక లావాదేవీలను కొనసాగిస్తున్నారు.
- ఆర్థిక లావాదేవీలను ఆన్‌లైన్‌లో నిర్వహించినా.. నగదు బదిలీలు, ఆన్‌లైన్‌షాపింగ్, బిల్లులు చెల్లించడానికే పరిమితమయ్యారు.
- డిజిటల్ ఇండియా కార్యక్రమం దేశవ్యాప్తంగా సానుకూలమైన ఫలితాలనిస్తున్నదని సర్వే వెల్లడించింది.

ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కరోనా కాటు!

సార్స్ వ్యాధితో కలిగిన నష్టం కంటే అధికం

ఈ ఏడాది ప్రథమార్ధంలో 0.4 శాతం తగ్గనున్న ప్రపంచ జీడీపీ

చైనా ఆర్థిక వ్యవస్థ మందగిస్తే ప్రపంచానికే విపత్తు

ఐహెచ్ఎస్ మార్కిట్ వెల్లడి

8

పీఎఫ్ సొమ్ముపై పన్ను!

- సంస్థ వార్షిక వాటా రూ.7.5 లక్షలు దాటితే ట్యాక్సే
- ఈపీఎఫ్, ఎన్పీఎస్, ఇతర పదవీ విరమణ నిధులకు సీలింగ్
- కేంద్ర బడ్జెట్‌లో ప్రతిపాదన.. రిటైర్డ్ ఉద్యోగులకు మోదీ సర్కారు పోటు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:

ఉద్యోగులకు చేదు వార్త. వేతన జీవుల పన్ను ప్రయోజనాలకు తూట్లు పొడుస్తూ భవిష్యనిధిపైనా కేంద్రం కన్నుపడింది. ఇప్పటికే రిజర్వ్‌బ్యాంక్ బొక్కసానికి ఎసరుపెట్టిన మోదీ సర్కారు.. ఇప్పుడు శ్రామికుల కష్టార్జితాన్నీ దోచుకునే ఎత్తు వేసింది. పదవీ విరమణ అనంతరం పొందే సొమ్మునూ వదిలిపెట్టకుండా పన్నులను ప్రకటిస్తున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2020–21)గాను ఈ నెల 1న పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్), నేషనల్ పెన్షన్ స్కీం (ఎన్పీఎస్)లతో పాటు ఇతర ఉద్యోగానంతర నిధులపై కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ పన్నులను ప్రతిపాదించారు. దేశ ఆర్థికవ్యవస్థలో నెలకొన్న మందగమనంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న కేంద్రం.. ఎలాగైనా ఖజానాకు కాసుల్ని తరలించాలని చూస్తున్నది. పన్ను వసూళ్లు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో ప్రభుత్వ రంగ సంస్థల్లో పెట్టుబడుల ఉపసంహరణ లక్ష్యాన్ని ఈసారి ఏకంగా రూ.2 లక్షల కోట్లను దాటించింది. అయినా సరిపోదని చివరకు ఉద్యోగ భవిష్య నిధులనూ ట్యాక్స్ పరిధిలోకి లాగింది. వ్యక్తిగత ఆదాయం పన్ను (ఐటీ) చెల్లింపుదారులను కొత్త విధానం పేరిట గందరగోళానికి గురిచేసిన కేంద్ర ప్రభుత్వం.. రిటైర్మెంట్ ఉద్యోగుల నుంచీ పిండుకోవాలని

మిగతా 2వ పేజీలో

చికెన్ ధరలు (వెన్‌కాబ్) (రూ.)

ఫారం ధర	72.00	రిటైల్ లైవ్	94.00
డ్రెస్‌డ్	136.00	స్కిన్‌లెస్	155.00

గుడ్ల ధరలు (వందకు) (రూ.)

హైదరాబాద్	315.00	రంగారెడ్డి	315.00
మెదక్	315.00	కరీంనగర్	318.00
వరంగల్	318.00	డజన్ ధర	60.00

హస్తినలో నేడే పోలింగ్

- ఓటేయనున్న 1.47 కోట్ల మంది
- 70 నియోజకవర్గాల్లో 672 మంది పోటీ
- షాహీన్‌బాగ్ వద్ద అదనపు భద్రత
- విజయంపై ధీమాతో ప్రధాన పార్టీలు

5

భారం కావద్దని బాధగా వెళ్తున్నాం..

అప్పులు చేసి పెండ్లిచేయడం ఇష్టంలేదు

ఇద్దరి సమస్యలు ఒకేలా ఉండటంతో కలిసే నిర్ణయం తీసుకున్నాం

ఒకేఇంట్లో ఇద్దరు స్నేహితురాళ్లు ఆత్మహత్య

3

రాష్ట్రంలో ఓటర్లు 2.99 కోట్లు

కొత్త ఓటర్లు 1.44 లక్షల మంది

తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన ఎస్ఈసీ

3

అమ్మలకు నిలువెత్తు బంగారం

శుక్రవారం మేడారంలో తల్లులకు సమర్పించేందుకు చీరెసారెను తీసుకొస్తున్న సీఎం కేసీఆర్, ఎంపీ సంతోష్‌కుమార్

గోవిందరాజు గద్దెకు మొక్కుతున్న సీఎం కేసీఆర్

పగిడిద్దరాజు గద్దెకు మొక్కుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్. చిత్రంలో మంత్రులు ఇంద్రకరణ్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంపీ సంతోష్‌కుమార్ ఉన్నారు.

సారలమ్మ గద్దెకు మొక్కుతున్న సీఎం కేసీఆర్

- వనదేవతలకు చీరెసారె సమర్పించిన ఇద్దరు గవర్నర్లు, సీఎం కేసీఆర్
- ఘనస్వాగతం పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు
- బంగారం, జ్ఞాపిక అందజేసిన దేవాదాయ అధికారులు

ములుగు జిల్లా ప్రతినిధి, నమస్తే తెలంగాణ

ఆసియాలోనే అతిపెద్ద గిరిజన జాతరగా, తెలంగాణ కుంభమేళాగా పేరుగాంచిన సమ్మక్క, సారలమ్మ జాతరకు శుక్రవారం గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్, హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ బండారు దత్తాత్రేయ, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు హాజరై నిలువెత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించుకున్నారు. ఉదయం పది గంటలకు ఇద్దరు గవర్నర్లు హైదరాబాద్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో ములుగు జిల్లా మేడారం చేరుకున్నారు. వీరికి మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఇంద్రకరణ్ రెడ్డి, ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో గద్దెల వద్దకు తీసుకెళ్లగా అమ్మవార్లకు పట్టువస్త్రాలు, నిలువెత్తు బంగారాన్ని సమర్పించుకున్నారు. అనంతరం గవర్నర్ తమిళిసై మాట్లాడుతూ.. సమ్మక్క, సారలమ్మ దీవెనలు దేశంలోని ప్రతి ఒక్కరికీ అందాలన్నారు. తెలంగాణ ప్రజలందరికీ తల్లుల ఆశీస్సులు ఉండాలని కోరినట్టు తెలిపారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఇలాగే కొనసాగించాలని ఆకాంక్షించారు. మేడారం జాతరకు రావడం చాలా గొప్ప అనుభవమని, ఇంత గొప్ప జాతరకు హాజరుకావడం సంతోషంగా ఉన్నదన్నారు. హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ దత్తాత్రేయ మాట్లాడుతూ.. మేడారం జాతర ప్రకృతితో మమేకమై ఉన్నదని, తెలంగాణ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందాలని కోరుకున్నట్టు చెప్పారు.

నిలువెత్తు బంగారంతో సీఎం కేసీఆర్‌కు తులాభారం. చిత్రంలో మంత్రులు ఎర్రబెల్లి, అల్లోల, సత్యవతి, ఎంపీ సంతోష్‌కుమార్, ఎమ్మెల్యేలు శంకర్‌నాయక్, సీతక్క

సమ్మక్క గద్దెకు మొక్కుతున్న గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ దంపతులు. చిత్రంలో హిమాచల్‌ప్రదేశ్ గవర్నర్ దత్తాత్రేయ కూడా ఉన్నారు

మొక్కులు తీర్చుకున్న సీఎం కేసీఆర్

సీఎం కేసీఆర్ మధ్యాహ్నం ఎర్రవెల్లి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 1.10 గంటలకు మేడారం చేరుకున్నారు. ముఖ్యమంత్రికి మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ భాస్కర్, విప్‌లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు, జెడ్పీ చైర్మన్లు, ఇతర ప్రజాప్రతినిధులు ఘనస్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో తులాభారం వద్దకు తీసుకెళ్లారు. అక్కడ సీఎం నిలువెత్తు బంగారాన్ని దేవతలకు సమర్పించుకున్నారు. ఆలయ మర్యాదల ప్రకారంగా వనదేవతలకు సారే, చీరె సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజును సీఎం కేసీఆర్ దర్శించుకొన్నారు. స్థానిక ఎమ్మెల్యే సీతక్క, జెడ్పీ వైస్‌చైర్మన్ బడే నాగజ్యోతిలతో ఆలయ వివరాలను తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమాండ్ కంట్రోల్ రూమ్‌కు వెళ్లి మధ్యాహ్న భోజనం చేశారు. మధ్యాహ్నం 2 గంటలకు హైదరాబాద్‌కు తిరిగి బయలుదేరి వెళ్లారు. గవర్నర్లకు, ముఖ్యమంత్రికి దేవాదాయశాఖ అధికారులు బంగారం, పసుపు, కుంకుమ, శాలువ, జ్ఞాపికలను అందజేశారు.

తల్లుల కొలువులో జనం

వనదేవతల స్మరణతో ఉప్పొంగిన మేడారం.. శుక్రవారంవరకు అమ్మల సేవలో 1.20 కోట్ల మంది
మహానగరాన్ని తలపించిన వనం.. నేడు దేవతల వనప్రవేశం

శుక్రవారం భక్తులు చెల్లించుకున్న మొక్కులు, సమర్పించిన బంగారం (బెల్లం), ఇతర కానుకలతో నిండిన సారలమ్మ గద్దె ప్రాంతం

(మేడారం నుంచి వరంగల్ ప్రధాన ప్రతినిధి- నమస్తే తెలంగాణ)

ఎటు చూసినా జనం ప్రభంజనమై మేడారానికి పోటెత్తారు. తల్లుల దర్శనానికి రాష్ట్రం నుంచే కాకుండా దేశం నలుమూలల నుంచి తరలివచ్చిన భక్తులు మొక్కులు సమర్పించారు. బుధవారం సారలమ్మ, పగిడిద్దరాజు, గోవిందరాజులు, గురువారం తల్లి సమ్మక్క గద్దెపై కొలువుదీరినప్పటి నుంచి రెండువైపులా ఐదు కిలోమీటర్ల మేర ఏర్పాటుచేసిన క్యూలైన్లలో జనం ప్రవాహంలా తరలివచ్చి తల్లుల దర్శనం చేసుకున్నారు. భక్తుల రద్దీ విపరీతంగా పెరుగడంతో వీఐపీ, వీవీఐపీ సందర్శకుల కోసం జారీచేసిన ప్రత్యేక దర్శన పాసులను మూడుగంటలపాటు నిలిపివేశారు. శుక్రవారం ఇద్దరు గవర్నర్లు, సీఎం కేసీఆర్ తల్లులకు మొక్కులు చెల్లించిన సమయంలో సాధారణ భక్తుల దర్శనాన్ని నిలిపివేశారు. గద్దెల ప్రాంగణం ఎడతెరిపిలేని గంటా నాదాలతో మారుమోగిపోయింది. మేడారానికి దాదాపు పది కిలోమీటర్ల విస్తీర్ణంలో గుడారాలు ఏర్పాటుచేసుకున్న భక్తులు ఇంటిల్లిపాది తల్లుల దర్శనానికి గద్దెల వద్దకు బయలుదేరడం, అనంతరం తమతమ గుడారాలకు వెళ్లడం, ఈ రెండింటి నడుమ జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించడం వెరసి మేడారం పరిసర ప్రాంతం ఇసుకేస్తేరాలనంతగా జనంతో నిండిపోయి మహానగరాన్ని తలపించింది. నెత్తిన బంగారం మూటలు, చంకన పిల్లలను ఎత్తుకొని భక్తులు ఎండను సైతం లెక్కచేయకుండా తల్లులను దర్శించుకున్నారు. మహాజాతరకు శుక్రవారంవరకు 1.20 కోట్ల మంది భక్తులు తరలివచ్చారని, తల్లులను దర్శించుకున్నారని దేవాదాయశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి తెలిపారు.

తల్లులను చూసి తరించిన భక్తజనం

రెండేండ్ల ఎదురుచూపుల తర్వాత గద్దెలపై కొలువుదీరిన తల్లీబిడ్డలు సమ్మక్క- సారలమ్మలను చూసిన భక్తజనం తన్మయత్వంతో పరవశించిపోయారు. భక్తి, ముక్తి అంతా జంపన్నవాగులోనే అన్న భావనతో తలారా స్నానాలు చేసి తరించిపోయారు. తలనీలాలు సమర్పించి వనదేవతలకు ఇష్టమైన బంగారం (బెల్లం) నెత్తిన పెట్టుకొని తల్లులకు మొక్కు సమర్పించారు. ఆదివాసి సంప్రదాయాలు ఉట్టిపడేలా డోలు వాయిద్యాల మధ్య తల్లుల దర్శనానికి వెళ్లారు. వనం నుంచి జనంలోకి వచ్చిన దేవతలు భక్తజనులకు దీవెనలు అందజేస్తున్నారు.

నేడు దేవతల వనప్రవేశం

భక్తకోటిని దీవించి, ఆశీర్వదించిన సమ్మక్క శనివారం సాయంత్రం తిరిగి వనప్రవేశం చేయనున్నారు. సారలమ్మ కన్నెపల్లికి వెళ్లిపోనున్నారు. పగిడిద్దరాజు పూనుగుండ్లకు, గోవిందరాజులు కొండాయికి అదే సమయంలో వెళ్లిపోతారు. ఆదివాసీ గిరిజన సంప్రదాయల ప్రకారం వడ్డెలు గద్దెల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి తల్లులను తిరిగి ఎక్కడి నుంచి తోడ్కొని వచ్చారో తిరిగి అక్కడికే సాగనంపుతారు. ఈ తంతును వనప్రవేశంగా పిలుచుకొనే ఆచారం కొనసాగుతూ వస్తున్నది. వనదేవతలు జనప్రవేశం చేసి రెండురోజులు భక్తులకు దర్శనమిచ్చి తిరిగి వనప్రవేశం చేయడంతో రెండేండ్లకోసారి వచ్చే మహాజాతర పరిసమాప్తి అవుతుంది.

ముహూర్తం

సూర్యోదయం: 6.47 గంటలకు

సూర్యాస్తమయం: 6.07 గంటలకు

వికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరరుతువు, మాఘమాసం, శుక్లపక్షం చతుర్దశి సాయంత్రం 4.02 వరకు, తదుపరి పూర్ణిమ, నక్షత్రం: పుష్యమి రాత్రి 10.06 వరకు, తదుపరి ఆశ్లేష, అమృతఘడియలు: సాయంత్రం 4.12 నుంచి 5.41 వరకు, రాహుకాలం: ఉదయం 9.37 నుంచి 11.02 వరకు, దుర్ముహూర్తం: ఉదయం 6.47 నుంచి 8.18 వరకు, వర్జ్యం: ఉదయం 7.23 నుంచి 8.51 వరకు.

శుక్రవారం మెట్రో రైలు జేబీఎస్- ఎంజీబీఎస్ మార్గం ప్రారంభోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుతో డిప్యూటీ స్పీకర్ పద్మారావు, మంత్రులు మహమూద్‌అలీ, తలసాని, ఎమ్మెల్సీలు నాయిని నర్సింహారెడ్డి, యెగ్గె మల్లేశ్, నవీన్‌రావు, ఎంఎస్ ప్రభాకర్‌రావు, ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, వివేకానంద, ముఠా గోపాల్, దానం నాగేందర్, కాలేరు వెంకటేశ్, ప్రకాశ్‌గౌడ్, భేతి సుభాశ్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, ఎల్‌అండ్‌టీ ఎండీ, సీఈవో సుబ్రమణ్యన్, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి

మెట్రో కొత్త చరిత్ర

మొదటిపేజీ తరువాయి...

అన్ని ప్రాంతాలకు మెట్రోసేవలను విస్తరించేలా మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని సూచించారు. దాదాపు 45 నిమిషాలపాటు ఎంజీబీఎస్ స్టేషన్‌లోనే ముఖ్యమంత్రి కేసీఆర్.. అనంతరం అక్కడినుంచి రోడ్డుమార్గాన వెళ్లిపోయారు. ఎమ్మెల్సీ, రాష్ట్ర కురుమసంఘం అధ్యక్షుడు యెగ్గె మల్లేశం తండ్రి యెగ్గె రాములు ఇటీవల మృతిచెందడంతో ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు శుక్రవారం జేబీఎస్- ఎంజీబీఎస్ మార్గం ప్రారంభకార్యక్రమంలో పాల్గొన్న ఆయనను పరామర్శించారు. మెట్రోరైలు మార్గం ప్రారంభం సందర్భంగా పార్టీశ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున జేబీఎస్‌తోపాటు ఎంజీబీఎస్‌కు తరలివచ్చారు. జేబీఎస్- ఎంజీబీఎస్ మెట్రోమార్గం అందుబాటులోకి రావడంతో హైదరాబాద్‌లో మెట్రో మొదటిదశ దాపు పూర్తయింది. నాగోల్- రాయదుర్గం, ఎల్బీనగర్- మియాపూర్, జేబీఎస్- ఎంజీబీఎస్ మూడుమార్గాల్లో కలిపి మొత్తం 69 కిలోమీటర్లు అందుబాటులోకి వచ్చింది. ఢిల్లీ తర్వాత రెండో అతిపెద్ద ప్రాజెక్టుగా హైదరాబాద్ మెట్రోరైలు ఖ్యాతి సంపాదించింది.

మెట్రోలో అత్యాధునిక సాంకేతికతపై సీఎం సంతృప్తి: ఎన్వీఎస్ రెడ్డి

హైదరాబాద్‌లో మెట్రోస్టేషన్లు నిర్మించిన విధానం, వినియోగించిన అత్యాధునిక సాంకేతికపరిజ్ఞానంపై సీఎం కేసీఆర్ సంతోషం వ్యక్తంచేశారని మెట్రోరైలు ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. జేబీఎస్, ఎంజీబీఎస్ మెట్రో స్టేషన్లు ఆధునిక విమానాశ్రయాలను తలపిస్తున్నాయని చెప్పారని.. త్వరలో ఈ స్టేషన్లు ప్రయాణికులతో మరింత రద్దీగా మారుతాయని ఆశాభావం వ్యక్తంచేశారని పేర్కొన్నారు. నగరంలోని అన్నిప్రాంతాలకు మెట్రో సేవలను విస్తరించేలా మాస్టర్‌ప్లాన్ రూపొందించాలని సీఎం సూచించినట్టు తెలిపారు. హైదరాబాద్ మెట్రో సాంకేతికపరిజ్ఞానంలో ఢిల్లీ మెట్రో కంటే గొప్పదని.. భవిష్యత్తులోనూ ఈ విధానాన్ని అలాగే మెయిన్‌టేయిన్ చేయాలని సూచించారన్నారు. ఎంజీబీఎస్‌లో ఇంజినీర్లు, హెచ్‌ఎంఆర్‌ఎల్, ఎల్‌అండ్‌టీ ఎమ్మార్‌హెచ్‌ఎల్‌కు చెందిన సిబ్బందితో సీఎం కేసీఆర్ ఫొటోలు దిగారని వివరించారు. మెట్రోరైలు చిక్కడపల్లి స్టేషన్‌లో కొద్దిసేపు ఆగిన సమయంలో అక్కడ ఉన్న ప్రజలతో సీఎం కరచాలనం చేశారని.. వారు ఇచ్చిన పూలబొకేలను స్వీకరిస్తూ అభివాదం చేశారని ఎన్వీఎస్‌రెడ్డి వివరించారు.

మెట్రో రైలు పైలట్ క్యాబిన్‌లో ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌తో ఎల్‌అండ్‌టీ ఎండీ సుబ్రమణ్యన్

ప్రత్యేక ఆకర్షణగా మంత్రి కేటీఆర్

జేబీఎస్- ఎంజీబీఎస్ మెట్రో ప్రారంభోత్సవ కార్యక్రమంలో మున్సిపల్‌శాఖమంత్రి కేటీఆర్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. మెట్రోస్టేషన్ వద్దకు రాగానే పార్టీశ్రేణులు, అభిమానులు పెద్దఎత్తున కేటీఆర్‌ను కలిసేందుకు ఆసక్తిచూపారు. సెల్ఫీలు తీసుకొనేందుకు, కరచాలనం చేసేందుకు ముందుకురాగా.. అందరికీ అవకాశమిచ్చారు. కార్పొరేటర్లు, నాయకులు, అభిమానుల వద్దకు స్వయంగా వెళ్లి మాటామంతీ కలిపారు. మెట్రోరైలు ఉద్యోగులతో కరచాలనం చేసి సెల్ఫీ దిగడంతో వారి సంతోషానికి అవధుల్లేకుండాపోయింది. వీల్‌చైర్‌లో వచ్చిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న వద్దకు కేటీఆర్ వెళ్లి పలుకరించారు. డిప్యూటీ స్పీకర్ పద్మారావుతో మాట్లాడుతూ ఆయన కండ్లద్దాలు తీసి మళ్లీ పెట్టి అందరిలో నవ్వులు పూయించారు. ముఖ్యమంత్రి రావడానికి ముందుగానే జేబీఎస్ మెట్రోస్టేషన్‌కు చేరుకున్న కేటీఆర్ ప్రారంభానికి సిద్ధంగా ఉన్న రైలును పరిశీలించారు. హైదరాబాద్ మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, ఎల్‌అండ్‌టీ సీఈవో ఎండీ సుబ్రమణ్యన్, ఎల్‌అండ్‌టీ మెట్రోరైలు సీఈవో, ఎండీ కేవీబీ రెడ్డి, డీజీపీ మహేందర్‌రెడ్డితో చర్చించారు. మెట్రోరైలు క్యాబిన్‌కు వెళ్లి పైలట్‌తో మాట్లాడి.. వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో మంత్రులు మహమూద్‌అలీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్, సీహెచ్ మల్లారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, డిప్యూటీ స్పీకర్ టీ పద్మారావు, ఎంపీ రేవంత్ రెడ్డి, మేయర్ బొంతు రామ్మోహన్, డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్, ఎమ్మెల్సీలు శంభీపూర్ రాజు, నవీన్‌కుమార్, ఎగ్గె మల్లేశం, ప్రభాకర్, సలీం, ఎమ్మెల్యేలు బాల్క సుమన్, ముఠాగోపాల్, సుధీర్ రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, వివేక్, అరికెపూడి గాంధీ, సాయన్న, దానం నాగేందర్, మాగంటి గోపీనాథ్, కాలేరు వెంకటేశ్, భేతి సుభాష్‌రెడ్డి, మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్, డీజీపీ మహేందర్‌రెడ్డి, పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి ఆర్వింద్‌కుమార్, జీహెచ్‌ఎంసీ కమిషనర్ లోకేశ్‌కుమార్, హైదరాబాద్ కలెక్టర్ శ్వేతా మహంతి, సిటీ పోలీసు కమిషనర్ అంజనీకుమార్, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

లోకం పోకడ

ఇక ఈ రోడ్డు మార్గం మానేయండి, వెళ్తే వాయుమార్గం ద్వారా విదేశాలకు వెళ్లండి.. లేదా సొరంగమార్గం ద్వారా ఇంటికెళ్లండి

పీఎఫ్ సొమ్ముపై పన్ను!

మొదటిపేజీ తరువాయి...

నిర్ణయించింది. పార్లమెంట్ ఆమోదిస్తే ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి బాదుడు మొదలే.

బడ్జెట్ ప్రతిపాదనేంటి?

ఈపీఎఫ్, ఎన్పీఎస్ ఇతర అన్ని పదవీ విరమణ నిధుల్లో సంస్థల ద్వారా వచ్చే సొమ్ము ఏడాదికి (ఒక ఆర్థిక సంవత్సరం) రూ.7.5 లక్షలు దాటితే పన్ను పడుతుంది. ఉద్యోగి తన రిటైర్మెంట్ తర్వాత తీసుకునే మొత్తంలో నుంచి పన్ను చెల్లించాలన్న మాట. ప్రస్తుత ఆదాయం పన్ను (ఐటీ) చట్టాల ప్రకారం ఈపీఎఫ్, ఎన్పీఎస్‌సహా పదవీ విరమణ అనంతరం ఉద్యోగులు పొందే మరే ఇతర పథకాల్లోని నిధులకు ఏ రకమైన పన్నులూ లేవు. కానీ ఈ బడ్జెట్‌లో వాటిపై పన్ను ప్రతిపాదించారు. దీంతో రిటైర్మెంట్ ఉద్యోగుల పైనా బడ్జెట్ పిడుగు పడినట్టైంది. ఇక అధిక వేతనాలు తీసుకునే ఉద్యోగులపై ఈ భారం మరింతగా పడనున్నది. 'గుర్తింపు పొందిన ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలోని ఉద్యోగి వేతనంలో సంస్థ వాటా 12 శాతాన్ని దాటితే పన్ను' అని బడ్జెట్‌లో పేర్కొన్నారు. అలాగే ఇతర ఆమోదిత రిటైర్మెంట్ ఫండ్స్‌లోని ఉద్యోగి కష్టార్జితంలో సంస్థ వాటా రూ.లక్షన్నర దాటినా పన్ను మోత మోగుతుందని నిర్మలా సీతారామన్ చెప్పారు. ఇక ఎన్పీఎస్ కింద కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు జీతంలో సర్కారు వాటా 14 శాతం మించితే, ఇతర సంస్థల ఉద్యోగులకు 10 శాతం దాటితే పన్ను చెల్లించాల్సిందే.

వడ్డీలపైనా పన్ను భారమే

ఈపీఎఫ్, ఎన్పీఎస్, ఇతర పదవీ విరమణ అనంతర నిధులపై ఉద్యోగులకు అందే వడ్డీ పైనా పన్ను పడుతుందని బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు. ప్రస్తుతం ఐటీ చట్టాల్లోని కొన్ని నిబంధనల ప్రకారం వీటికి పన్ను మినహాయింపు లభిస్తున్నది. దీంతో ఉద్యోగులు, ముఖ్యంగా రిటైర్మెంట్ ఉద్యోగుల ఆదాయానికి కేంద్రం గండి కొట్టినట్లేనని నిపుణులు అంటున్నారు. అంతేగాక ఈ నిర్ణయం పన్ను పొదుపు అవకాశాలనూ దెబ్బతీస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నిజానికి ఇప్పటికే రిటైరైనవారిని అధిక పన్నుల శ్లాబులో ఉంచారని, సర్చార్జీలు వేస్తున్నారని గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈపీఎఫ్, ఎన్పీఎస్, ఇతర సూపర్‌నేషన్ ఫండ్లలో సంస్థలు ఉద్యోగుల తరపున చెల్లించే సొమ్ముపైనా పన్నులు వేస్తామనడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. రిటైర్డ్ ఉద్యోగులను జీవిత చరమాంకంలో కడగండ్లపాలు చేయడమేనని అంటున్నారు.

సామాజిక రుగ్మతలపై దృష్టిపెట్టండి

సివిల్ సర్వీసెస్ అధికారుల ప్రత్యేక శిక్షణలో ఉపరాష్ట్రపతి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సివిల్ సర్వీసెస్ అధికారులు తమ వృత్తిని సమాజసేవగా భావించాలని, కేటాయించిన విధులను మామూలుగా కాకుండా ఉత్తమ సేవలు అందించడమే అభిరుచిగా అలవాటు చేసుకోవాలని ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్యనాయుడు సూచించారు. పేదరికాన్ని నిర్మూలించడంతోపాటు లింగవివక్ష ఇతర సామాజిక రుగ్మతలను నివారించడంపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మధ్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో సివిల్ సర్వీసెస్ అధికారులు, సీసీఎస్ అధికారులు, మిలిటరీ ఇంజినీరింగ్ సర్వీసెస్ అధికారులకు రెండో ఫౌండేషన్ కోర్సు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. అవినీతిని నిర్మూలించడంలో సివిల్ సర్వెంట్ అధికారులు ముందువరుసలో ఉండాలన్నారు. మంచి పాలనను అందించడం ద్వారా స్థిరమైన, సమగ్రాభివృద్ధి సాధించాలని చెప్పారు. పట్టణ, గ్రామీణ, మారుమూల ప్రాంతాల ప్రజల మధ్య ఉన్న అంతరాలను తొలగించేలా పనిచేయాలని కోరారు. అభివృద్ధి ఫలాలు అర్హులైన ప్రజలకు చేరేలా చూసేందుకు రాష్ట్రాలు, కేంద్రం టీం ఇండియా స్ఫూర్తితో కలిసి పనిచేయాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం పరిస్థితులు నెలకొన్నప్పటికీ మన దేశం సుస్థిర ఆర్థికవృద్ధిలో ఉన్నదని, ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా ఎదిగే శక్తి భారత్‌కు ఉన్నదన్నారు.

ఫాస్ట్‌ట్రాక్ కోర్టులతో సత్వరన్యాయం

- ఆర్నెళ్లలో ఐదుగురికి మరణశిక్ష
- మంత్రి కేటీఆర్ ట్వీట్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు సత్వరన్యాయం చేస్తున్నాయని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి కేటీఆర్ అభినందించారు. రాష్ట్రంలో చిన్నారులు, మహిళలపై జరిగిన మూడు దారుణ ఘటనల్లో ఆరునెలల వ్యవధిలోనే తీర్పులు వెలువరించాయని చెప్పారు. 'ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు ఐదుగురు నిందితులకు మరణశిక్ష విధించి, బాధితులకు సత్వరన్యాయం చేశాయి' అంటూ ఆయన శుక్రవారం ట్వీట్ చేశారు.

పోలీసులకు హోంమంత్రి అభినందన

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన రెండు కేసుల్లో వేగంగా దర్యాప్తు జరిపి నిందితులకు శిక్షపడేలా చేసిన పోలీసులను హోంమంత్రి మహమూద్ అలీ అభినందించారు. హాజీపూర్ వరుస హత్యల కేసులో రాచకొండ కమిషనర్ మహేశ్ భగవత్, చిన్నారిపై అత్యాచారం కేసులో వరంగల్ సీపీ రవీందర్ పనితీరును హోంమంత్రి ప్రత్యేకంగా అభినందించారు. ఇలాంటి ఘటనల్లో పోలీసుల సమయస్ఫూర్తి, దర్యాప్తు ప్రశంసనీయమని కొనియాడారు. తెలంగాణ పోలీసులు దేశానికి మార్గదర్శకంగా నిలుస్తున్నారని హోంమంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఓటర్లు 2.99 కోట్లు

కొత్త ఓటర్లు 1.44 లక్షల మంది ■ తుది ఓటర్ల జాబితా విడుదల చేసిన ఎస్ఈసీ

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలో మొత్తం 2,99,32,943 మంది ఓటర్లున్నారు. ఇటీవలికాలంలో కొత్త ఓటర్ల పేర్ల నమోదుకు అవకాశం కల్పించిన ఎన్నికల సంఘం.. శుక్రవారం పూర్తి ఓటర్ల జాబితాను విడుదల చేసింది. మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 2.99 కోట్ల మంది ఓటర్లు ఉండగా.. 34,707 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని ఎన్నికల సంఘం సీఈవో రజత్‌కుమార్ శుక్రవారం అధికారిక జాబితా విడుదలచేశారు. మొత్తం ఓటర్లలో పురుషులు 1,50,41,943 మంది, మహిళలు 1,48,89,410 మంది, థర్డ్ జెండర్స్ 1,590 మంది ఉన్నారు. మొత్తం ఓటర్లలో ఇటీవల దరఖాస్తు చేసుకొని కొత్త ఓటర్లుగా చేరినవారు 1,44,855 మంది, సర్వీస్ ఓటర్లు 12 వేల మంది ఉన్నట్టు గుర్తించారు. తుది ఓటర్ల జాబితా ప్రకారం మొత్తం 33 జిల్లాల పరిధిలో 50,79,991 మందికి ఎపిక్‌కార్డులు లేవని, వారందరికీ వీలైనంత త్వరగా జారీచేయాలని రజత్‌కుమార్ సూచించారు.

బీడీఎల్ నుంచి అమోఘ-3 క్షిపణి

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: యూపీలోని లక్నోలో జరుగుతున్న డిఫెక్స్‌పో-2020లో శుక్రవారం భారత్ డైనమిక్స్ లిమిటెడ్ (బీడీఎల్) అమోఘ-3 క్షిపణి అందుబాటులోకి వచ్చింది. యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, రక్షణశాఖ సహాయమంత్రి శ్రీపద్‌నాయక్ తదితరుల సమక్షంలో బీడీఎల్ సీఎండీ కమోడర్ సిద్ధార్థ్ మిశ్రా అమోఘ-3 తొలి మోడల్‌ను కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు అందజేశారు. డీఆర్డీవో సహకారంతో రూపొందించిన అమోఘ-3 క్షిపణి.. 200 నుంచి 2500 మీటర్ల రేంజ్‌ను ఛేదిస్తుంది. టాండెమ్ వార్‌హెడ్ కలిగిన ఈ క్షిపణిని ఎక్కడికైనా సులువుగా మోసుకెళ్లవచ్చు. ఇది భారత సైనిక దళాల అవసరాలను తీర్చడంతోపాటు భారత మిత్రదేశాలకు ఉపయోగపడుతుంది. బీడీఎల్ తయారుచేసిన వరుణస్త్ర టార్పెడోను కూడా నౌకాదళానికి అప్పగించారు. డిఫెక్స్‌పోలో రక్షణమంత్రి రాజ్‌నాథ్‌సింగ్.. నౌకాదళం వైస్‌అడ్మిరల్ అజిత్‌కుమార్‌కు దీనిని అందజేశారు. డీఆర్డీవోకు చెందిన నావల్‌సైన్స్ అండ్ టెక్నాలజీ సంస్థ దీనిని అభివృద్ధి చేయగా, విశాఖ యూనిట్‌లో బీడీఎల్ ఉత్పత్తి చేసింది. కార్యక్రమంలో రక్షణశాఖ కార్యదర్శి అజయ్‌కుమార్, డీఆర్డీవో కార్యదర్శి సతీశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీఐ కమిషనర్ల నియామకానికి సెర్చ్ కమిటీ

- జీవో విడుదల

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: సమాచార హక్కు (ఆర్టీఐ) చట్టం కమిషనర్ల నియామకానికి రాష్ట్ర ప్రభుత్వం సెర్చ్ కమిటీని ఏర్పాటుచేసింది. కమిటీకి చైర్మన్‌గా ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు, సభ్యులుగా మంత్రి ప్రశాంత్‌రెడ్డి, శాసనసభలో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అయిన ఎంఐఎం పక్షనేత అక్బరుద్దీన్ ఒవైసీ ఉంటారు. ఈ మేరకు సీఎస్ సోమేశ్‌కుమార్ శుక్రవారం జీవో విడుదలచేశారు.

రాష్ట్రంలో కరోనా పాజిటివ్ కేసుల్లేవు

- మీడియా సంయమనం పాటించాలి
- వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్
- ఫీవర్ దవాఖానలో కరోనా హెల్ప్ డెస్క్

హైదరాబాద్/సిటీబ్యూరో/అంబర్‌పేట, నమస్తే తెలంగాణ: తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటివరకు ఒక్క కరోనా పాజిటివ్ కేసు కూడా నమోదు కాలేదని వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టంచేశారు. కరోనా వైరస్‌పై వదంతులు వస్తున్న నేపథ్యంలో శుక్రవారం ట్విట్టర్ వేదికగా మంత్రి స్పందించారు. తెలంగాణలో కూడా కరోనా వైరస్ నిర్ధారణ అయ్యిందంటూ వస్తున్న వార్తల్లో నిజం లేదన్నారు. ఇప్పటివరకు మొత్తం 57 కరోనా వైరస్ అనుమానితులకు పరీక్షలు నిర్వహించగా.. అందులో అందరికీ ఆ వ్యాధి లక్షణాల్లేవని తేలిందని చెప్పారు. గురువారం గాంధీ దవాఖానలో చేరిన ఇద్దరు చైనీయులతోపాటు మొత్తం 20 మందికి కరోనా నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, ఒక్కరికి కూడా పాజిటివ్ రాలేదన్నారు. శుక్రవారం ఐదుగురు అనుమానితులకు కరోనా వైరస్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారని, ఫలితాలు రావాల్సి ఉన్నదని తెలిపారు.

నలుగురు అదనపు డీజీలకు పదోన్నతులు

- ఉత్తర్వులు జారీచేసిన సీఎస్ సోమేశ్‌కుమార్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: రాష్ట్రంలోని నలుగురు సీనియర్ ఐపీఎస్ అధికారులకు డీజీ ర్యాంకు పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీచేశారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ర్యాంకు అధికారులుగా పదోన్నతి పొందినవారిలో 1987 బ్యాచ్‌కు చెందిన వీకే సింగ్, ఎం గోపీకృష్ణ, సంతోష్ కుమార్, 1988 బ్యాచ్‌కు చెందిన జే పూర్ణ చందర్‌రావు ఉన్నారు.

నర్సాపూర్, హైదరాబాద్ రూట్లలో ప్రత్యేకరైళ్లు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ప్రయాణికుల రద్దీ కారణంగా నర్సాపూర్, విజయవాడ, హైదరాబాద్ రూట్లలో 16 ప్రత్యేకరైళ్లను నడుపుతున్నట్టు దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. ఈ నెల 10 (సోమవారం) నుంచి మార్చి 30 వరకు నిర్ణయించిన తేదీల్లో ప్రత్యేకరైళ్లను నడుపనున్నారు.

అజ్మీర్‌దర్గా ఉత్సవాలకు ప్రత్యేకరైళ్లు

రాజస్థాన్‌లోని అజ్మీర్‌దర్గా ఉత్సవాల సందర్భంగా ఫిబ్రవరి 27 నుంచి మార్చి 4 వరకు ప్రత్యేకరైళ్లను నడుపనున్నట్టు రైల్వేఅధికారులు తెలిపారు. కాచిగూడ-అజ్మీర్-కాచిగూడకు రెండు, మచిలీపట్నం-విజయవాడ-మచిలీపట్నం వరకు రెండు లింక్ ఎక్స్‌ప్రెస్‌లు, హైదరాబాద్-అజ్మీర్‌కు రెండు రైళ్లు, నెల్లూరు-అజ్మీర్‌కు రెండు, నాందేడ్-మదర్ జంక్షన్ అజ్మీర్ వరకు రెండు ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్టు తెలిపారు.

భారం కావద్దని బాధగా వెళ్తున్నాం..

- ఒకేఇంట్లో ఇద్దరు స్నేహితురాళ్లు బలవన్మరణం
- తల్లిదండ్రులు అప్పులు చేసి పెండ్లిచేయడం ఇష్టంలేదు
- ఇద్దరి సమస్యలు ఒకేలా ఉండటంతో కలిసే నిర్ణయం తీసుకున్నాం
- మా మృతితో రెండుకుటుంబాలు గొడవ పడొద్దంటూ లేఖ

హయత్‌నగర్: తల్లిదండ్రులు మా కోసం పడుతున్న కష్టాలు చూడలేకపోతున్నాం.. అప్పులు చేసి పెండ్లి చేయడం ఇష్టంలేదు.. కన్నవారికి భారం కాకూడదనే బాధతో వెళుతున్నాం.. మా చావుపై ఎలాంటి పుకార్లు సృష్టించకండి.. అంటూ ఇద్దరు స్నేహితురాళ్లు ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ ఘటన శుక్రవారం హైదరాబాద్‌లోని హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా పోతన్నపల్లి గ్రామానికి చెందిన రాయని రాములు కుటుంబంతో కలిసి నగరానికి వలసవచ్చి హయత్‌నగర్‌లో అద్దెఇంట్లో నివాసం ఉంటున్నాడు. అలా గే ఏపీలోని కర్నూలు జిల్లా వెలుగోడు మండ లం, మాధవరం గ్రామానికిచెందిన బాషం నారాయణ హయత్‌నగర్‌లోని శ్రీనివాస్‌కాలనీలో నివాసం ఉంటున్నాడు. రాములు మేస్త్రీపని, నారాయణ ఇంటి నిర్మాణ పనులు చేస్తుంటారు. గతంలో శ్రీనివాస్‌నగర్‌కాలనీలో పక్కపక్క ఇంట్లో ఉన్నసమయంలో రాములు కూతురు మమత (20), నారాయణ కూతురు గౌతమి (20) స్నేహితులయ్యారు. ఇద్దరూ ఇంటర్ వర కు చదువుకుని గతంలో ఓ ప్రైవేటుపాఠశాలలో పనిచేశారు. ప్రస్తుతం గౌతమి ప్రైవేటు పాఠశాలలో రిసెప్షనిస్టుగా పనిచేస్తుండగా.. మమత ఇంటివద్దే ఉంటున్నది. తొమ్మిది నెలల క్రితం రాములు రాఘవేంద్రనగర్‌కాలనీకి ఇల్లు మార్చడంతో గౌతమి తరచూ మమత ఇంటికి వస్తుపోతూ ఉండేది. ఇద్దరూ తరచూ కలుసుకొంటూ మంచిచెడులు

మమత, గౌతమి (ఫైల్)

మాట్లాడుకొనేవారు. ఈ నెల 5న రాములు భార్య తిరుపతమ్మ, చిన్నకుమారుడితో కలిసి స్వగ్రామం పోత్నపల్లి సమీపంలోని కామారం గ్రామంలోని బంధువుల ఇంట్లో వివాహానికి వెళ్లారు. మమత మరో తమ్ముడు రఘుతో కలిసి ఇంటివద్దే ఉన్నది. ఇదిలాఉండగా గౌతమి శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు మమత ఇంటికి వచ్చింది. స్కూల్‌కు వెళ్లిన రఘు సాయంత్రం నాలుగుగంటలకు ఇంటికి రాగా.. ఓవైపు తలుపులకు తాళంవేసి ఉండగా మరోవైపు ఉన్న తలుపులకు లోపలనుంచి గడియపెట్టి ఉన్నది. ఇంటిబయట ఉన్న షర్ట్‌లో ఉన్న తాళంచెవితో తలుపులు తీసి లోపలికి వెళ్లగా.. రేకులకు సపోర్ట్‌గా ఏర్పాటుచేసిన ఇనుప పైపునకు చీరతో మమత, గౌతమి ఉరేసుకొని కనిపించారు. వెంటనే రఘు భయంతో అరుచుకుంటూ బయటకు పరుగులు తీశాడు. స్థానికులు వచ్చి చూడగా.. అప్పటికే మమత, గౌతమి మృతిచెందారు. వనస్థలిపురం ఏసీపీ జయరాం సంఘటన స్థలాన్ని సందర్శించారు.

నా చావుతో మనశ్శాంతిగా ఉండండి: గౌతమి

నాన్న, నానమ్మా.. నా చావుతో మనశ్శాంతిగా ఉండండి. మమ్మల్ని ఎప్పుడు కూడా నాన్న, నానమ్మ పట్టించుకోలేదు. అమ్మ మమ్మల్ని పెంచేందుకు ఎంత ఇబ్బందిపడిందో చెప్పలేను. నాన్న నీవాళ్లతో నువ్వు సంతోషంగా ఉండు. అమ్మను బాధపెట్టకు. అత్తమ్మ, మామ, అక్క, బావను ఇబ్బందిపెట్టకండి. నా పెండ్లి మీకు భారం కావద్దని శాశ్వతంగా వెళ్లిపోతున్నా. నా చావును చూడటానికి రాకండి ప్లీజ్.. అంటూ గౌతమి సూసైడ్ నోట్‌లో రాసింది.

అమ్మానాన్న క్షమించండి: మమత

నా చావుకు ఎవరూ కారణం కాదు. నేను చేసేది తప్పేకానీ తప్పడంలేదు. అమ్మానాన్న నన్ను క్షమించండి. నేను మీకు భారంగా ఉండటం ఇష్టంలేదు. మీరు అప్పుచేసి నా పెండ్లి చేయడం నచ్చలేదు. నా చావును నీచంగా చూడకండి. మిమ్మల్ని ఇబ్బంది పెట్టవద్దనే నా చదువును మధ్యలో ఆపేశా. తమ్ముడిని బాగా చదివించండి. అమ్మను, తమ్ముడిని బాగాచూసుకో. నా పెండ్లికి కావాల్సిన డబ్బులకోసం ఎవరి కాళ్లపై పడటం ఇష్టంలేదు. మా నిర్ణయంతో మీరు బాధపడకండి. పుకార్లను పట్టించుకోకండి. మీ పెంపకం తప్పుచేయదు నాన్న. మిస్‌యూ ఆల్.. నేను ఇక వెళ్లిపోతున్న.. అని మమత సూసైడ్‌నోట్‌లో పేర్కొన్నది.

చర్మపదకోశాన్ని ఆవిష్కరిస్తున్న టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి, కవి, రచయిత జూలూరు గౌరిశంకర్ తదితరులు

చర్మపద కోశం గొప్ప కృషి

- ఆరువేల పదాలు చేర్చటం గొప్పవిషయం
- నిఘంటువును ఆవిష్కరించిన టీఎస్‌పీఎస్సీ చైర్మన్ చక్రపాణి

హిమాయత్‌నగర్:

నాగరికత వికాసం, భాషాభివృద్ధికి సంబంధించి చర్మపద కోశం కీలకమవుతుందని టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి పేర్కొన్నారు. తెలుగు అకాడమీ రూపొందించిన చర్మపదకోశం (తోలు సంబంధ పదాల నిఘంటువు)ను శుక్రవారం హిమాయత్‌నగర్‌లో కవి, రచయిత జూలూరు గౌరీశంకర్‌తోకలిసి ఆయన ఆవిష్కరించారు. తోలుకు సంబంధించిన ఆరువేల పదాలను ఒకచోట చేర్చడం గొప్పవిషయమన్నారు. కనుమరుగవుతున్న తోలు సంబంధిత పదజాలాన్ని రచయిత ఆర్ ఎల్ ప్రసాద్ నిఘంటువు రూపంలో తీసుకురావడం అభినందనీయమన్నారు. ప్రాచీన కాలం నుంచి ఆధునిక కాలం వరకు ప్రజలకు తోలు నిరంతరం ఉపయోగపడుతున్నదని చెప్పారు. ప్రపంచీకరణ నేపథ్యంలో మూలాలు మరిచిపోతున్న ప్రజలకు తోలు చరిత్రను తెలుసుకోవడానికి ఈ గ్రంథం ఉపయోగపడుతుందని చెప్పారు. మరుగునపడ్డ ఎన్నో పురాతన పదాలను ఈ నిఘంటువు వెలుగులోకి తెచ్చిందని అంబేద్కర్ వర్సిటీ డీన్ ప్రొఫెసర్ సుధారాణి అన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాల ప్రజల్లో చైతన్యం రగిలించేందుకు, మానవవికాస పరిశోధనకు ఈ పుస్తకం ఉపయోగపడుతుందని రచయిత డాక్టర్ కాలువ మల్లయ్య పేర్కొన్నారు. కార్యక్రమంలో రచయిత పసునూరి రవీందర్, ప్రొఫెసర్ ముత్తయ్య, ప్రతినిధులు టీ రాజేందర్, కొండల్‌రెడ్డి, గాజుల శ్రీధర్, వెంకట్‌రమణ పాల్గొన్నారు.

చాక్లెట్ ఇస్తానని పిలిచి లైంగికదాడి

- మేడిపల్లి మండలం పసునూర్‌లో ఘటన
- మామా అని పిలిచే చిన్నారిపై కన్నేసిన కామాంధుడు
- పంచాయతీ భవనంలోనే అఘాయిత్యం
- నిందితుడు గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు

మేడిపల్లి: మామా అని ఆప్యాయంగా పిలిచే చిన్నారిని చాక్లెట్ కొనిస్తానని పిలిచి లైంగికదాడికి పాల్పడ్డాడు ఓ కామాంధుడు. ఈ ఘటన జగిత్యాల జిల్లా మేడిపల్లి మండలంలోని పసునూర్‌లో గురువారం జరిగింది. స్థానిక పోలీసులు తెలిపిన కథనం ప్రకారం.. బెజ్జంకి గంగారెడ్డి అలియాస్ గంగారాం (50) పసునూర్‌లో గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడిగా మూడు నెలలుగా పనిచేస్తున్నాడు. స్థానికంగా రెండో తరగతి చదువుతున్న ఎనిమిదేండ్ల చిన్నారి.. అక్క, మరో బాలికతో కలిసి పాఠశాల నుంచి ఇంటికి వస్తుండగా చాక్లెట్లు కొనిస్తా రమ్మని గంగారెడ్డి మాయమాటలు చెప్పి పిలిచాడు. మామా అని పిలిచే వ్యక్తి రమ్మంటున్నాడని నమ్మిన ఎనిమిదేండ్ల చిన్నారి మరో బాలికతో కలిసి గంగారెడ్డితో వెళ్లింది. ఇద్దరు చిన్నారులను తనతో గ్రామపంచాయతీ భవనంలో తీసుకెళ్లాడు. చాక్లెట్లు తెమ్మని మరో బాలికను పురమాయించిన గంగారెడ్డి.. తనతో ఉన్న చిన్నారిపై లైంగికదాడికి పాల్పడ్డాడు. ఒంటరిగా ఇంటికి వచ్చిన కూతురును చెల్లెలు ఏదంటూ తల్లి నిలదీయగా.. గంగారెడ్డి మామ చాక్లెట్లు కొనిస్తానని పిలిచి తీసుకెళ్లాడని చెప్పింది. మద్యం మత్తులో ఉన్న గంగారెడ్డి తూలుకుంటూ వెళ్తుండటాన్ని గమనించి అనుమానించిన స్థానిక అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు.. సదరు బాలిక తల్లికి విషయం చెప్పింది. ఇద్దరు కలిసి బాలికను ప్రశ్నించగా గంగారెడ్డి తనపై లైంగికదాడి చేసిన విషయాన్ని వివరించింది. దాంతో సర్పంచ్ సాయంతో బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా.. మెట్‌పల్లి డీఎస్పీ గౌస్‌బాబా, కోరుట్ల సీఐ రాజశేఖర్‌రెడ్డి, మేడిపల్లి ఎస్ఐ శ్రీనివాస్ అదేరోజు రాత్రి పసునూర్‌కు వచ్చి సంఘటనపై విచారణ జరిపారు. చిన్నారి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసిన మేడిపల్లి పోలీసులు.. చిన్నారిని వైద్యపరీక్షల నిమిత్తం జగిత్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. నిందితుడు గంగారెడ్డిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు సమాచారం.

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

- పరీక్షాకేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించండి
- కలెక్టర్లు, అధికారులతో మంత్రి సబితా ఇంద్రారెడ్డి వీడియో కాన్ఫరెన్స్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆదేశించారు. పరీక్షల ఏర్పాట్లపై శుక్రవారం మంత్రి అన్ని కలెక్టర్లు, ఇంటర్ బోర్డు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మార్చి 4 నుంచి ప్రారంభంకానున్న ఇంటర్ పరీక్షలకోసం సకాలంలో ఏర్పాట్లుచేయాలని మంత్రి సూచించారు. పరీక్షాకేంద్రాల్లో మౌలికవసతులు ఉండేలా చూసుకోవాలని కోరారు. ఇప్పటికే ప్రారంభమయిన ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు కలెక్టర్లు ప్రత్యేకచొరవ తీసుకోవాలని సూచించారు. పరీక్షనిర్వహణలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు, పరీక్షాకేంద్రాల పరిధిలో 144 సెక్షన్ అమలుచేయడం, జిరాక్స్‌సెంటర్ల మూసివేత, ప్రశ్నాపత్రాల భద్రత వంటి విషయాలపై కలెక్టర్లు శ్రద్ధ చూపాలని ఆదేశించారు. 9.65 లక్షల మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, వీరికోసం 1339 సెంటర్లను ఏర్పాటు చేసినట్టు మంత్రి సబితా ఇంద్రారెడ్డి వివరించారు. 50 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, 200 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలు, 24,750 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని విద్యాశాఖ స్పెషల్ సీఎస్ చిత్రా రామచంద్రన్ సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఇంటర్ బోర్డు అధికారులు, కలెక్టర్లు పాల్గొన్నారు.

గ్రీన్‌చాలెంజ్‌లో న్యాయవాదులు

- సిటీ సివిల్ కోర్టు ఆవరణలో మొక్కలునాటిన అడ్వకేట్స్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ/చార్మినార్: రాజ్యసభసభ్యుడు సంతోష్‌కుమార్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రీన్‌చాలెంజ్‌లో భాగంగా శుక్రవారం హైదరాబాద్ సిటీ సివిల్ కోర్టు న్యాయవాదులు పెద్దఎత్తున మొక్కలు నాటారు. అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ కొంతం గోవర్ధన్‌రెడ్డి నేతృత్వంలో సిటీ సివిల్ కోర్టు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జగదీశ్వర్‌రావు, కార్యదర్శి జానకిరాములు, అడ్వకేట్ సొసైటీ కార్యదర్శి కే తిరుపతయ్య, అధికార ప్రతినిధి ఉపేందర్, పాతనగర న్యాయవాదుల జేఏసీ నాయకుడు మానిక్‌ప్రభు తదితరులు మొక్కలు నాటారు. ఆకుపచ్చ రాష్ట్రం కోసం ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్ రావు చేపట్టిన తెలంగాణకు హరితహారం కార్యక్రమానికి మరింత ఊపునివ్వడానికి ఎంపీ సంతోష్‌కుమార్ నేతృత్వంలో కొనసాగుతున్న గ్రీన్‌చాలెంజ్‌లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

సిటీ సివిల్ కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ సభ్యులతో కలిసి మొక్కలు నాటుతున్న కొంతం గోవర్ధన్‌రెడ్డి తదితరులు

అక్కన్నపేటలో కాల్పుల కలకలం

హుస్నాబాద్, నమస్తే తెలంగాణ: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రంలో ఏకే 47 తుపాకీతో కాల్పులు జరిపిన ఘటన కలకలం సృష్టించింది. ప్రహరీ ఇటుకల విషయంలో జరిగిన గొడవే కాల్పులకు కారణమని తెలుస్తున్నది. అక్కన్నపేటకు చెందిన దేవుని సదానందం కుటుంబానికి, గుంటి గంగరాజు కుటుంబానికి ఇటుకల విషయంలో గొడవ జరిగింది. కక్షగట్టిన సదానందం గురువారం రాత్రి ఇంట్లో ఉన్న ఏకే 47 తుపాకీతో కిటికీలో నుంచి గంగరాజు కుటుంబసభ్యులపై ఒక రౌండ్ కాల్పులు జరిపాడు. గంగరాజు త్రుటిలో తప్పించుకోగా, ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు. అనంతరం సదానందం పరారయ్యాడు. ఘటనపై ఏసీపీ మహేందర్ విచారణ చేపట్టారు. మేకలు, గొర్రెలు మేపుతూ జీవించే సదానందంకు ఏకే 47 ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై దర్యాప్తు చేస్తున్నారు. మూడేండ్ల కిందట హుస్నాబాద్ సీఐ గన్‌మెన్ ఏకే 47 అదృశ్యమైన కేసు విచారణ ఇంకా కొనసాగుతున్నది. నిందితుడు ఉపయోగించింది అదేనా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సదానందం గతంలో పదేండ్లపాటు కనిపించకుండా పోయాడు. అప్పుడు మిలిటెంట్‌గా పనిచేశాడా? బయట కొచ్చే సమయంలో ఆయుధాన్ని తెచ్చుకున్నాడా? అనే కోణంలోనూ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఘటనపై ఇద్దరు ఏసీపీలతో విచారణ జరుపుతున్నట్టు సిద్దిపేట ఇంచార్జి సీపీ ఎన్ శ్వేత తెలిపారు. సదానందంను పోలీసులు కోహెడ వద్ద అదుపులోకి తీసుకొని విచారిస్తున్నట్టు తెలిసింది. నిందితుడు సదానందం సొంతగ్రామం కోహెడ మండల కేంద్రం. పదేండ్లుగా అమ్మమ్మ ఊరైన అక్కన్నపేటలో ఉంటున్నాడు. సదానందం గతంలోనూ పలువురిని బెదిరించాడని గ్రామస్థులు చెప్తున్నారు.

నిందితుడు సదానందం.. ఏకే 47 తూటాలు

వ్యవ'సాయం'లో డ్రోన్లు

- అన్నా వర్సిటీతో వ్యవసాయ వర్సిటీ ఒప్పందం
- డ్రోన్ల తయారీపై ఎంఐటీతో కొనసాగుతున్న చర్చలు
- వచ్చే వానకాలం నుంచి అందుబాటులోకి పరికరాలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పంటల సాగులో పెరుగుతున్న చీడపీడలు, పెట్టుబడి వ్యయం, కూలీల కొరత సమస్యను ఆధునిక పరిజ్ఞానంసాయంతో అధిగమించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నది. ఈ నేపథ్యంలో చీడపీడల గుర్తింపు, మందుల పిచికారీలో డ్రోన్ల వినియోగం అందుబాటులోకి తీసుకురావాలని భావిస్తున్నది. వ్యవసాయంలో ఆధునిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావాలని వ్యవసాయశాఖకు సూచించిన ప్రభుత్వం.. డ్రోన్లను ఏ విధంగా అందుబాటులోకి తీసుకోరావాలో తెలుపాలంటూ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ఆదేశాలిచ్చింది. ఈ నేపథ్యంలో డ్రోన్ల వినియోగానికి అవసరమైన టెక్నాలజీ అందించేందుకు తమిళనాడులోని అన్నా వర్సిటీతో ఒప్పందం కుదుర్చుకున్నది. ఆ వర్సిటీ పరిధిలోని మద్రాస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ)తో తెలంగాణకు అవసరమైన డ్రోన్ల తయారీపై చర్చలు సాగుతున్నాయి.

పంటలు, తెగుళ్లను గుర్తించే అవకాశం

రాష్ట్రంలో పంటలు, సోకుతున్న తెగుళ్లు, వాడుతున్న రసాయనమందులు, పిచికారీ చేస్తున్న తీరుతెన్నులు, ఏ తెగులొస్తే పైరెలా మారుతుంది తదితర అంశాలను జయశంకర్‌వర్సిటీ ఇప్పటికే డ్రోన్ల సాయంతో చిత్రీకరిస్తున్నది. ఈ సమాచారాన్ని ఆన్‌లైన్ ద్వారా డ్రోన్‌కు నమోదుచేస్తారు. తెగులు సోకిన మొత్తం పైరుపై నిర్దేశిత మందును ఏ మోతాదులో పిచికారీ చేయాలనేది ముందుగా ఫీడ్ చేస్తే ఆ ప్రకారం డ్రోన్ చల్లుకుపోతుంది. వ్యవసాయ వర్సిటీ ఆవరణలో పిచికారీకి డ్రోన్‌ను ప్రయోగాత్మకంగా వినియోగిస్తున్నారు. వచ్చే వానకాలంలో వర్సిటీకి చెందిన మూడు ప్రాంతీయకేంద్రాల్లో డ్రోన్లను ప్రయోగాత్మకంగా పంటల సాగుకు వినియోగించాలని యోచిస్తున్నారు.

కూలీల కొరతను అధిగమించేలా

ఎకరా పంటపై రసాయన మందు పిచికారీకి ప్రాంతాన్ని బట్టి రూ.400 నుంచి రూ.700 వరకు ఖర్చవుతున్నది. కానీ అదే మందు పరిమాణాన్ని సగానికి తగ్గించి డ్రోన్ ద్వారా ఎకరా మొత్తం చల్లవచ్చని తేలింది. దీనివల్ల రైతుకు సాగువ్యయం తగ్గుతుందని అంచనా. వ్యవసాయ యంత్రాల పథకంలో భాగంగా గ్రామాల్లోని 'యంత్రాల సేవా కేంద్రం'లో వీటిని ఉంచితే రైతులు అద్దెకు తీసుకుని వాడుకొనే వీలుంటుందని అధికారులు చెప్తున్నారు. డ్రోన్ల వినియోగంపై వర్సిటీలో రైతులకు శిక్షణ, నైపుణ్య శిక్షణ కేంద్రం ఏర్పాటుచేయనున్నారు. వ్యవసాయడిగ్రీ కోర్సుల్లోనూ వీటిపై పాఠ్యాంశాలు పెట్టాలని జయశంకర్ వర్సిటీ తాజాగా 'భారత వ్యవసాయ పరిశోధనా మండలి'కి సిఫారసు చేసింది.

JAWAHARLAL NEHRU TECHNOLOGICAL UNIVERSITY HYDERABAD
(Established by Govt. Act No. 30 of 2008)
Kukatpally, Hyderabad - 500 085, Telangana (India)
J-HUB
NOTIFICATION No: Advertisement No. JNTUH/J-HUB/Staff - Adhoc/2020 Date : 07.02.2020
NOTIFICATION
Applications are invited for the post of **Manager** (Mentor Relations & Outreach) and **Incubation Program Manager** at J-HUB JNTUH. The appointment is on consolidated pay and purely Adhoc basis for a period of one year. Details of Job Descriptors are given in JNTUH Website. The application along with supporting documents may be submitted through e-mail to **jhub@jntuh.ac.in.** on or before **26.02.2020.**
Sd/ - REGISTRAR

SI & కానిస్టేబుల్స్
TSలో 15000+, APలో 13000+ ఉద్యోగాలకు త్వరలో నోటిఫికేషన్లు
సర్ సుధాకర్ సార్ ఆధ్వర్

హర్యానా ఎన్నికల సందర్భంలో కూడా కొన్ని ఎగ్జిట్‌పోల్స్ కాంగ్రెస్‌కు రెండు సీట్లే వస్తాయని చెప్పాయి. కానీ మేం 31 సీట్లు గెలిచాం. ఇప్పుడు ఢిల్లీలో కూడా అదే జరుగబోతున్నది. ఢిల్లీ ఎన్నికల్లో మేం ఊహించని ఫలితాలు సాధిస్తాం.

రణదీప్‌సింగ్ సుర్జేవాలా, కాంగ్రెస్ అధికార ప్రతినిధి

ఢిల్లీ ముఖ్యమంత్రి సీఎంకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమాలకు మద్దతు పలుకుతున్నారు. ఇప్పుడు ఢిల్లీ ఎన్నికలు భావజాల యుద్ధంగా జరుగుతున్నాయి. ప్రధాని మోదీ విధానాలకూ, జిన్నా అనుకూల ఆజాదీ కోరుకునే వారికి మధ్య పోటీగా ఈ ఎన్నికలు జరుగబోతున్నాయి.

తరుణ్ చుగ్, బీజేపీ సీనియర్ నేత

చరిత్రలో నేడు

1587

ఎలిజబెత్ I ను బాబింగ్టన్‌లో హత్యచేసేందుకు కుట్రపన్నిన నేరానికి స్కాట్ రాణి మేరీకి మరణ శిక్ష. తల నరికివేత.

1925

నల్లజాతీయుల జాతీయోద్యమనాయకుడు మార్కస్ గార్వీ అట్లాంటా ఫెడరల్ జైలులో నిర్బంధం.

1933

మొత్తం లోహంతో తయారుచేసిన మొదటి విమానం బోయింగ్ 247.

లక్నో డిఫెన్స్ ఎక్స్‌పో-2020లో ప్రధాని మోదీ రక్షణరంగ ఎగుమతులు పెంచుకునే దిశగా ముందుకుపోవాలన్నారు. ప్రస్తుతం ఉన్న ఎగుమతులు 17వేల కోట్ల నుంచి 35వేల కోట్లకు పెంచుకోవాల్సి ఉందన్నారు. గత ప్రభుత్వాలు రక్షణరంగ ఉత్పత్తుల కోసం 270 లైసెన్స్‌లు ఇస్తే, తమ ప్రభుత్వం 460 అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అయితే దేశీయ శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానంతో 30పండ్ల కృషి ఫలితంగా మిసైల్ టెక్నాలజీ, తేజస్ లైట్ కంబాట్ ఎయిర్ క్రాఫ్ట్‌లు తయారయ్యాయి. ఆ దిశలోనే రాబోయే కాలంలో మరిన్ని ఎగుమతుల దిశగా అడుగులు వేస్తామనటం గమనార్హం.

ది టైమ్స్ ఆఫ్ ఇండియా

తమిళనాడు ప్రభుత్వం పాఠశాల విద్యలో గతంలో తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే యోచనలో ఉన్నది. పాఠశాల విద్యలో ప్రమాణాలు పెంచేందుకు, ఉపాధ్యాయుల బాధ్యతలు పెరిగేందు కోసమని 5,8 తరగతులకు బోర్డు పరీక్షలు నిర్వహించాలని నిర్ణయించింది. దీంతో పాఠశాల స్థాయిలో పది పన్నెండ్ల పిల్లలపై తీవ్ర ఒత్తిడి ఏర్పడుతుందన్న విమర్శలతో ప్రభుత్వం వెనక్కితగ్గింది. డిటెన్షన్‌తో పిల్లలు పాఠశాలకు దూరంగా కాకుండా తీసుకున్న ఈ నిర్ణయం ఆహ్వానించదగినది.

ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్

మోదీ కుతర్కం

ప్రధాని మోదీ గురువారం రాజ్యసభలో కశ్మీర్ అంశంపై మాట్లాడుతూ మోకాలికి, బోడిగుండుకు ముడిపెట్టినట్టు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై చేసిన వ్యాఖ్యలు ఆయన అవగాహనా రాహిత్యాన్ని సూచిస్తున్నాయి. ప్రధాని పదవిలో ఉన్న నాయకుడు ఇంత అర్థరహితంగా మాట్లాడకపోవలసింది. ఒక రాష్ట్రం పట్ల, ఒక జాతి ప్రజల మనోభావాలు దెబ్బతినే విధంగా అవమానకర వ్యాఖ్యలు చేయడం పరిపాలకుడి లక్షణం కాదు. జమ్ముకశ్మీర్ అంశంపై తమ నిర్ణయం ప్రజాస్వామ్యబద్ధమే అయితే అదే విషయాన్ని సాకల్యంగా వివరించి ఉండవచ్చు. కానీ చర్చతో సంబంధం లేకుండా తెలంగాణ అంశాన్ని ప్రస్తావించి ఇక్కడి ప్రజలను అవమానించడం రాజనీతిజ్ఞత అనిపించుకోదు. ప్రధాని గతంలో ఒకసారి లోక్‌సభలో– తల్లిని చంపి బిడ్డను బతికించారని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై వ్యాఖ్యానించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం గురించి, రాష్ట్ర ఏర్పాటు కోసం సాగిన సుదీర్ఘ చర్చల ప్రక్రియ గురించి మోదీకి అవగాహన లేకపోతే తమ పార్టీ సీనియర్ సభ్యులను ఎవరినైనా అడిగి తెలుసుకోవచ్చు. వాస్తవాలు తెలుసుకోవాలన్న ఆసక్తే ఉంటే, తెలంగాణ నాయకులే వివరించేవారు. కానీ విషయ పరిజ్ఞానం లేకుండా ఆంధ్రా లాబీ చేసిన ఆరోపణలనే ఉటంకించకపోవలసింది. తెలంగాణ ఏర్పాటును సమర్థించిన అనేక పార్టీలలో బీజేపీ కూడా ఒకటి. రాజకీయ లబ్ధి కోసమే అయినా బీజేపీ అనేక సందర్భాలలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు మద్దతు ఇచ్చింది. ఇందుకనుగుణంగా ఆ పార్టీ జాతీయ కార్యవర్గం తీర్మానం చేసింది. పార్లమెంటులో కూడా బీజేపీ మద్దతుతోనే తెలంగాణ బిల్లు ఆమోదం పొందిందనేది కూడా మోదీకి తెలువదా? తెలిసి మాట్లాడినా తెలువక మాట్లాడినా, మోదీ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవి.

తెలంగాణ బిల్లు ఆమోదం సందర్భంగా పార్లమెంటులో తలుపులు మూసి, టీవీ ప్రసారాలను నిలిపివేసిన విషయాన్ని ప్రధాని మోదీ గుర్తు చేశారు. కానీ ఇటువంటి అసాధారణ చర్య ఎందుకు తీసుకోవలసి వచ్చిందనే కనీస అవగాహన ప్రధానికి లేదా? పెప్పర్ స్ప్రే ఉదంతం ఆయనకు తెలువదా? తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుపై జరిగినంత చర్చ ఏ అంశంపైనా జరుగలేదు. దశాబ్దాల తరబడి ఉద్యమాలు జరిగాయి. బీజేపీ సహా దేశంలోని ప్రధాన రాజకీయపక్షాలన్నీ తెలంగాణ ఏర్పాటును సమర్థించాయి. అయినప్పటికీ కొద్ది మంది ఎంపీలు రాష్ట్ర ఏర్పాటును అడ్డుకోవడానికి పార్లమెంటులో దౌర్జన్యానికి దిగారు. వీరి కుచేష్టల వల్ల దేశం పరువు పోకూడదనే ఉద్దేశంతోనే ప్రసారాలను నిలిపివేశారు. ఇదంతా జరుగుతున్నప్పుడు తెలంగాణ ఏర్పాటు బిల్లుకు బీజేపీ నాయకత్వం మద్దతు తెలిపింది. ఈ వాస్తవాలను గుర్తించ నిరాకరిస్తూ ప్రధాని నరేంద్ర మోదీ పదేపదే తెలంగాణ ఏర్పాటు ఏదో అక్రమంగా జరిగినట్టు మాట్లాడటం దారుణం. అధికార ప్రతిపక్షాలైన కాంగ్రెస్, బీజేపీలు రెండూ తెలంగాణ ఏర్పాటు బిల్లుకు మద్దతు ఇచ్చిన తరువాత ఇక సభలో అమోదం పొందదనే ప్రసక్తే లేదు. కేసీఆర్ ఆమరణ నిరాహారదీక్ష చేపట్టిన నేపథ్యంలో– అన్నిపక్షాలతో చర్చలు జరిపిన అనంతరం నాటి హోం మంత్రి చిదంబరం పార్లమెంటులో ప్రకటన చేస్తే, అర్ధరాత్రి చేశారంటూ కుతర్కాన్ని ముందు తెచ్చిన ఘనత ఆంధ్రా నాయకులది. మళ్లా శ్రీకృష్ణ కమిటీ వేయడం చర్చలు సాగించడం గమనిస్తే, సంప్రతింపుల ప్రక్రియ ఏ మాత్రం హడావుడి లేకుండా నిమ్మళంగా సాగిందనీ, అందరిని కలుపుకపోయారని తెలిసిపోతుంది. విభజన చట్టాన్ని పరిశీలించినా, దానిని ఆంధ్రా నాయకుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని రూపొందించారని తెలిసిపోతుంది. అయినా ప్రధాని స్థాయి నాయకుడు ఆంధ్రా నాయకుల ప్రచారాన్ని వల్లెవేయడం కాదు, వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలె.

బీజేపీ ఒక ఓటు రెండు రాష్ట్రాలు అంటూ అనేక సందర్భాలలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఒక ఎన్నికల అంశంగా చూసిందే తప్ప, అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోలేదు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే మోదీ ప్రభుత్వం తెలంగాణ ఆకాంక్షలను గుర్తించాలె. విభజన చట్టంలోని సమస్యలను పరిష్కరించాలె. విభజన చట్టంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దాలె. కానీ ఆరేండ్లయినా తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. దశాబ్దాలుగా తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దే చర్యలను చేపట్టనే లేదు. ప్రధాని మోదీ ఇంతగా మన తెలంగాణను అవమానపరుస్తుంటే, మన రాష్ట్రానికి చెందిన బీజేపీ నాయకులు మౌనంగా ఉండకూడదు.

వాజపేయి ప్రభుత్వం మూడు కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేయలేదా అని మోదీ చెప్పుకోవడం మరీ వింతగా ఉన్నది. మూడు రాష్ట్రాలను ఏర్పాటు చేశారు కానీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేయలేదు కదా! అప్పటికే ఎంతోకాలంగా బలమైన డిమాండ్ ఉన్నప్పటికీ ఆంధ్రా లాబీ ఒత్తిడికి లొంగిపోయి బీజేపీ కనీసం ఈ అంశాన్ని చేపట్టలేదు. బీజేపీ ఒక ఓటు రెండు రాష్ట్రాలు అంటూ అనేక సందర్భాలలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటును ఒక ఎన్నికల అంశంగా చూసిందే తప్ప, అధికారంలో ఉన్నప్పుడు పట్టించుకోలేదు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉంటే మోదీ ప్రభుత్వం తెలంగాణ ఆకాంక్షలను గుర్తించాలె. విభజన చట్టంలోని సమస్యలను పరిష్కరించాలె. విభజన చట్టంలో తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దాలె. కానీ ఆరేండ్లయినా తెలంగాణకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదు. దశాబ్దాలుగా తెలంగాణకు జరిగిన అన్యాయాన్ని చక్కదిద్దే చర్యలను చేపట్టనే లేదు. ప్రధాని మోదీ ఇంతగా మన తెలంగాణను అవమానపరుస్తుంటే, మన రాష్ట్రానికి చెందిన బీజేపీ నాయకులు మౌనంగా ఉండకూడదు. పార్లమెంటులో, బయటా తమ నిరసనను వ్యక్తం చేయాలె. తమ పార్టీ నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చినప్పుడైనా మోదీ మరోసారి ఇటువంటి కుతర్కాన్ని ముందుకు తేరు. తెలంగాణకు జరిగిన అన్యాయంపై అవగాహన ఏర్పడుతుంది.

జనగళం

అపూర్వ జాతర

భక్త జన సందోహంతో
అడవి పల్లె విరిసింది!
వన దేవతల కొలుపుతో
మేడారం మురిసింది!
పసుపు కుంకుమతో...
పుడమి పూత పూసింది
మునకలు, తలనీలాలతో
జంపన్న వాగు ఎగసింది!
జమిడికి డప్పు మోతతో
చిలకల గుట్ట చిందేసింది!
నిలువెత్తు బంగరు రాశితో
తల్లిగద్దె తడిసి ముద్దయ్యింది!
సిగమూగు, డోలి రాగాలతో
కొమ్మా రెమ్మా ఊయలూగింది!
ఎదురు కోళ్లు..
మొక్కులు అప్పగింతతో..
వెదురు వనం పరవశించింది!
ఓరుగల్లు జాతర– ధిక్కార స్వరపేటిక
పౌరుషాల రణ వేదిక– త్యాగల సుమ మాలిక
గిరిజనుల సంస్కృతి చిత్రిక
వీర వనితల ప్రతాప ప్రతీక
మేడారం మహా మేళా
ఆదివాసీ సంబురాల..
మన్నెం జీవన వికాస హేళ!
సమ్మక్క సారలమ్మల మహా'తీర్థం'
సకల జీవ కోటికి ముక్తి ప్రసాదితం!!

- కోడిగూటి తిరుపతి

ఉత్తరాలు, రచనలు పంపవలసిన చిరునామా: 8-2-603/1/7.8.9. కృష్ణాపురం. రోడ్‌నంబర్.10. బంజారాహిల్స్, హైదరాబాద్-500034. editpage@ntnews.com Fax-040-23291118

ముక్తసరి

దేవులపల్లి ప్రభాకరరావు

చైనా రోగం

రెండేండ్ల కిందట చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భారత ప్రధాని మోదీజీని వుహాన్ నగరం గులాబి తోటలలో విహరింపజేసారు. అప్పటికి కరోనా వైరస్ జాడలు లేవు. కరోనా వైరస్ కంటే క్లిష్టమైన జబ్బులతో, వైరస్‌లతో భారత ప్రజలు ఆరేండ్ల నుంచి బాధపడుతున్న సంగతి ప్రస్తుతం కేవలం ఈ దేశం అంతర్గత సమస్యగా మిగిలి లేదు. భారత ప్రజలు ఎదుర్కొంటున్న సీఏఏ, ఎన్‌పీఆర్, ఎన్‌ఆర్‌సీ వ్యాధుల గురించి ఈరోజు అంతర్జాతీయరంగంలో, అమెరికా, బ్రిటన్ తదితర దేశాలలో అక్కడి మీడియాలో అక్కడి చట్ట సభలలో కూలంకష చర్చ జరుగుతున్నది.

యాదగిరి ముఖంలో ఇంత ఆందోళనను ఎన్నడూ చూడలేదు–మూడేండ్ల కిందట నోట్లరద్దు జరిగినప్పుడు, కశ్మీరు ఒక ఖైదీఖానాగా మారినప్పుడు, గాడ్సే దేశభక్తుడని, ఆయన పేరిట గుడులు కట్టుతామని కొందరు కొంపలెక్కి ప్రకటించినప్పుడు,మతం ప్రాతిపదికగా దేశాన్ని ముక్కలు చేసే కుట్రలు జరుగుతున్నప్పుడు, భిన్నత్వంలోని ఏకత్వానికి విఘాతం కల్గించే విషపూరిత వ్యాఖ్యలు విన్పిస్తున్నప్పుడు యాదగిరి ఆవేశంతో ఊగిపోయాడుగాని ఆందోళనకు గురికాలేదు. ఈమధ్య యాదగిరి మనుమడు నాలుగేండ్ల అఖిలేశ్‌కు సర్ది (సోదరుల భాషలో రొంప వగైరా) అయి, ముక్కు కారుతూ, కొద్దిగా జ్వరం వచ్చి దగ్గుతున్నప్పుడు యాదగిరి అమిత ఆందోళనకు గురైనాడు. మనుమడికి సర్ది కావడం ఇది మొదటిసారి కాదు. సర్దికి ఎప్పుడైనా ఏదో తిలస్మాత్ రుద్దే వాళ్లు. 'పాలల్లో గింత పసుపేసి, లేక గిన్ని మిరియాలు వేసి తాగించే పిల్లా' అని నాయనమ్మ అఖిలేశ్ తల్లికి సలహా ఇచ్చేది. సర్ది, జ్వరం, దగ్గు, ముక్కుకారుడు తగ్గిపోయేవి. ఇప్పటి సంగతి వేరు. పొద్దున్నే పత్రిక చూడగానే, టీవీ ఆన్ చేయగానె 'కరోనా వైరస్' భయంకర వార్తలు కన్పిస్తున్నాయి, విన్పిస్తున్నాయి. చైనాలోని వుహాన్ నగరం నుంచి 2020 నూతన సంవత్సర ప్రారంభంలో జనవరిలోనే అక్కడికి దిగుమతి అయిన ఓ కొత్త రోగం కరోనా వైరస్. ఈ వ్యాధి లక్షణాలు సర్ది, దగ్గు, స్వల్ప జ్వరం అని వార్తలలో వివరించడంతో, ఈ భయంకర వ్యాధికి మందులేవీ లేవని చెప్పడంతో సకల భారతావనిలో జడుసుకోనివారు ఎవరూ లేరంటే అతిశయోక్తి కాదు. ఈ వేదభూమిలో, అడుగడుగున ఉపనిషన్మధువులొలికే ఈ చల్లని నేల పై, ఎటు చూసినా ఎవరో ఒక స్వామీజీ లేక బాబాజీ విశాల ఆశ్రమాలు కన్పించే ఈ పుణ్యపుడమిపై అంబానీలు, అదానీల నుంచి అత్యంత సామాన్యుల వరకు (మోదీజీ, షహన్షాజీ సంగతి వేరు, వారిద్దరు మహానుభావులు అన్నిటికి అతీతులు) నూటా ముప్పయి కోట్ల మందిలో ఏడాదిలో ఏదో ఒకరోజు, కనీసం ఒకపూటైనా, సర్ది చంకనబడనివారు ఎవరూ ఉండరంటే అత్యుక్తి కాదు.

కాశీనాథుని నాగేశ్వరరావు గారిని 'దేశోద్ధారక' పంతులు అని ఊరకే అనలేదు. ఆయన ఆంధ్రపత్రిక దినపత్రిక, భారతి మాసపత్రికతో పాటు సర్ది (జలుబు) నివారణకు ఒక అంజనాన్ని గూడ తెలుగు ప్రజలకే కాదు, దేశానికి, మొత్తం ప్రపంచానికి ఇచ్చివెళ్లారు. హైదరాబాద్ నుంచి వెనుకటే (కరోనా వైరస్ వ్యాధి గురించి ఎవరూ ఊహించని రోజుల్లోనే) ఒక యునానీ తిలస్మాత్ వచ్చింది సర్దికి విరుగుడుగా. సర్దితో చెడుగుడు ఆడి ఓడించే ఈ అంజనం, తిలస్మాత్ సర్వరోగ నివారిణులని గూడ అనేవారున్నారు. యాదగిరికి పత్రికా వార్తలు, టీవీ ప్రసారాలు చెమట పట్టిస్తున్నాయి. నాయనమ్మ మాత్రం లోపలికి వెళ్లి ముడుపులు కట్టి వచ్చి ధైర్యంతో కన్పించింది.150ఏండ్ల పరాయి పాలనలో ఈ దేశంలో పేదరికం, దారిద్ర్యం, అజ్ఞానం, అనారోగ్యం, పోషకాహారం లేమి, వాతావరణ కాలుష్యం విపరీతంగా విస్తరించి, హెచ్చి దేశప్రజల, విశేషించి పేద ప్రజల రోగనిరోధకశక్తి బాగా తగ్గింది. పప్పు తింటే పైత్యం, ఉప్పు తింటే ఉష్ణం అన్న పరిస్థితి ఏర్పడింది. బ్రిటిష్ పాలన నుంచి విముక్తి పొంది ఈ దేశ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు, స్వయంపాలన మహదవకాశం లభించి 72 ఏండ్లయినా దేశంలోని కోట్లాది ప్రజల ఆరోగ్యస్థాయి, ప్రమాణాలు, రోగనిరోధకశక్తి పెరుగలేదు. పొరుగున ఉన్న రష్యాలో అణుశక్తి కేంద్రం బద్దలైనా, వుహాన్ నుంచి విషపు గాలులు ప్రసరించినా ఈ దేశ ప్రజలు భయాందోళనలతో తల్లడిల్లే ఘోర పరిస్థితి ఉత్పన్నమైంది. ఆరేండ్ల కిందట హంగామాతో పట్టాభిషేకం జరిగిన మోదీజీ ప్రభుత్వం ఏటా ఆరోగ్య–వైద్య రంగాలకు నిధుల కేటాయింపును తగ్గిస్తున్నది. అమ్మాజీ వారంరోజుల కిందట ప్రవేశపెట్టిన 2020–21 కేంద్ర బడ్జెటులో ఆరోగ్య, వైద్యరంగాలకు నిధులు తగ్గాయిగాని పెరుగలేదు. (ఈ బడ్జెట్‌లో దేశం ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ఆర్థికవ్యవస్థ తిరోగమనం, వార్షిక అభివృద్ధి తగ్గుదల, సామాన్యప్రజల సగటు ఆదాయాల క్షీణత తదితర సమస్యలను స్పృశించనేలేదు). రాష్ట్ర ప్రజల ఆరోగ్య పరిరక్షణకు అపూర్వ చర్యలు చేపట్టిన తెలంగాణ కేసీఆర్ ప్రభుత్వానికి మోదీజీ ప్రభుత్వం ఇవ్వవలసిన మొత్తాలు ఇవ్వకుండా నిధుల కొరత సృష్టించడం శోచనీయం. లక్షలాది భక్తులతో అతి సామాన్యులే అధిక సంఖ్యాకులుగా ఆధ్యాత్మిక సంద్రంగా మారిన మేడారం సమ్మక్క–సారల ఉక్క జాతరలో ఆరోగ్య పరిరక్షణకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ప్రశంసనీయం, ఆదర్శప్రాయం.

చైనా నుంచి హఠాత్తుగా సోకిన కరోనావైరస్ రోగం ఈ దేశంలో విస్తరించకుండా నిరోధించడం, ఈ వ్యాధి సోకిన వారికి ఎటువంటి ప్రమాదం లేకుండా తగిన చికిత్స సదుపాయం కల్పించడం, దేశ ప్రజలు ఆందోళనకు గురి కాకుండా నివారించడం ఇక్కడి ప్రభుత్వాల కనీస బాధ్యత. ముఖ్యంగా కేంద్రప్రభుత్వ గురుతర బాధ్యత. ఈ ప్రపంచం ఒక గ్లోబల్ విలేజ్ గనుక, ఒక మానవ కుటుంబం గనుక చైనాను నిందించడం వల్ల ప్రయోజనం లేదు. వుహాన్ అందమైన నగరం. చైనా రాచరికవ్యవస్థకు సమాధి కట్టిన చరిత్రాత్మక నగరం. రెండేండ్ల కిందట చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ భారత ప్రధాని మోదీజీని వుహాన్ నగరం గులాబి తోటలలో విహరింపజేసారు. అప్పటికి కరోనా వైరస్ జాడలు లేవు. కరోనా వైరస్ కంటే క్లిష్టమైన జబ్బులతో, వైరస్‌లతో భారత ప్రజలు ఆరేండ్ల నుంచి బాధపడుతున్న సంగతి ప్రస్తుతం కేవలం ఈ దేశం అంతర్గత సమస్యగా మిగిలి లేదు. భారత ప్రజలు ఎదుర్కొంటున్న సీఏఏ, ఎన్‌పీఆర్, ఎన్‌ఆర్‌సీ వ్యాధుల గురించి ఈరోజు అంతర్జాతీయరంగంలో, అమెరికా, బ్రిటన్ తదితర దేశాలలో అక్కడి మీడియాలో అక్కడి చట్ట సభలలో కూలంకష చర్చ జరుగుతున్నది. భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో, లౌకిక, మతాతీత రాజ్యాంగం ఛత్రం కింద భారత ప్రజలు ఇటువంటి అమానుష, అతి భయంకర, అనారోగ్యకర వ్యాధులకు ఎందుకు గురి అయ్యారు? ఈ వ్యాధుల విషవలయంలో ఎందుకు చిక్కుకున్నారు అన్న విశ్లేషణ ఆ దేశాలలో విస్తారంగా జరుగుతున్నది. ఒక వంక ఈ సమస్యల రుగ్మత పీడిస్తుండగా భారత ప్రజలు కరోనా వైరస్ రోగం కోరల్లో చిక్కుకున్నారు. కరోనా వైరస్ వ్యాధి నియంత్రణ మోదీజీ ప్రభుత్వ సమర్థతకు ఒక పరీక్ష వంటిది. కలుషిత భారతదేశంలో పసిబిడ్డలకు ఏడు భయంకర వ్యాధులు సోకకుండా నివారించడానికి ప్రపంచ ఆరోగ్య సంస్థ ఎన్నడో వ్యాధి నిరోధక చర్యల కార్యక్రమాన్ని నిర్దేశించింది. ఈ ఏడు భయంకర వ్యాధులలో ఒకటి మెదడువాపు రోగం. ఏడు వ్యాధులకు గురికాకుండా పసిబిడ్డలను రక్షించాలని ప్రపంచఆరోగ్య సంస్థ భావించింది. కాని, ఈరోజు ఈ దేశంలో ఎందరో పెద్దలు మెదడువాపు వ్యాధికి గురి అవుతున్న లక్షణాలు కన్పిస్తున్నాయి. ఇటీవలి చరిత్రకే వక్రభాష్యాలు చెప్పడం, తెలియని పాత చరిత్రను,పురాణాలను ఘనంగా చూపడం, విపరీత ధోరణులతో వ్యాఖ్యానించడం, ఈ దేశం భిన్నత్వాన్ని, వైవిధ్యాన్ని గుర్తించకపోవడం, మూర్ఖత్వం. చెప్పేది ఒకటి చేసేది మరొకటి. దేశభక్తిపై తమకే గుత్తాధిపత్యం ఉందనుకోవడం, హింసాత్మక చర్యలకు పాల్పడుతూ అహింసను ఆరాధిస్తున్నట్లు నటించడం మెదడువాపు లక్షణాలలో కొన్ని మాత్రమే. మెదడువాపు వ్యాధితో, దాని వల్ల సంభవించే విషమ పరిణామాలతో పోల్చినప్పుడు కరోనా వైరస్ తీవ్రత తక్కువే. అయినా, ఏదైనా వ్యాధి వ్యాధే.. రుగ్మతే.

ఒకవంక చైనా అధినేత జిన్‌పింగ్ భారతదేశానికి వ్యతిరేకంగా ఆసియాలో, విశేషించి దక్షిణాసియాలో రాజకీయ ప్రాబల్యం సంపాదిస్తున్న సమయంలో కరోనా వైరస్ ప్రమాదం ముంచుకొచ్చింది. భారతదేశం, చైనా బంధం, అనుబంధం ఈనాటివి కావు. రెండు అతి ప్రాచీనదేశాలు. కొన్నివేల కిలోమీటర్ల సరిహద్దులున్న పొరుగు దేశాలు. క్రీస్తుకు పూర్వం 500 ఏండ్ల కిందటనే రెండు దేశాల సంబంధాలకు అంకురార్పణ జరిగింది. ఇది దాదాపుగా 2500 సంవత్సరాల అనుబంధాల చరిత్ర. చైనా, భారతదేశం మధ్య సంబంధాల విస్తరణలో, సాన్నిహిత్యం ఏర్పడటంలో, క్రీస్తుకు పూర్వం నుంచే బౌద్ధమతం ప్రముఖపాత్ర నిర్వహించింది. భారతదేశం పండితులు,స్కాలర్లు అనేకులు చైనా వెళ్లి చైనీ భాష నేర్చుకుని విలువైన సంస్కృత గ్రంథాలను చైనీ భాషలోనికి అనువదించారు. ఒక భారత పండితుడు ఆచార్య నాగార్జునుని చరిత్రను చైనీ భాషలోకి అనువదించారు. చైనా పండితులు హిమాలయ పర్వతాలను దాటి భారతదేశం వచ్చి సంస్కృతం నేర్చుకున్నారు, పాండిత్యం సంపాదించారు. సమకాలిక భారతదేశం సామాజిక చరిత్రను గ్రంథాలుగ రచించిన ప్రముఖ చైనా యాత్రికులు ఫాహియాన్ (క్రీ.శ.5వ శతాబ్దంలో), హ్యూయన్‌సాంగ్ (క్రీ.శ.7వ శతాబ్దంలో)భారత్‌లో పర్యటించారు. ఫాహియాన్ పాటలీపుత్ర విశ్వవిద్యాలయం విద్యార్థి. హ్యూయన్‌సాంగ్ నలందా విశ్వవిద్యాలయంలో విద్యార్థిగా చేరి అక్కడే ఉపకులపతి స్థాయికి రావడం విశేషం. మావో నాయకత్వాన కమ్యూనిస్టు రాజ్యం ఏర్పడిన తర్వాత మన రెండు దేశాల సంబంధాలలో అనూహ్య పరిణామాలు సంభవించడం మరో విశేషం.

> భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో, లౌకిక, మతాతీత రాజ్యాంగం ఛత్రం కింద భారత ప్రజలు ఇటువంటి అమానుష, అతి భయంకర, అనారోగ్యకర వ్యాధులకు ఎందుకు గురి అయ్యారు? ఈ వ్యాధుల విషవలయంలో ఎందుకు చిక్కుకున్నారు అన్న విశ్లేషణ ఆ దేశాలలో విస్తారంగా జరుగుతున్నది. ఒక వంక ఈ సమస్యల రుగ్మత పీడిస్తుండగా భారత ప్రజలు కరోనా వైరస్ రోగం కోరల్లో చిక్కుకున్నారు. కరోనా వైరస్ వ్యాధి నియంత్రణ మోదీజీ ప్రభుత్వ సమర్థతకు ఒక పరీక్ష వంటిది.

పసుపుబోర్డుపై ఇంకా అబద్ధాలా?

తెలంగాణం

సతీష్ మంజీర

ప్రజలు ఎన్నుకున్న నాయకులు ఇచ్చిన హామీలను నెరవేర్చాలె. చేతకాకపోతే చేతులు ఎత్తేయాలె. అంతేకాని, మసిపూసి మారేడుకాయ చేయొద్దు. ప్రజల చెవుల్లో పువ్వులు పెట్టాలని చూస్తే కాలం కచ్చితమైన గుణపాఠం చెబుతుంది. ఇదంతా ఎందుకంటే.. ప్రజలు ఎన్నుకున్న నిజామాబాద్ ఎంపీ అరవింద్ వాలకం చూసిన తర్వాత చెప్పాలనిపించింది. ఆరు నూరైనా జిల్లాలో పసుపు బోర్డును తీసుకొచ్చి తీరుతానని బాండ్ పేపర్లు రాసిచ్చి మరీ ఓట్లను సంపాదించిన ఆయన, ఇప్పుడు అదంతా మరిచిపోయి, అంతా ధూచ్ అంటుంటే విడ్డూరంగా ఉంది. 'పసుపు బోర్డు కాదు, మసాలా బోర్డు తెచ్చిన. దీంతోనే రైతులు సర్దుకోవాలె..' అని అంటుంటే.. విడ్డూరంగా ఉన్నది.

ఇంతకీ అరవింద్ తెచ్చింది ఏంటి? మసాలా బోర్డు! అది కూడా ముఖ్య కార్యాలయం కాదు, కేవలం ప్రాంతీయ బోర్డు! దానికున్న పరిమితులేంటి? రైతులు కోరిన పసుపు బోర్డును ఎందుకు పక్కన పెట్టినట్టు? అరవింద్ చెబుతున్న స్పైస్ బోర్డుకు తెలంగాణ రైతాంగం పండిస్తున్న పసుపు మద్దతు ధర ఇచ్చే సత్తా ఉందా? అరవింద్ అబద్ధాలను ఒక సెక్షన్ మీడియాతో పాటు సోషల్ మీడియాలోని తెలిసీతెలియని కొంతమంది ఎందుకు మోస్తున్నట్టు?

దేశంలోనే పసుపును అధికంగా పండించే రాష్ట్రం తెలంగాణ. దేశంలోని మూడో వంతు పసుపు ఇక్కడే పండుతున్నది. దేశం మొత్తంమీద 13 లక్షల టన్నుల పసుపు పండితే తెలంగాణలో 3.4 లక్షల టన్నులు పండుతుంది. ఇక్కడి రైతుకు నాణ్యతతో కూడిన పసుపును సాగుచేసే సత్తువ ఉంది. ప్రపంచంతో పోటీ పడి దిగుబడి తీస్తున్నడు. అందుకే ఇక్కడి రైతులు పసుపు బోర్డు ప్రధాన కార్యాలయం ఇక్కడే ఉండాలని డిమాండు చేస్తున్నరు. దేశంలో ఒక పంట దిగుబడి ఎక్కువగా ఏ ప్రాంతంలో ఉంటే అక్కడే సంబంధిత పంటల బోర్డును ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తున్నది. పరిశోధన, ప్రోత్సాహం, ప్రచారం వంటి వాటికి ఇది సాయపడుతుంది. కొబ్బరి ఎక్కువగా ఉత్పత్తయ్యే కేరళలో కోకోనట్, కోయిర్ బోర్డులు ఉన్నాయి. రబ్బరు కూడా ఆ రాష్ట్రంలో ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది కనుక రబ్బరు బోర్డు కూడా అక్కడే ఉంది. పశ్చిమబెంగాల్, అసోం ప్రాంతాల్లో తేయాకు తోటలు ఎక్కువ కనుక టీ–బోర్డు అక్కడే ఉంది. కాఫీ బోర్డు కర్ణాటకలో, స్పైసిస్ బోర్డు కేరళలో, పొగాకు బోర్డు గుంటూరులో ఏర్పాటు చేయడం వెనుక స్థానికఉత్పత్తికి ప్రాధాన్యం ఇవ్వడమే కారణం.

దేశంలో ఉత్పత్తయ్యే పసుపులో మూడో వంతు తెలంగాణ నుంచే ఉత్పత్తి అవుతున్నది. కాబట్టి నిజామాబాద్‌లో పసుపు బోర్డును ఏర్పాటు చేయాలనడం అత్యంత న్యాయమైనది. మరి పసుపు బోర్డుతో కాకుండా అరవింద్ చెబుతున్న స్పైస్ బోర్డుతో ఇక్కడి రైతాంగానికి కొత్తగా పంటల పాఠాలు చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు రైతుకు కేంద్రం ఇవ్వాల్సింది జ్ఞానం కాదు, పసుపు పంటకు గిట్టుబాటు ధర. అది ఈ స్పైస్ బోర్డు బ్రాంచితో సాధ్యం అవుతుందా? ముమ్మాటికీ కాదు.

నిజామాబాద్ జిల్లాలో స్థాపించబోతున్న స్పైస్ బోర

ఇతడు సీఏఏ వ్యతిరేకి.. అరెస్టు చేయండి!

ముంబైలో ఓ కవిని పోలీసులకు అప్పగించిన ఉబర్ క్యాబ్ డ్రైవర్

బప్పాదిత్య సర్కార్

ముంబై: పౌరసత్వ సవరణ చట్టానికి(సీఏఏ) వ్యతిరేకంగా మాట్లాడాడని ఆరోపిస్తూ ఓ ఉబర్ డ్రైవర్.. ఓ కవిని పోలీసులకు అప్పగించాడు. బప్పాదిత్య సర్కార్ అనే కవి ముంబైలో బుధవారం రాత్రి ఉబర్ క్యాబ్ ఎక్కాడు. సీఏఏ వ్యతిరేక నిరసనల గురించి ఆయన తన మిత్రుడితో ఫోన్‌లో మాట్లాడుతున్నాడు. ఇంతలో క్యాబ్ డ్రైవర్ కారును ఆపి.. పోలీసులను తీసుకువచ్చి... సర్కార్ ఓ కమ్యూనిస్టు అని, సీఏఏకి వ్యతిరేకంగా ఆందోళన చేయడానికి వచ్చాడని ఆరోపించాడు. దేశాన్ని అగ్నిగుండంగా మారుస్తానని అతను ఫోన్‌లో మాట్లాడాడని.. వెంటనే అతన్ని అరెస్టు చేయాలంటూ పోలీసులకు చెప్పాడు. దీంతో పోలీసులు సర్కార్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా.. తానేమీ అభ్యంతరకరంగా మాట్లాడలేదని సర్కార్ పోలీసులకు తెలిపారు. దీంతో ఆయన్ని పోలీసులు విడిచిపెట్టారు. పోలీసులను ఎందుకు తీసుకొచ్చావని తాను డ్రైవర్‌ని అడిగానని, 'వేరే దగ్గరికి తీసుకుపోనందుకు సంతోషించు' అని డ్రైవర్ బెదిరించాడని సర్కార్ చెప్పారు.

కేరళ బడ్జెట్ కవర్‌పేజీపై గాంధీజీ హత్యోదంతం!

బాపూజీ హత్యను మరిచిబోమన్న సందేశాన్ని కేంద్రానికి పంపేందుకేనన్న ఎల్డీఎఫ్ సర్కారు

తిరువనంతపురం: కేరళలోని ఎల్డీఫ్ సర్కారు రాష్ట్ర బడ్జెట్ పుస్తకం కవర్‌పేజీపై గాంధీజీ హత్యోదంతానికి సంబంధించిన చిత్రాన్ని ముద్రించడం దుమారం రేపింది. బాపూజీని ఎవరు హత్యచేశారో తాము మరిచిపోబోమన్న సందేశాన్ని కేంద్రానికి పంపేందుకే ముద్రించామని ప్రభుత్వం పేర్కొంది. కేరళ ఆర్థికమంత్రి టీఎం థామస్ ఇసాక్ శుక్రవారం బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టారు. బడ్జెట్ కవర్‌పేజీపై కేరళ చిత్రకారుడు టామ్ వాట్టకుజీ గీసిన 'మహాత్ముడి హత్య' చిత్రాన్ని ముద్రించడం చర్చనీయాంశమైంది. థామస్ ప్రసంగిస్తూ.. కేంద్రానికి ఒక సందేశం పంపేందుకే బడ్జెట్ ప్రతిపై గాంధీజీ హత్యోదంతం చిత్రాన్ని ముద్రించినట్లు పేర్కొన్నారు. 'ఆ సందేశం ఏమిటంటే.. అవును.. గాంధీజీ హత్యకు గురయ్యారు. కేంద్రంలోని అధికార పార్టీ నేడు కీర్తిస్తున్న హిందూ మతతత్వవాదుల చేతిలో ఆయన హత్యకు గురయ్యారు' అని ఆయన వ్యాఖ్యానించారు. 'ప్రజలను మత ప్రాదికన విభజించాలన్న ఉద్దేశంతో ఎన్నార్సీ తీసుకొచ్చారు' అని విమర్శించారు. గాంధీజీ హత్యోదంతం చిత్రాన్ని ముద్రించడాన్ని ప్రతిపక్ష కాంగ్రెస్ తప్పుపట్టింది. మహాత్ముడిని రాజకీయాలకు వాడుకోవడం తగదని తెలిపింది.

కేరళ బడ్జెట్ కవర్‌పేజీపై ముద్రించిన చిత్రం

ఢిల్లీ డిప్యూటీ సీఎం ఓఎస్డీ అరెస్ట్

అవినీతి ఆరోపణలపై ప్రశ్నిస్తున్న సీబీఐ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ఒక రోజు ముందు డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా కార్యాలయంలో ప్రత్యేకాధికారి (ఓఎస్డీ)గా పని చేస్తున్న గోపాల్‌కృష్ణ మాధవ్‌ను అవినీతి కేసులో సీబీఐ గురువారం అరెస్ట్ చేసింది. అయితే, ఈ కేసుతో మనీశ్ సిసోడియాకు ఎటువంటి సంబంధం లేదని సీబీఐ వర్గాలు తెలిపాయి. ఒక ట్రాన్స్‌పోర్ట్ సంస్థకు చెందిన రెండు ట్రక్కులను విడుదల చేయడానికి గోపాల్ కృష్ణ మాధవ్ లంచం అడిగారని ఆరోపణలు వచ్చాయి. దీనికి తోడు ధీరజ్‌గుప్తా అనే మధ్యవర్తి తనకు ఢిల్లీలోని జీఎస్టీ అధికారులంతా తెలుసునని రూ.3.5 లక్షలు చెల్లిస్తే ట్రక్కులు విడుదలవుతాయని ట్రాన్స్‌పోర్ట్ సంస్థ యజమానిని నమ్మించాడు. దీంతో సదరు ట్రాన్స్‌పోర్ట్ యజమాని సీబీఐ అధికారులను ఆశ్రయించాడు. సదరు ట్రాన్స్‌పోర్ట్ సంస్థ యజమాని వద్ద రూ.2.26 లక్షలు తీసుకుంటూ ఉండగా ధీరజ్‌గుప్తాను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ధీరజ్‌గుప్తాను విచారించినప్పుడు డిప్యూటీ సీఎం సిసోడియా ఓఎస్డీగా పని చేస్తున్న గోపాల్ కృష్ణ మాధవ్ కోసమే ఈ డబ్బులు తీసుకున్నట్లు వెల్లడించాడని సీబీఐ ప్రతినిధి తెలిపారు. ఈ మేరకు గురువారం మాధవ్‌ను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. ఇందులో ఐఏఎస్ అధికారి ఉదిత్ ప్రకాశ్‌రాయ్‌కు కూడా సంబంధం ఉందని సీబీఐ విచారణలో మాధవ్ వెల్లడించాడు. దీంతో ఐఏఎస్ అధికారి ఉదిత్ ప్రకాశ్‌రాయ్, మాధవ్, ఇతర అధికారుల ఇండ్లలో సీబీఐ తనిఖీలు చేపట్టింది. ఈ కేసుతో పలువురు అధికారులకు సంబంధం ఉందని సీబీఐ పేర్కొంది.

హస్తినలో నేడు పోలింగ్

- ఓటేయనున్న 1.47 కోట్ల మంది
- 70 నియోజకవర్గాల్లో 672 మంది పోటీ
- ఏర్పాట్లు పూర్తిచేసిన అధికారులు
- షాహీన్‌బాగ్ వద్ద అదనపు భద్రత
- విజయంపై ధీమాతో ప్రధాన పార్టీలు

షాహీన్‌బాగ్‌లో పటిష్ఠ భద్రత మధ్య ఈవీఎంలను తీసుకెళ్తున్న పోలింగ్ సిబ్బంది

నియోజకవర్గాలు	70
మొత్తం అభ్యర్థులు	672
మొత్తం ఓటర్లు	1,47,86,382
పురుషులు	81,05,236
స్త్రీలు	66,80,277
థర్డ్ జెండర్	869
పోలింగ్ బూత్‌లు	13,750

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: తీవ్ర ఉత్కంఠను రేకెత్తిస్తున్న ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ శనివారం జరుగనున్నది. 70 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 672 మంది అభ్యర్థులు తమ భవిష్యత్తును పరీక్షించుకోనున్నారు. దాదాపు 1.47 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునే అవకాశం ఉన్నది. ప్రశాంత వాతావరణంలో పోలింగ్ జరిగేలా ఏర్పాట్లు పూర్తిచేసినట్టు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి రణ్‌బీర్ సింగ్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 2,689 ప్రాంతాల్లో 13,750 పోలింగ్ బూత్‌లను ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సున్నిత ప్రాంతాల్లో అదనపు బలగాలను మోహరించామన్నారు. ఢిల్లీవ్యాప్తంగా 516 సున్నిత ప్రాంతాలను గుర్తించామని పేర్కొన్నారు. రాష్ట్ర పోలీసులతోపాటు 190 కంపెనీల సీఆర్పీఎఫ్, సీఆర్ఏఎఫ్ బలగాలను మోహరించినట్టు వెల్లడించారు. గత ఏడాది జరిగిన లోక్‌సభ ఎన్నికలతో పోల్చితే ఇది దాదాపు నాలుగు రెట్లు ఎక్కువ. ముఖ్యంగా సీఏఏ నిరసనలకు వేదికైన షాహీన్‌బాగ్‌ను అత్యంత సున్నిత ప్రాంతంగా గుర్తించారు. ఈ ప్రాంతంలోని ఐదు పోలింగ్ స్టేషన్ల వద్ద భద్రతను పెంచారు. ఎన్నికల అధికారులు ఇటీవలే నిరసనకారులతో భేటీ అయ్యి ఓటుహక్కు వినియోగించుకోవాల్సిందిగా కోరారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకునేలా, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని రకాల చర్యలు తీసుకున్నట్టు రణ్‌బీర్ సింగ్ పేర్కొన్నారు. పోలింగ్ ప్రక్రియను వెబ్ కాస్టింగ్ ద్వారా ప్రత్యక్షంగా పర్యవేక్షిస్తామన్నారు.

విస్తృతంగా టెక్నాలజీ వినియోగం

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తున్నారు. ఓటర్లను ఆకర్షించేందుకు మొబైల్ యాప్స్, క్యూఆర్ కోడ్ వంటివాటితోపాటు సోషల్‌మీడియా వేదికలను వాడుకుంటున్నట్టు అధికారులు తెలిపారు. 11 నియోజకవర్గాల పరిధిలోని ఓటర్లు తమ స్మార్ట్‌ఫోన్‌ను ఉపయోగించి ఎన్నికల సంఘం హెల్ప్‌లైన్ ద్వారా క్యూఆర్ కోడ్‌ను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, ఇది ఓటర్ స్లిప్ మాదిరిగా పనిచేస్తుందని అధికారులు తెలిపారు. ఇందుకోసం రాష్ట్రంలోని 11 జిల్లాల నుంచి ఒక్కో నియోజకవర్గాన్ని ఎంపిక చేశామని చెప్పారు. నగర ఓటర్లను ఆకర్షించే చర్యల్లో భాగంగా ఈ పరిజ్ఞానాన్ని తీసుకొచ్చినట్టు పేర్కొన్నారు. 2019 లోక్‌సభ ఎన్నికల్లో తక్కువ పోలింగ్ నమోదైన 30 నియోజకవర్గాల్లో ప్రత్యేకంగా ప్రచారం చేసినట్టు వెల్లడించారు.

త్రిముఖ పోటీ

రాష్ట్రంలో త్రిముఖ పోటీ నెలకొన్నది. అధికార ఆమ్‌ఆద్మీ పార్టీతోపాటు బీజేపీ, కాంగ్రెస్ ఢిల్లీపై పట్టుసాధించేందుకు హోరాహోరీ తలపడుతున్నాయి. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు మూడు పార్టీలు పూర్తిస్థాయిలో తమ శక్తి యుక్తులను ప్రదర్శించాయి. ముఖ్యంగా ఈ ఎన్నికల్లో పౌరసత్వ సవరణ చట్టం(సీఏఏ) కీలకంగా మారనున్నది. సీఏఏకు వ్యతిరేకంగా ఢిల్లీలో కొన్నాళ్లుగా భారీ ఎత్తున నిరసనలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఓటర్లు ఎటువైపు మొగ్గుతారనేది ఆసక్తికరంగా మారింది. వందల మంది నిరసనకారులు ముఖ్యంగా మహిళలు, చిన్నారులు డిసెంబర్ 15 నుంచి షాహీన్ బాగ్‌లో నిరసనలు తెలుపుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో వారిని ఆకర్షించేందుకు అధికార ఆమ్‌ఆద్మీపార్టీతోపాటు కాంగ్రెస్

సహా ఇతర ప్రతిపక్షాలు తీవ్రంగా ప్రయత్నించాయి. మరోవైపు సీఏఏకు అనుకూలంగా బీజేపీ పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించింది. పలువురు బీజేపీ నేతలు నిరసనకారులపై ఘాటు వ్యాఖ్యలు చేసి వార్తల్లో నిలిచారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ఓటర్లలో కొందరు సీఏఏ అనుకూల, వ్యతిరేక వర్గాలుగా విడిపోయారు. వారు ఏ పార్టీవైపు మొగ్గుచూపుతారనేది ఆసక్తికరంగా మారింది. గత ఎన్నికల మాదిరే ఈసారి కూడా క్లీన్‌స్వీప్ చేస్తామని ఆమ్‌ఆద్మీ పార్టీ ధీమాగా ఉన్నది. మరోవైపు బీజేపీ 2019 లోక్‌సభ ఎన్నికల ఫలితాలు పునరావృతం అవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నది. కాంగ్రెస్ మాత్రం పరువుకోసం పోరాడుతున్నది. 2015 అసెంబ్లీ ఎన్నికల్లో ఆప్ 54.3 శాతం ఓట్లతో 67 స్థానాల్లో, బీజేపీకి 32 శాతం ఓట్లతో మూడు స్థానాల్లో విజయం సాధించాయి. 2019 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి 56.58 శాతం, ఆప్‌కు 18శాతం ఓట్లు వచ్చాయి.

> వారు (ప్రతిపక్ష పార్టీలు) డబ్బులు పంచుతున్నారని, ఎన్నికల్లో గెలిచేందుకు కుట్రలు పన్నుతున్నారని చాలా మంది నుంచి నాకు ఫోన్లు వస్తున్నాయి. నిజాయితీగా ఉండాలని నేను మిమ్మల్ని కోరుతున్నాను. ఐదేండ్లుగా దేవుడి ఆశీస్సులు, అభినందనలు పొందారు. కొన్ని రోజులుగా వారు (విపక్ష పార్టీలు) కుట్రలకు పాల్పడేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. దేవుడిపై విశ్వాసం కలిగి ఉండండి. పవిత్రమైన శక్తులన్నీ మీలో ఉన్నాయి.
>
> **- అరవింద్ కేజ్రీవాల్, ఢిల్లీ సీఎం (ట్వీట్)**

భేష్ కేజ్రీవాల్!

ఆయన పాలన దేశానికే ఆదర్శం.. ఢిల్లీ సీఎంను మోదీ, షా సత్కరించాలి

బీజేపీ విభజన రాజకీయాలు ఢిల్లీలో పనిచేయవు: శివసేన

ముంబై: మరికొద్ది గంటల్లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ జరుగనున్న నేపథ్యంలో ఆమ్‌ఆద్మీ పార్టీ(ఆప్) అధినేత, సీఎం అరవింద్ కేజ్రీవాల్‌పై శివసేన ప్రశంసలు గుప్పించింది. గత ఐదేండ్ల పాలనలో ఆప్ ప్రభుత్వం అనేక ఆదర్శవంతమైన కార్యక్రమాలు చేపట్టిందని కొనియాడింది. అలాగే, తన ఒకప్పటి మిత్రపక్షం బీజేపీపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెట్టింది. ఎండిన కొలనులో వికసించేందుకు కమలం(బీజేపీ) తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నదని ఎద్దేవా చేసింది. ఆప్ సర్కారు ఢిల్లీలో చేపడుతున్న విధానాల్ని కేంద్ర ప్రభుత్వం ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తే బాగుంటుందని శివసేన సూచించింది. ఢిల్లీ ప్రజలకు ఇచ్చిన హామీల్ని నెరవేర్చిన కేజ్రీవాల్‌ను ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా సత్కరించాలని పేర్కొంది. కానీ, అలా చేయకుండా ఓట్ల వేటలో బీజేపీ 'హిందూ-ముస్లిం' అంటూ మతపరమైన విభజనకు పాల్పడుతున్నదని విమర్శించింది. ఈమేరకు శుక్రవారం అధికారిక పత్రిక సామ్నాలో శివసేన సంపాదకీయం ప్రచురించింది. మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికల్లో ఓటమిపాలైన బీజేపీ నేతలు ఢిల్లీలో గెలిచేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారని, అందుకే.. బీజేపీ పాలిత రాష్ట్రాల్లోని సీఎంలు, 200 మంది ఎంపీలు, కేంద్ర మంత్రులు ప్రచారంలో దిగారని.. అయితే, వారందరి కంటే కేజ్రీవాల్ బలంగా ఉన్నారని వ్యాఖ్యానించింది. పాలనాపరమైన పరిమితులు ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం అనేక అడ్డంకులను సృష్టించినప్పటికీ.. ఢిల్లీవాసులకు మెరుగైన విద్య, ఆరోగ్యం, కనీస వసతులు కల్పించడంలో ఆయన విజయవంతమయ్యారని ప్రశంసించింది. కేజ్రీవాల్‌ను బీజేపీ నేతలు ఉగ్రవాదిగా అభివర్ణించడాన్ని తప్పుబట్టిన సేన.. ఉగ్రవాదైతే ఆయనను ఎందుకు అరెస్ట్ చేయలేదని కేంద్రాన్ని నిలదీసింది. ఢిల్లీలో కాంగ్రెస్ ఉనికి లేదని పేర్కొంది. గత ఐదేండ్లలో తాను చేసిన అభివృద్ధిని చూపిస్తూ కేజ్రీవాల్ ప్రజల్ని ఓట్లు అడుగుతున్నారని.. దేశ రాజకీయాల్లో ఇదో ప్రత్యేక ప్రయోగమని.. దీన్ని స్వాగతించాల్సిన అవసరమున్నదని పేర్కొంది. ప్రత్యర్థుల కంటే కేజ్రీవాల్ బలమైన వ్యక్తిగా మారారని, ఎవర్ని గెలిపించాలో ఢిల్లీ ఓటర్లకు చెప్పాల్సిన అవసరంలేదని వ్యాఖ్యానించింది.

ఢిల్లీలో మళ్లీ కాల్పులు

న్యూఢిల్లీ: ఢిల్లీలో మళ్లీ కాల్పులు జరిగాయి. జఫ్రాబాద్‌లో సీఏఏ వ్యతిరేక నిరసనల ప్రాంత సమీపంలో శుక్రవారం ఈ ఘటన జరిగింది. బైక్‌పై వచ్చిన ఇద్దరు తుపాకీతో గాల్లోకి రెండు రౌండ్లు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదని, వ్యక్తిగత కారణాలతోనే ఇది జరిగినట్లు భావిస్తున్నామని ఈశాన్య ఢిల్లీ డీసీపీ వేద ప్రకాశ్ సూర్య తెలిపారు.మరోవైపు షాహీన్ బాగ్, జామియా తరహాలో సీఏఏ నిరసనకారులు లక్ష్యంగానే ఈ కాల్పులు జరిగాయని, నిందితులు వినియోగించిన బైక్‌కు నంబర్ ప్లేట్ లేదని కొందరు విద్యార్థులు ఆరోపించారు.

వాళ్లకింకా నూకలున్నాయ్!

నిర్భయ దోషులకు అప్పుడే డెత్‌వారెంట్ జారీచేయలేమన్న కోర్టు

న్యూఢిల్లీ: నిర్భయ దోషులను ఉరి తీసేందుకు డెత్‌వారెంట్ జారీ చేయాలని కోరుతూ తీహార్ జైలు అధికారులు వేసిన పిటిషన్‌ను ఢిల్లీలోని ట్రయల్ కోర్టు శుక్రవారం కొట్టేసింది. దోషులకు ఇంకా న్యాయపరమైన అవకాశాలు ఉన్నందున డెత్‌వారెంట్ జారీ చేయలేమని స్పష్టం చేసింది. మరోవైపు, నిర్భయ దోషులకు విధించిన ఉరిశిక్ష అమలుపై ఇచ్చిన స్టే ఉత్తర్వులను సవాల్ చేస్తూ కేంద్రం వేసిన పిటిషన్‌ను ఫిబ్రవరి 11న విచారిస్తామని సుప్రీంకోర్టు పేర్కొంది. దోషులకు నోటీసులు జారీ చేయాలన్న కేంద్రం అభ్యర్థనను నిరాకరించింది.

జీవితాన్ని ఆస్వాదించండి

- తుపాకులు వీడి జనస్రవంతిలో కలవండి
- ఉగ్రవాదులు, తీవ్రవాదులు, మావోయిస్టులకు ప్రధాని పిలుపు
- బోడో ఒప్పందం చరిత్రాత్మకమన్న మోదీ

అసోంలో మాట్లాడుతున్న ప్రధాని మోదీ

కోక్రాఝుర్: జీవితాన్ని ఆస్వాదించాలని, తుపాకులు వీడి జనస్రవంతిలో కలవాలని ఈశాన్య రాష్ట్రాల్లోని తీవ్రవాదులు, మావోయిస్టులు, కశ్మీర్‌లోని ఉగ్రవాదులకు ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలులోకి వచ్చిన తర్వాత తొలిసారి అసోంలో ఆయన పర్యటించారు. జనవరి 27న బోడో తీవ్రవాద సంస్థలు, ప్రభుత్వం మధ్య చారిత్రక ఒప్పందం జరిగిన నేపథ్యంలో కోక్రాఝుర్‌లో శుక్రవారం నిర్వహించిన భారీ వేడుక కార్యక్రమంలో మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 'బోడో ఒప్పందంతో అసోంలో శాంతి, అభివృద్ధిలో కొత్త ఉషోదయం మొదలైంది. కశ్మీర్, ఈశాన్య ప్రాంతాల్లో ఇప్పటికీ తుపాకులు, బుల్లెట్లు, బాంబులు కలిగి ఉన్న వాళ్లు, నక్సల్స్ తిరిగి జనస్రవంతిలోకి రావాలి. తమ జీవితాన్ని ఆస్వాదించాలి' అని మోదీ పిలుపునిచ్చారు. బోడో ఒప్పందం చరిత్రాత్మకమైనదని, వారు దీన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. 1993, 2003లో గత ప్రభుత్వాల ఒప్పందాల మాదిరిగా కాకుండా బోడోలకు సంబంధించిన ఏ డిమాండును నెరవేర్చకుండా వదిలేయలేదని చెప్పారు. 'అభివృద్ధే మన తొలి, చివరి ప్రాధాన్యత కావాలి. తుపాకులు, బాంబులను మీరు వీడాలని నిర్ణయించుకున్నారు. మీకు ముల్లు కూడా గుచ్చుకోకుండా చూస్తా. నన్ను నమ్మండి. నేను మీ వాడిని' అని మోదీ చెప్పారు. ఈ ఒప్పందం వల్ల ఎవరూ ఓడిపోలేదని, అందరూ గెలిచారని అన్నారు. ఇది శాంతి, మానవత్వం విజయమన్నారు. బోడో ప్రాదేశిక మండలి పాలనలో ఉన్న ప్రాంతాన్ని విస్తరిస్తామన్నారు. బోడోయేతరుల ఆందోళనల నేపథ్యంలో ఒప్పందంలోని 6వ నిబంధనను అమలుచేసేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. సీఏఏ అమలు నేపథ్యంలో ఇతర దేశస్థులు భారీగా వలస వస్తారని దుష్ప్రచారం జరిగిందని, అయితే అలాంటిదేమీ జరుగలేదని మోదీ తెలిపారు. సీఏఏకు వ్యతిరేకంగా అసోంలో తీవ్రస్థాయిలో జరిగిన నిరసనలు హింసాత్మకంగా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ రాష్ట్ర పర్యటన రెండుసార్లు వాయిదా పడింది. గౌహతిలో గత ఏడాది డిసెంబర్‌లో జపాన్ ప్రధానితో జరుగాల్సిన సదస్సు వాయిదా పడగా, జనవరిలో 'ఖేలో ఇండియా' క్రీడల ప్రారంభోత్సవానికి మోదీ హాజరుకాలేదు.

రాహుల్ వ్యాఖ్యలపై దుమారం

- ప్రధానిపై వ్యాఖ్యలను లోక్‌సభలో ఖండించిన మంత్రి హర్షవర్ధన్
- మంత్రివైపు దూసుకెళ్లిన కాంగ్రెస్ సభ్యులు
- అడ్డుకున్న అధికారపార్టీ నేతలు

శుక్రవారం లోక్‌సభలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి హర్షవర్ధన్.. మంత్రివైపు దూసుకెళ్తున్న కాంగ్రెస్ సభ్యులను అడ్డుకుంటున్న బీజేపీ సభ్యులు

న్యూఢిల్లీ: ప్రధాని మోదీపై కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ ఇటీవల చేసిన తీవ్ర వ్యాఖ్యలపై శుక్రవారం లోక్‌సభలో దుమారం రేగింది. వైద్య కళాశాలల ఏర్పాటుపై ప్రశ్నోత్తరాల సమయంలో రాహుల్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి హర్షవర్ధన్ సమాధానమిస్తూ.. ప్రధానిపై రాహుల్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావించారు. వీటిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా స్పీకర్ ఓం బిర్లా స్పందిస్తూ.. కేవలం సమాధానానికే పరిమితం కావాలని మంత్రికి సూచించారు. అయినా మంత్రి తన ప్రసంగాన్ని కొనసాగించడంతో.. కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి దూసుకొచ్చి నిరసన తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు మాణిక్యం ఠాకూర్ మంత్రివైపు ఆగ్రహంతో దూసుకెళ్లేందుకు యత్నించగా, బీజేపీ సభ్యుడు బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్ అడ్డుకున్నారు. కాంగ్రెస్ సభ్యుడు హిబీ ఈడెన్ కూడా రంగంలోకి దిగారు. అయితే ఇరుపార్టీల సభ్యులు వారిని వారించారు. గందరగోళం మధ్యే మంత్రి హర్షవర్ధన్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. 'ఇటీవల రాహుల్ మాట్లాడుతూ.. మరో ఆర్నెల్లలో దేశ యువత ప్రధాని వీపుపై కర్రలతో కొట్టి దేశం నుంచి తరిమేస్తారు అని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ తండ్రి రాజీవ్‌గాంధీ కూడా ప్రధానిగా పనిచేశారు. ఆయనను ఎవరూ ఎప్పుడూ ఇలా లక్ష్యంగా చేసుకోలేదు. సభ మొత్తం రాహుల్ వ్యాఖ్యలను ఖండించాలి' అని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో సభ రెండుసార్లు వాయిదా పడింది. తర్వాత 2 గంటలకు ప్రారంభం కాగా, కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ.. మంత్రిపై కాంగ్రెస్ సభ్యులు దాడికి యత్నించడాన్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. మరోవైపు కాంగ్రెస్ సభ్యులు నిరసనకు దిగడంతో సభ మరుసటి రోజుకు వాయిదాపడింది. కాగా, ప్రతిపక్షాలు ఎన్పీఆర్‌పై 'అబద్ధాలు' వ్యాప్తిచేస్తున్నాయని ప్రధాని మోదీ గురువారం రాజ్యసభలో ఆరోపించిన సంగతి తెలిసిందే. అయితే ఆయన వాడిన 'అబద్ధాలు' పదం పార్లమెంటరీ సంప్రదాయాలకు విరుద్ధంగా ఉన్నందున రికార్డుల నుంచి తొలిగించినట్లు రాజ్యసభ అధికారులు శుక్రవారం తెలిపారు.

ప్రధానిలా ప్రవర్తించని మోదీ

కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ మరోసారి ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగం సందర్భంగా మోదీ తనను 'ట్యూబ్‌లైట్'తో పోల్చడంపై స్పందిస్తూ.. ఆయన ప్రధాన మంత్రిలా వ్యవహరించడంలేదని అన్నారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించకుండా తనను అడ్డుకొనేందుకే లోక్‌సభలో గొడవలు సృష్టిస్తున్నారని ఆరోపించారు. పార్లమెంట్ బయట మాట్లాడిన విషయాన్ని కేంద్ర మంత్రి ప్రశ్నోత్తరాల సమయంలో లేవనెత్తడంపై స్పీకర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అనంతరం ఆధిర్ రంజన్ చౌదరితో కలిసి స్పీకర్ ఓంబిర్లాను రాహుల్ కలిశారు.

అమ్మకు చపాతీలో లేఖలు పెట్టి పంపా

మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ఆవేదన

న్యూఢిల్లీ: జమ్ముకశ్మీర్ ప్రజలు తమ ప్రాథమిక హక్కులను కోల్పోతున్నారని, ఆర్థికంగా, మానసికంగా చాలా కష్టాలు ఎదుర్కొంటున్నారని ఆ రాష్ట్ర మాజీ సీఎం, పీడీపీ నాయకురాలు మెహబూబా ముఫ్తీ కుమార్తె ఇల్తిజా ముఫ్తీ ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 370 రద్దు నేపథ్యంలో తన తల్లిని గతేడాది ఆగస్టు నుంచి గృహ నిర్బంధంలో ఉంచడంతో వ్యక్తిగతంగా తాను అనుభవిస్తున్న బాధ ఎవరికీ చెప్పుకోలేనిదంటూ గురువారం ట్వీట్ చేశారు. తన తల్లితో రహస్యంగా సంప్రదింపులు జరిపిన తీరును అందులో పేర్కొన్నారు. 'నిర్బంధంలో ఉన్న నా తల్లి నుంచి సందేశం అందే వరకు నేను చాలా ఆందోళన చెందా. ఆమె పంపిన భోజనం బాక్స్‌లో ఒక చిన్న కాగితం కనిపించింది. అందులో ఇలా ఉన్నది. నేను నా అభిప్రాయాలను సామాజిక మాధ్యమాల ద్వారా వెల్లడించలేను. నేను నిన్ను ప్రేమిస్తున్నా' అని తల్లి తననుద్దేశించి రాసినట్లు ఇల్తిజా చెప్పారు. 'తిరిగి సమాధానం ఎలా పంపాలి అన్న సందిగ్ధంలో పడ్డాను. మా అమ్మమ్మ ఒక ఉపాయం చెప్పింది. దీంతో చపాతీ లోపల నేను రాసిన లేఖను పెట్టి పంపాను' అని ట్విట్టర్‌లో పేర్కొన్నారు.

ఎల్లలు లేని కరోనా

31 వేలు దాటిన బాధితుల సంఖ్య

లీ వెన్‌లియాంగ్ మృతిపై విచారణకు చైనా నిర్ణయం

ఆ దేశంలో 637కు చేరిన 'కరోనా' మృతులు

వైరస్‌పై ప్రజాయుద్ధం చేస్తున్నామన్న జిన్‌పింగ్



బీజింగ్: కరోనా వైరస్ ప్రపంచ దేశాలను వణికిస్తున్నది. శుక్రవారం నాటికి 31,529 మంది వైరస్ బారినపడ్డారు. ఒక్క చైనాలోనే 31 వేల మందికిపైగా వైరస్ సోకింది. ఆ దేశంలో కరోనాతో మృతిచెందినవారి సంఖ్య గురువారం నాటికి 637కు చేరుకున్నది. కరోన

సేంద్రియ ఎరువుగా పత్తి మొదళ్లు

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ వర్సిటీ శాస్త్రవేత్తలు

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: పత్తి తీసిన తర్వాత పత్తి మొదళ్లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా భూమికి సేంద్రియ కర్బనంతో పాటు ఇతరత్రాలు అందేలా చేయవచ్చని తెలంగాణ రాష్ట్ర ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు గుర్తించారు. ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించి పత్తి మొదళ్లను వాడుకొనేలా చేయడంపై శాస్త్రవేత్తలు దృష్టిసారించారు. పత్తి తొలగించిన తర్వాత మిగిలిపోయిన మొదళ్లను అలాగే పొలంలో వదిలేయడంగానీ, కాలబెట్టడంగానీ చేస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో వంటచెరుకుగా ఉపయోగిస్తున్నారు. కాలబెట్టడం వల్ల వాతావరణ కాలుష్యం పెరుగడం, సేంద్రియ కర్బనం కోల్పోవడం వంటివి జరుగుతున్నాయి. పత్తి మొదళ్లలో దాదాపు 20-30 శాతం గులాబీరంగు కాయ తొలుచు పురుగు అవశేషాలు, గుడ్లు, పురుగు వివిధ దశల రూపంలో మిగిలిపోతున్నట్టు శాస్త్రవేత్తలు గుర్తించారు. వీటిని ఇలాగే వదిలేయడం వల్ల పత్తి పంటలో పురుగు ఉధృతి మరింత పెరిగే అవకాశం ఉన్నదని వారు హెచ్చరిస్తున్నారు. మొదళ్లను సద్వినియోగం చేసుకోవడం ద్వారా భూమికి సేంద్రియ కర్బనం అందడంతోపాటు భాస్వరం, పొటాష్ వంటి ఎరువులు చేరుతాయని పేర్కొంటున్నారు. పత్తి మొదళ్లను రోటావేటర్ సాయంతో కలియదున్నడం ద్వారా ఎకరాకు దాదాపు 10 కిలోల నత్రజని, 9 కిలోల భాస్వరం, 27 కిలోల పొటాష్ భూమికి చేరుతాయని చెప్తున్నారు. పత్తి మొదళ్లను కలియదున్నిన తర్వాత నీరు పెట్టే అవకాశమున్నచోట ఆరుతడి పంటలైన మక్కజొన్న, పెసర, నువ్వులు వంటివి వేసుకోవడం ద్వారా మరింత ఆదాయం పొందవచ్చని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు.

పత్తి కట్టెతో వర్మి కంపోస్టు

పత్తి కట్టెతో వర్మి కంపోస్టు కూడా తయారుచేసుకొచ్చని వ్యవసాయ వర్సిటీ శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. పత్తి కట్టెను చిన్నచిన్న ముక్కలుగా నరికి కంపోస్టు గుంతల్లో అడుగు మందం పరిచి దానిపై పేడ నీళ్లు పోయాలని, ఇవి కుళ్లిపోయిన తర్వాత వానపాములను వదిలితే 3- 4 వారాల్లో వర్మి కంపోస్టు తయారవుతుందని శాస్త్రవేత్తలు చెప్తున్నారు. దీనిని కూరగాయల మడుల్లోగానీ, మరీ ఎక్కువగా ఉన్నట్లయితే ఇతరులకు అమ్మడంగానీ చేయవచ్చని వారంటున్నారు.

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అభ్యర్థులకు ఈవెంట్స్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ అభ్యర్థులకు ఈ నెల 15 నుంచి 18 వరకు ఆయా జిల్లాకేంద్రాల్లో దేహదారుఢ్య పరీక్షలు, ఈవెంట్స్ నిర్వహించనున్నట్టు టీఎస్‌పీఎస్సీ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపింది. ఉదయం 6 నుంచి 10 గంటలకు వరకు పరీక్షలు నిర్వహిస్తామని.. అభ్యర్థులందరూ ఉదయం 5:15 గంటలలోపే ప్రాంగణానికి చేరుకోవాలని సూచించింది. హాల్‌టిక్కెట్లు, ఐడెంటిటీ ప్రూఫ్‌ను వెంట తీసుకురావాలని కోరింది. అభ్యర్థులు తప్పనిసరిగా కాటన్ దుస్తులు, షూ, క్యాప్ ధరించాలని సూచించింది. పూర్తివివరాలకు టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌ను చూడాలని కోరింది.

హెల్త్ అసిస్టెంట్ల జాబితా విడుదల

పురపాలక, పట్టణాభివృద్ధిశాఖలో హెల్త్ అసిస్టెంట్ ఉద్యోగాల్లో భర్తీ అయిన వారి జాబితాను టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. మొత్తం 50 పోస్టులకుగాను 32 మంది ఉద్యోగాల్లో చేరగా.. మిగిలిన 18 మంది పోస్టులను వదులుకున్నారని తెలిపింది.

ఇండస్ట్రియల్ ఇంజినీర్ ఎగ్జిక్యూటివ్ కోర్సుకు

దరఖాస్తుల ఆహ్వానం

- ఏటీడీసీ ప్రాంతీయ డైరెక్టర్ రవికిశోర్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ: ఇండస్ట్రియల్ ఇంజినీర్ ఎగ్జిక్యూటివ్ కోర్సు శిక్షణలో భాగంగా ఐదో బ్యాచ్ ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు హైదరాబాద్‌లోని అపెరల్ ట్రైనింగ్ అండ్ డిజైన్ సెంటర్ (ఏటీడీసీ) ప్రాంతీయ డైరెక్టర్ రవికిశోర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తిచేసి 18-35 ఏండ్ల వయస్సున్న గ్రామీణ ప్రాంతాలకు చెందినవారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. దారిద్ర్యరేఖకు దిగువ ఉన్న ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అభ్యర్థులకు ప్రాధాన్యముంటుందని చెప్పారు. ఈ కోర్సు పూర్తిచేసినవారికి తయారీ పరిశ్రమలో ఉద్యోగాలు లభిస్తాయని తెలిపారు. కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వశాఖ సాయంతో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్యయోజనలో భాగంగా ఈ శిక్షణ ఇస్తున్నట్టు చెప్పారు. పూర్తి వివరాలకు హైదరాబాద్ హైటెక్‌సిటీలోని అపెరల్ ట్రైనింగ్ అండ్ డిజైన్ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ విభాగము
ఫారం-VI
(ప్రాథమిక నోటిఫికేషన్)

(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే చట్టం 2013) (కేంద్ర చట్టం-30/2013) యొక్క సెక్షన్ 11(1) మరియు రాష్ట్ర రూల్ 19 (1) అనుసరించి)

కలెక్టర్ ఫైల్ నం. C2/1551/2019 తేది. 05-01-2020

ఈ దిగువ నిర్దిష్టపరచిన మంచిర్యాల జిల్లా కాకీపేట్ మండలం దుబ్బగూడెం H/o కాకీపేట్ గ్రామము విస్తీర్ణం ఎకరములు 8-20 గుంటలు.

భూమి ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా కల్యాణి ఖని ఓపెన్ కాస్ట్ ప్రాజెక్టు నిమిత్తం దిగువ చూపిన గృహములు మరియు గృహముల చుట్టూగల భూములు అవసరమైయున్నదని భావించినందున భూసేకరణ, 2013లోని సెక్షన్ 11(1) పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం అనుసరించి భూసేకరణ నిమిత్తము ప్రకటన జారీ చేయనైనది.

భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సవరణ కొరకు ఉద్దేశించి జారీ చేసిన అర్జెన్సీ నెం.4/2015, తేదీ: 03.04.2015 సెక్షన్ 10ఎ (1) (ఇ) చట్టమున అనుసరించి సెక్షన్ 3 (ఇ) అఫ్ యల్.ఎ. అర్డినెన్స్ యాక్ట్ 2013 రీడ్ విత్ రూల్ 2(1) (సి) అఫ్ టి.యస్.ఆర్.ఎఫ్.సి.టి.లోని యల్ ఏ అర్డినెన్స్ రూల్స్ 2014 ద్వారా సంక్రమించిన అధికారములతో చాప్టర్ 2 లోని సామాజిక ప్రభావము అధ్యాయన నివేదిక మరియు చాప్టర్ 3 ప్రకారము ఆహార భద్రత పరిరక్షణ మినహాయింపు ఇచ్చి అనుబంధంలో పేర్కొనిన గృహములు మరియు భూములకై భూసేకరణ ప్రకటన జారీచేయనైనది.

షెడ్యూల్

గ్రామము: దుబ్బగూడెం మండలం కాకీపేట్ మండలము: కాకీపేట్ జిల్లా: మంచిర్యాల

క్రమ సంఖ్య	సర్వే నెం. (as per pahani)	As per SES Sl. No of House	House Number as per GLP	Type of structure	ఇండి మొత్తం కట్టడ విస్తీర్ణం Sq.yards	ఇండి మొత్తం ఖాళీ స్థలం Sq.yards	మొత్తం విస్తీర్ణం Sq.yards	పట్టాదారుని పేరు	ఇంటి యజమాని పేరు మరియు తండ్రి పేరు	చెట్ల రకం/సంఖ్య, మరియు కక్షుతనం
1	2	3	4	5	6	7	8	9	10	11
1	144	1	5-1	ఏసి షీట్	65	235	300	మహమ్మద్ వజీరుద్దీన్ వ/ం బద్రూద్దీన్	జాతి రాజ్ కుమార్ వ/ం రాజు	వేప-10, సుబాబుల్-10
2	144	2	5-55	ఏసి షీట్	22	0	22		దుర్గం తార వ/ం శ్రీనివాస్	లేవు
3	144	3	5-7/2	ఏసి షీట్	20	415	435		కల్లూరి వెంకట స్వామి వ/ం రాజం	లేవు
4	144	3/1	5-7/2	ఏసి షీట్	16	0	16		అల్లూరి దుర్గయ్య వ/ం పోచం	వేప-2, టేకు-1
5	144	3/2	5-14	ఏసి షీట్	16	0	16		దుర్గం లింగయ్య వ/ం లస్మయ్య	లేవు
6	144	4	5-9	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	51	341	392		రాంటెంక్ బాణయ్య వ/ం రామయ్య	లేవు
7	144	5	5-4	ఏసి షీట్	83	371	454		రాంటెంక్ రవి (సుమన్) వ/ం పాపయ్య	లేవు
8	144	6	5-11	ఏసి షీట్	108	565	673		బెంబడి లొంకయ్య వ/ం మల్లయ్య	లేవు
9	144	7	5-12	ఏసి షీట్	43	0	43		బెంబడి లక్ష్మి వ/ం దుర్గయ్య	లేవు
10	144	7/1	5-12/1	ఏసి షీట్	86	366	452		బెంబడి రమేశ్ వ/ం దుర్గయ్య	లేవు
11	144	8	5-13	ఏసి షీట్	55	327	382		బెంబడి మారయ్య వ/ం రాజయ్య	టేకు-10, సీతాఫల్-5, నిమ్మ-1, వేప-1, ఉసిరి-1
12	144	9	5-13/1	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	75	0	75		బెంబడి రాజేందర్ వ/ం మారయ్య	బావి
13	144	10	5-14	ఏసి షీట్	106	163	269		రాపలెంక్ పాపయ్య వ/ం రాపులు	టేకు-1, వేప-1
14	144	11		ఏసి షీట్	29	271	300		దుర్గం భీమయ్య వ/ం పాపయ్య	వేప-2
15	144	11/1		ఏసి షీట్	24	0	24		దుర్గం యశోద D/o భీమయ్య	లేవు
16	144	12	5-16/1	ఏసి షీట్	40	67	107		దుర్గం అర్జయ్య వ/ం పాపయ్య	జామ-1, మామిడి-1, రేగు-1, వేప-1
17	144	13	5-16	ఏసి షీట్	60	136	196		దుర్గం జగదీష్ వ/ం పాపయ్య	చింత-1, వేప-1, సీతాఫల్-1, రేగు-1
18	144	14		ఏసి షీట్	57	12	69		బత్తుల లింగయ్య వ/ం	లేవు
19	144	15	5-18	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	58	458	516		బోటువల్లి వెంకటస్వామి వ/ం లింగయ్య	బావి, చింత-1 రేగు-1
20	144	16	5-157/4	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	68	184	252		పగిడి అమృత, W/o పాపయ్యలు	లేవు
21	144	17	0	ఏసి షీట్	16	0	16		పగిడి రమేశ్ వ/ం పాపయ్యలు	లేవు
22	144	18	5-19	ఏసి షీట్	40	38	78		లోయిని సంతోష్ వ/ం మల్లయ్య	సీతాఫల్-5, సుబాబుల్-2
23	144	18/1	5-20	ఏసి షీట్	23	103	126		లోయిని సతీశ్ వ/ం మల్లయ్య	సీతాఫల్-5
24	144	19	5-15	ఏసి షీట్	73	162	235		దుర్గం మూర్తి వ/ం భీమయ్య	జామ-1, సీతాఫల్-3
25	144	20	5-23	ఏసి షీట్	152	259	411		కోడూరి సుభద్ర W/o నారాయణ కోడూరి మునేందర్ వ/ం నారాయణ కోడూరి మహేందర్ వ/ం నారాయణ	బావి, చింత చెట్లు-1, సుబాబుల్-1
26	144	21	5-24	ఏసి షీట్	70	0	70		పల్లూరి అంబలయ్య వ/ం కొమురయ్య	చింత చెట్లు-1, సీతాఫల్-1, వేప-1
27	144	21/1		ఏసి షీట్	22	0	22		గోనెల శ్రీలత వ/ం శ్రీనివాస్	లేవు
28	144	22	5-26	ఏసి షీట్	64	0	64		మంద నారయ్య వ/ం మల్లయ్య	లేవు
29	144	23		ఏసి షీట్	50	0	50		యెనగంటి మల్కయ్యయ్య వ/ం రాజమల్లు	లేవు
30	144	24	5-29	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	67	0	67		ఒరమ్ అనమార్య వ/ం రాజనర్సు	లేవు
31	144	24/1	5-29	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	67	0	67		ఒరమ్ కిరణ్ వ/ం రాజనర్సు	అల్లనేరడి-1 జామ-2
32	144	24/2	5-29	జీఐ షీట్	67	0	67		ఒరమ్ కల్యాణ్ వ/ం రాజనర్సు	లేవు
33	144	25	5-34	ఏసి షీట్	69	180	249		మహమ్మద్ అంకుశ్ వ/ం రాజ్ మహమ్మద్	లేవు
34	144	26		పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	18	0	18		మహమ్మద్ సహెరా వ/ం బాబా	టేకు-1, వేప-1
35	144	27	5-28	ఏసి షీట్	68	63	131		అనుకర్ మధు వ/ం రాజయ్య	వేప-1
36	144	28	5-28	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	33	0	33		అనుకర్ సతీశ్ వ/ం	సీతాఫల్-2, వేప-1
37	144	29		ఏసి షీట్	26	27	53		మాదకుర్తి సరోజ W/o రాజమల్లు	అల్లనేరుడు-1
38	144	30		జీఐ షీట్	20	77	97		బూర రవీందర్ వ/ం కొమురయ్య	లేవు
39	144	31	5-34/1	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	52	203	255		దూట లక్ష్మి W/o దుర్గయ్య	జామ-1 పామొగ్రంటి-1
40	144	32	5-35	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	92	233	325		దూట అంకుళ్ళు వ/ం మల్లయ్య	పామొగ్రంటి-1, మామిడి-1
41	144	33	5-35/2	ఏసి షీట్	29	0	29		దూట మనేశ్ వ/ం అంకుల్లు	టేకు-5
42	144	34	5-35/2	ఏసి షీట్	37	0	37		దూట శ్రీనివాస్ వ/ం అంకుల్లు	నిమ్మ-1, జామ-1
43	144	35	5-36	ఏసి షీట్	46	234	280		తాళ్ళ పెల్లి లక్ష్మి W/o సాంబయ్య	సీతాఫల్-3
44	144	36	5-36	జీఐ షీట్	36	102	138		రాంటెంక్ రజక W/o శ్రీనివాస్	లేవు
45	144	37	5-139	ఏసి షీట్	65	96	161		రాంటెంక్ స్వరూప W/o లింగమూర్తి	మామిడి-1, టేకు-5, జామ-1, సీతాఫల్-1, అల్లనేరుడు-1
46	144	38	5-37	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	58	72	130		బుసపేటి వెంకటనర్సు W/o సర్వయ్య	జామ-1, పామొగ్రంటి-1
47	144	39	5-38	ఏసి షీట్	58	72	130		కుప్పాల మల్లయ్య వ/ం రామయ్య	జామ-1, సీతాఫల్-3, జామ-1
48	144	40	5-39	ఏసి షీట్	58	72	130		మామిడి హన్మయ్య వ/ం రాజనర్సు	మామిడి-1, వేప-1
49	144	41	5-40	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	58	101	159		పులి లింగయ్య వ/ం రాజయ్య	మామిడి-2, సీతాఫల్-1, జామ-1, బావి
50	144	42	5-49	ఏసి షీట్	86	40	126		పల్లూరి సారంగం వ/ం బస్వాయ్య	జామ-1, మామిడి-1
51	144	43	5-41/1	ఏసి షీట్	100	0	100		సప్ప యిల్లయ్య వ/ం పోచమ్	వేప-1, మామిడి-1, జామ-1
52	144	44	5-44	ఏసి షీట్	59	65	124		పెద్దల ముత్తయ్య వ/ం బత్కయ్య	సీతాఫల్-1, జామ-1
53	144	45	5-45	ఏసి షీట్	100	36	136		పయ్యల్ సిల్ వ/ం గపూర్	సీతాఫల్-3, జామ-2
54	144	46	5-46	ఏసి షీట్	62	62	124		జాల ప్రభాకర్ రెడ్డి వ/ం రాజ్ రెడ్డి	వేప-1, జామ-2, మామిడి-1
55	144	47	5-47	ఏసి షీట్	67	57	124		ఎనగంటి మల్కయ్యయ్య వ/ం రామమల్లు	లేవు
56	144	47/1	5-43	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	67	57	124		జాట్ల హనుమయ్య వ/ం రాజారాం	జామ-1
57	144	48		ఏసి షీట్	44	393	437		కోడూరి తిరుమల W/o మునిందర్ కోడూరి సుభద్ర W/o నారాయణ	లేవు
58	144	49	5-47/3	స్లాబ్	32	20	52		కందికట్ల బాలు మహేందర్ వ/ం మల్లేష్	లేవు
59	144	49/1		స్లాబ్	32	20	52		కందికట్ల రామ్ ప్రకాష్ వ/ం మల్లేష్	లేవు
60	144	49/2	5-47/2	స్లాబ్	32	20	52		కందికట్ల హరికృష్ణ వ/ం మల్లేష్	లేవు
61	144	49/3		జీఐ షీట్	30	54	84		కందికట్ల సరూపా W/o మల్లేష్	బొరవెల్
62	144	49/4		జీఐ షీట్	30	54	84		అకేపు శ్రీలక్ష్మి W/o శ్రీకాంత్	లేవు
63	144	50	5-48	ఏసి షీట్	40	34	74		పర్సాల తిరుపతి వ/ం చంద్రయ్య	లేవు
64	144	51	5-48	ఏసి షీట్	73	90	163		సిద్దగాని చంద్రమౌళి వ/ం పాయిలు	మామిడి-1, పామొగ్రంటి-1, మునిగా-1, సీతాఫల్-5
65	144	51/1	5-48/1	ఏసి షీట్	23	57	80		సిద్దగాని త్రావణి వ/ం చంద్రమౌళి	లేవు
66	144	52	5-48	ఏసి షీట్	75	259	334	మహమ్మద్ వజీరుద్దీన్ వ/ం బద్రూద్దీన్	జాతి మల్లయ్య వ/ం లింగయ్య	టేకు-1, జామ-1, తుక్రి-1, సీతాఫల్-1, వేప-1, అల్లనేరుడు-1
67	144	52/1	5-48/2	ఏసి షీట్	41	101	142		జాతి తిరుపతి వ/ం మల్లయ్య	టేకు-1, వేప-1
68	144	53	5-49	ఏసి షీట్	40	122	162		బెజ్జారి బాణయ్య వ/ం లింగయ్య	సీతాఫల్-7
69	144	53/1	5-49/1	ఏసి షీట్	40	122	162		బెజ్జారి రాజలింగు వ/ం బాణయ్య	సీతాఫల్-2, వేప-1
70	144	53/2	5-49/1	ఏసి షీట్	40	122	162		బెజ్జారి శ్రీనివాస్ వ/ం బాణయ్య	టేకు-1, సీతాఫల్-3
71	144	53/3	5-49/1	ఏసి షీట్	40	122	162		బెజ్జారి రవికుమార్ వ/ం బాణయ్య	జామ-2, మామిడి-4
72	144	54		స్లాబ్	47	233	280		బొగ్గ రాజేశ్వరి W/o పోచమ్	టేకు-11, వేప-1, జామ-2
73	144	55	5-51	ఏసి షీట్	60	66	126		బొగ్గ అశాల్లు వ/ం గట్టయ్య	జామ-2, వేప-1
74	144	55/1	5-51/2	ఏసి షీట్	60	0	60		బొగ్గ సత్యనారాయణ వ/ం అశాల్లు	బావి, టేకు-2, జామ-1
75	144	56	5-52	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	52	150	202		బొగ్గ నారాయణ వ/ం గట్టయ్య	లేవు
76	144	57	5-51/3	ఏసి షీట్	62	90	152	మహమ్మద్ వజీరుద్దీన్ వ/ం బద్రూద్దీన్	బొగ్గ శ్రీనివాస్ వ/ం అశాల్లు	ఉసిరి-1
77	144	58	5-51/3	ఏసి షీట్	103	332	435		బొగ్గ రామకృష్ణ వ/ం అశాల్లు	జామ-1, అల్లనేరుడు-1, ఉసిరి-1
78	144	59	5-51/3	ఏసి షీట్	57	0	57		బొగ్గ గోపి కృష్ణ వ/ం అశాల్లు	లేవు
79	144	60		ఏసి షీట్	22	0	22		దిల్కు రమేశ్ వ/ం పోచమ్	లేవు
80	144	61	5-52	ఏసి షీట్	50	220	270		పులి రాందేవర్ వ/ం సర్వయ్య	మామిడి-2, జామ-2, సీతాఫల్-2, నిమ్మ-2
81	144	62	5-53	ఏసి షీట్	70	30	100		ఎడుమరి సర్వయ్య వ/ం సర్వయ్య	సీతాఫల్-2
82	144	63	5-43	ఏసి షీట్	44	142	186		మెడ మల్లేశ్ వ/ం చంద్రయ్య	లేవు
83	144	64	5-57	ఏసి షీట్	47	80	127		సమ్మరి సత్యయ్య వ/ం శంకరయ్య	సీతాఫల్-1, నిమ్మ-1, వేప-1, అల్లనేరుడు-2
84	144	65	5-56	ఏసి షీట్	24	94	118		కొండపల్లి వెంకటేష్ వ/ం శిల్పయ్య	లేవు
85	144	66	5-56	ఏసి షీట్	24	265	289		షేక్ గౌసు వ/ం పాపామియా	వేప-1, చింత-2, అల్లనేరుడు-1, సుబాబుల్-3
86	144	67	5-58	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	128	43	171		పల్లూరి సమ్మయ్య వ/ం కొమురయ్య	లేవు
87	144	68	5-34	ఏసి షీట్	30	53	83		గోనెల వెంకటమ్మ W/o రాజం	జామ-1, సీతాఫల్-1
88	144	68/1	5-34/1	ఏసి షీట్	30	53	83	మహమ్మద్ వజీరుద్దీన్ వ/ం బద్రూద్దీన్	గోనెల సంతోష్ వ/ం రాజం	లేవు
89	144	69	5-56	ఏసి షీట్	22	99	121		బత్తుల లక్ష్మి W/o ఉపేందర్	లేవు
90	144	70	5-56/1	ఏసి షీట్	22	95	117		ఉప్పులేటి శ్రీనివాస్ వ/ం మల్లయ్య	లేవు
91	144	71	5-56	జీఐ షీట్	26	112	138		దాసరి నాగరాజు వ/ం మల్లయ్య	మామిడి-1, సీతాఫల్-2, నిమ్మ-1
92	144	72	5-117	జీఐ షీట్	20	104	124		పొదండి లింగయ్య వ/ం రాయమల్లు	రేగు-1, వేప-1
93	144	73	5-60	ఏసి షీట్	26	80	106		దాసరి బాయమ్మ W/o బాణయ్య	సీతాఫల్-1, మామిడి-1
94	144	74	5-61/1	ఏసి షీట్	27	69	96		దాసరి వెంకటస్వామి వ/ం బాణయ్య	టేకు-1
95	144	75	5-61/1	ఏసి షీట్	115	109	224		దాసరి దేవమ్మ W/o పోచమ	మామిడి-2, జామ-1, సీతాఫల్-2, అల్లనేరుడు-1, సుబాబుల్-2
96	144	76	5-63	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	60	58	118		మారం రాజమల్లు వ/ం బత్తివిశ్వనందం	సీతాఫల్-3, మామిడి-1, జామ-1, జామ-2, ఉసిరి-1
97	144	76/1	5-63	ఏసి షీట్	60	58	118		మారం సంతోష్ కుమార్ వ/ం రాయమల్లు	లేవు
98	144	77	5-63/1	ఏసి షీట్	22	0	22		మారం సందీప్ కుమార్ వ/ం రాయమల్లు	వేప-1, సుబాబుల్-2, అల్లనేరుడు-1, బావి
99	144	78	5-61	ఏసి షీట్	34	178	212		మారం రాజ్ కుమార్ వ/ం బత్తివిశ్వనందం	లేవు
100	144	78/1	5-61	ఏసి షీట్	34	178	212		మారం చంద్రశేఖర్ వ/ం బత్తివిశ్వనందం	లేవు
101	144	79	5-59	ఏసి షీట్	43	121	164		దుర్గం లింగమ్మ W/o రాజం	టేకు-5, సుబాబుల్-1, జామ-2
102	144	80	5-61/2	ఏసి షీట్	67	349	416		అల్లెం సూర్యనారాయణ వ/ం అర్జున్	మామిడి-3, జామ-2, నిమ్మ-2, ముసుగి-1, ఇప్పా-1, సీతాఫల్-4, సుబాబుల్-10
103	144	81	5-61	ఏసి షీట్	60	269	329		సింగరావు రుక్మిణి వ/ం మల్లయ్య	బావి, ఉసిరి-2, టేకు-10, మామిడి-2, రెరి-1
104	144	82	5-62/3	ఏసి షీట్	30	160	190		ఉప్పు మహేశ్ వ/ం పొరయ్య	టేకు-35, వేప-2
105	144	83	5-90	ఏసి షీట్	20	30	50		బుక్క సావిత్ర W/o శ్రీనివాస్	లేవు
106	144	84	5-30	ఏసి షీట్	20	0	20		కొయ్యడి కొమురయ్య వ/ం ఎల్లయ్య	లేవు
107	144	85		ఏసి షీట్	20	0	20		పెగర రమేశ్ వ/ం వెంకటనర్సయ్య	లేవు
108	144	86		ఏసి షీట్	63	521	584		గోమసా లింగయ్య వ/ం బక్కయ్య	నిమ్మ-1, వేప-2, సీతాఫల్-6, కొబ్బరి-1, అల్లనేరుడు-5, చింత-1, జామ-3
109	144	86/1		ఏసి షీట్	63	0	63		గోమసా అశోక్ కుమార్ వ/ం బక్కయ్య	బావి
110	144	87	5-63	ఏసి షీట్	40	923	963		ఊట్ల విజయలక్ష్మి W/o లింగమూర్తి	లేవు
111	144	87/1	5-63	ఏసి షీట్	30	0	30		ఊట్ల సురేశ్ కుమార్ W/o లింగమూర్తి	దానిమ్మ-2, మామిడి-7, అల్లనేరుడు-2, సీతాఫల్-6, సుబాబుల్-6, జామ-7
112	144	87/2	5-63/1	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	10	0	10		మోటుపతి కరుణశ్రీ W/o శ్రీధర్	చింత-2
113	144	87/3		ఏసి షీట్	29	59	88		కారుకూరి రమేశ్ వ/ం మొండయ్య	లేవు
114	144	87/4		ఏసి షీట్	50	192	242		దొరెట్టి బుర్రమ్మ W/o భీమయ్య	చింత-2, నిమ్మ-1
115	144	88	5-84	పార్టిషన్ వాల్స్ తో కూడిన సిమెంట్ రేకుల షెడ్	48	73	121		బెంబడి మల్లేశ్వరి W/o లింగయ్య	లేవు
116	144	88/1		ఏసి షీట్	23	98	121		పులి శంకరమ్మ W/o సర్వయ్య	లేవు
117	144	89	5-84	ఏసి షీట్	36	85	121		దుర్గం సర్వమ్మ W/o సర్వయ్య	లేవు
118	144	93	5-57	జీఐ షీట్	93	207	300		బత్తుల సర్వయ్య వ/ం వెంకటి	లేవు
119	144	94		ఏసి షీట్	61	124	185		తంగళ్

యాదాద్రి పాతగుట్ట లక్ష్మీనరసింహ స్వామి వారి తిరుకల్యాణోత్సవాన్ని శుక్రవారం రాత్రి వైభవంగా నిర్వహించారు. అంతకుముందు స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి గజవాహనంపై ఆలయ తిరువీధుల్లో ఊరేగించారు. పండితుల వేదమంత్రాలు, భక్తజనం జేజేల మధ్య కల్యాణ వేడుక అర్ధరాత్రి వరకు సాగింది. ఆలయ ప్రధానార్చకులు కారంపూడి నర్సింహాచార్యులు, నల్లందీగల్ లక్ష్మీనరసింహాచార్యులు, ఉప ప్రధానార్చకులు కాండూరి వెంకటాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకను వీక్షించడానికి భక్తులు భారీగా తరలివచ్చారు. - యాదాద్రి భువనగిరి జిల్లాప్రతినిధి, నమస్తేతెలంగాణ

వనపర్తి జిల్లా ఖిల్లాఘణపురం మండలంలోని గట్టుకాడిపల్లిలో శుక్రవారం శ్రీలక్ష్మీ అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. కల్యాణోత్సవానికి వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కుటుంబసమేతంగా హాజరై స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించారు. - ఖిల్లాఘణపురం

జనమే జనం

మినీ మేడారం జాతరలకు పోటెత్తిన భక్తులు
కిక్కిరిసిన గద్దెల ప్రాంగణాలు
తల్లుల సేవలో తరించిన భక్తజనం

నమస్తేతెలంగాణ నెట్‌వర్క్: గిరిజనుల ఆరాధ్యదైవాలు సమ్మక్క-సారలమ్మల సేవలో భక్తులు తరిస్తున్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో రెండేండ్లకోసారి వనదేవతల మహాజాతర వైభవంగా జరుగుతుంది. దాంతో పాటు జిల్లాల్లోనూ మినీ జాతరలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తున్నది. సమ్మక్క-సారలమ్మల దర్శనానికి తరలివస్తున్న భక్తులతో మినీమేడారం జాతరలు పోటెత్తుతున్నాయి. మేడారం వెళ్లలేని భక్తులు తమ గ్రామాలకు సమీపంలో నిర్వహిస్తున్న జాతరలకు వెళ్లి తల్లులకు మొక్కులు చెల్లించుకొంటున్నారు. నిలువెత్తు బంగారం(బెల్లం)తో వచ్చిన భక్తజనంతో గద్దెల ప్రాంగణాలు కిక్కిరిసిపోయాయి.

✦ వరంగల్ అర్బన్ జిల్లా కమలాపూర్ మండలంలోని కమలాపూర్, కన్నూరు, మాధన్నపేట, మర్రిపెల్లిగూడెం జాతర్లలో అమ్మవార్లను వైద్యారోగ్యశాఖ మంత్రి ఈటల రాజేందర్ దర్శించుకున్నారు. కాజీపేట మండలం అమ్మవారిపేట జాతరకు నాలుగు లక్షల మంది భక్తులు రాగా.. వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. వేలేరు మండలంలోని పీచర, ఎర్రబెల్లిలో నిర్వహిస్తున్న జాతర్లకు స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య హాజరయ్యారు. భీమదేవరపల్లి మండలం ముల్కనూరు, ఎల్కతుర్తి మండలం దామెరలో జరిగిన జాతరలో హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, జెడ్పీచైర్మన్ సుధీర్‌కుమార్ మొక్కులు చెల్లించుకొన్నారు. వరంగల్ రూరల్ జిల్లా ఆత్మకూరు మండలంలోని సమ్మక్క-సారలమ్మ దేవతలను శుక్రవారం వరకు లక్షల మంది దర్శించుకున్నారు. కలెక్టర్ హరిత తల్లులను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కరీంనగర్ జిల్లా రేకుర్తి, కేశవపట్నం, హుజూరాబాద్ రంగనాయకులగుట్ట, వీణవంక, పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని, గోలివాడ, నీరుకుల్ల, కొలనూరు జాతరలకు భక్తులు పోటెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం తోగ్గూడెం, ఇల్లెందు మండలంలోని బొజ్జాయిగూడెం, సంధ్యానగర్, లక్ష్మీదేవిపల్లి మండలం గడ్డిగుట్ట, లోతువాగు, సుజాతనగర్ మండలంలోని గరీబ్‌పేట, చుంచుపల్లి మండలంలోని గౌతంపూర్, రామవరంలోని 2 ఇంక్లైన్, కొత్తగూడెంలోని రాజీవ్‌పార్కు ప్రాంతాల్లో జనజాతరను తలపించాయి. తోగ్గూడెం జాతరకు జిల్లావాసులతోపాటు ఛత్తీస్‌గఢ్, ఏపీ నుంచి 2 లక్షల మంది వచ్చారు. జనగామ జిల్లా చిలుపూర్ మండలం లింగంపల్లి, ఫత్తేపూర్-గార్లగడ్డ, శ్రీపతిపల్లి, స్టేషన్‌ఘన్‌పూర్ మండలం ఇప్పగూడెం-రంగరాయిగూడెం, తాటికొండ-జిట్టగూడెం, బచ్చన్నపేట మండలంలోని మన్‌సాన్‌పల్లి, తరిగొప్పుల మండలం బొంతగట్టునాగారం-బొత్తలపర్రె శివారు ఏడు పోచమ్మల వద్ద గద్దెలపై కొలువైన వనదేవతలకు ప్రజలు మొక్కులు చెల్లించారు.

వనదేవతల సేవలో గిరిజనం

గిరిజనులు అత్యధికంగా నివసించే మహబూబాబాద్ జిల్లా గంగారం, కొత్తగూడ, బయ్యారం, గార్ల, గూడూరు మండలాల్లోని పలుచోట్ల మినీ జాతరలలో ప్రజలు సమక్క-సారలమ్మల దర్శనానికి బారులుతీరారు. గంగారం మండలం పూనుగొండ్ల నుంచే పడిగిద్దరాజును మేడారానికి తీసుకెళ్తున్న క్రమంలో ఈ ప్రాంతం ఎంతో ప్రాముఖ్యత సంతరించుకున్నది. అదేవిధంగా గూడూరు మండలం చింతలగుట్ట వట్టెవాగు అటవీ ప్రాంతంలోనూ ప్రజలు అమ్మవార్లను దర్శించుకొన్నారు. దాదాపు రెండు లక్షల మంది ఆయా జాతరలకు హాజరయ్యారు. నామాలపాడు నంది మేడారంలో 30 ఏండ్లుగా కురసం సాంబలక్ష్మి అనే మహిళా పూజారి జాతరను నిర్వహిస్తున్నారు.

కరీంనగర్ జిల్లా రేకుర్తి జాతరలో కిక్కిరిసిన భక్తజనం,
(ఇన్‌సెట్‌లో) వరంగల్ అర్బన్ జిల్లా కన్నూరులో సమ్మక్క గద్దె వద్ద కొబ్బరికాయ కొడుతున్న మంత్రి ఈటల రాజేందర్

ఉద్యమాన్ని హేళన చేసేలా మోదీ వ్యాఖ్యలు

శాసనమండలి చైర్మన్
గుత్తా సుఖేందర్‌రెడ్డి

గుత్తా సుఖేందర్‌రెడ్డి

మోదీ తెలంగాణ వ్యతిరేకి: సీపీఐ నేత చాడ

హైదరాబాద్/ మిర్యాలగూడ, నమస్తే తెలంగాణ: ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణ ప్రజలను, ఉద్యమాన్ని హేళనచేసేలా మాట్లాడటంపై శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం మిర్యాలగూడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్లమెంటులో తలుపులు మూసి తెలంగాణ బిల్లును ఆమోదించారని మోదీ వ్యాఖ్యానించడం మూడుకోట్ల మంది తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరచడమేనని, ఇది సరి కాదన్నారు. నాడు తాను ఎంపీగా తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడానని, అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ తెలంగాణ బిల్లుకు మద్దతు తెలిపిందని, బీజేపీ ప్రతిపక్ష నాయకురాలు సుష్మాస్వరాజ్.. తెలంగాణకు చిన్నమ్మను అని ప్రకటించుకున్నారని గుర్తుచేశారు. సుష్మాస్వరాజ్‌ను, నాటి బీజేపీ ఎంపీలను కించపరిచేలా మోదీ వ్యాఖ్యలు ఉన్నాయని చెప్పారు. ఇప్పటికైనా తెలంగాణ ప్రజలను గౌరవించాలని ఆయన కోరారు.

ప్రధాని మోదీ వ్యాఖ్యలపై సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి మండిపడ్డారు. మోదీ తెలంగాణకు వ్యతిరేకమని మరోసారి స్పష్టమైందని చెప్పారు. బలవంతంగా రాష్ట్రాన్ని ఇచ్చారనే రీతిలో తెలంగాణ ఉద్యమాన్ని కించపరిచేలా మోదీ వ్యాఖ్యలు ఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రత్యేక తెలంగాణపై అనేక కమిటీల ద్వారా సమగ్ర చర్చ జరగడమే కాకుండా, దాదాపు అన్ని జాతీయ పార్టీలు అంగీకరించాయని ఆయన గుర్తుచేశారు. పదేపదే తెలంగాణ ఉనికిని అవమానపరిచేలా మోదీ వ్యాఖ్యలు చేయడాన్ని సీపీఐ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు.

సూర్యాపేట దవాఖానలో సౌకర్యాలపై రోగులతో మాట్లాడుతున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సర్కారు దవాఖానల్లోనే మెరుగైన వైద్యం

విద్యుత్‌శాఖ మంత్రి జగదీశ్ రెడ్డి

సూర్యాపేట టౌన్: స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో సర్కారు వైద్యం పేదలకు మరింత చేరువైందని.. ప్రైవేటుకు మించి ప్రభుత్వ దవాఖానల్లో మెరుగైన వైద్యం అందుతున్నదని విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం సూర్యాపేటలోని జనరల్ దవాఖానను మంత్రి ఆకస్మికంగా తనిఖీచేశారు. దవాఖానలోని అన్ని వార్డులు కలియతిరిగి రోగులతో మాట్లాడారు. వైద్యులు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ విద్య, వైద్యం అంటేనే ప్రజలు ఆమడదూరంలో ఉండేవారని గుర్తుచేశారు. స్వరాష్ట్రంలో ప్రభుత్వ కృషితో ప్రభుత్వ దవాఖానల్లో సౌకర్యాలు మెరుగవ్వడంతో ప్రజలు సర్కారు దవాఖానలవైపు మొగ్గుచూపుతున్నారు. మంత్రి వెంట కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, వైద్య కళాశాల సూపరింటెండెంట్ మురళీధర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ శాంతకుమారి, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ ఉన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో మంత్రి సమక్షంలో కాంగ్రెస్, బీజేపీలకు చెందిన 200 మంది నాయకులు, కార్యకర్తలు టీఆర్ఎస్‌లో చేరారు.

కన్నోళ్లే కడతేర్చాలనుకున్నారు..

- కూతురిపై తల్లి, సోదరుడి హత్యాయత్నం
- పెండ్లి చేయాలని అడిగినందుకే ఘాతుకం

మునుగోడు: వివాహం చేయాలని అడిగిన కూతురిపై కన్నోళ్లే హత్యాయత్నం చేసిన సంఘటన నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలోని ఎల్గలగూడెం గ్రామంలో శుక్రవారం చోటుచేసుకున్నది. ఎస్సై రజనీకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్గలగూడెం గ్రామానికి చెందిన తీర్పారి కవిత(30) తనకు పెండ్లి చేయాలని తల్లిదండ్రులు లక్ష్మమ్మ, బుచ్చయ్య, అన్న గోవర్ధన్‌తో కొంతకాలంగా గొడవపడుతున్నది. కుటుంబానికి ఉన్న 12 ఎకరాల భూమిలో కనీసం రెండు ఎకరాలను తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించాలని కోరుతున్నది. పెండ్లి సంబంధం కుదిరితేనే భూమి రిజిస్ట్రేషన్ చేయిస్తామని వారు తేల్చిచెప్పారు. దీంతో నాలుగేండ్ల క్రితం తల్లిదండ్రులపై మునుగోడు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. అప్పటినుంచి రెండు ఎకరాల భూమి కోసం కవిత చట్టపరంగా పోరాడుతూ కుటుంబ సభ్యులపై ఒత్తిడి తీసుకొస్తున్నది. దీంతో ఆమెపై కోపాన్ని పెంచుకున్న తల్లిదండ్రులు, అన్న కలిసి శుక్రవారం తెల్లవారుజామున ఇంట్లో నిద్రిస్తున్న కవితపై కర్రలతో దాడిచేశారు. అంతటితో ఆగకుండా రాయితో తలపై బలంగా కొట్టడంతో ఆమె తీవ్రంగా గాయపడింది. ఎస్సై రజనీకర్ సంఘటనా స్థలాన్ని చేరుకొని కవితను చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ వైద్యశాలలో చేర్పించారు. దాడికి పాల్పడిన తల్లిదండ్రులు లక్ష్మమ్మ, బుచ్చయ్య, అన్న గోవర్ధన్‌లపై హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.

మత్స్యకారుల వలకు చిక్కిన భారీ మొసలి

మరంపల్లి: సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం యాతవాకిళ్లలోని వేములూరి రిజర్వాయర్‌లో మత్స్యకారుల వలకు భారీ మొసలి చిక్కింది. శుక్రవారం ఉదయం ఓ వలకు మొసలి చిక్కుకున్నట్టు గమనించిన మత్స్యకారు డు తోటివారి సహాయంతో బయటికి తీశారు. మొసలి ఏడడుగుల పొడవు, సుమారు 100 కిలోల బరువు ఉంటుందని మత్స్యకారులు తెలిపారు. విషయం తెలుసుకున్న ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కరుణాకర్, కానిస్టేబుల్ ప్రదీప్‌రెడ్డి గ్రామానికి చేరుకుని మొసలిని పులిచింతల ప్రాజెక్టులో వదిలారు. వేములూరి రిజర్వాయర్‌కు కృష్ణానది అనుసంధానమై ఉండటంతో అక్కడి నుంచి మొసలి వచ్చి ఉంటుందని స్థానికులు భావిస్తున్నారు.

ఏవోబీ- ఛత్తీస్‌గఢ్ సరిహద్దులో నక్సల్స్ డంప్ స్వాధీనం

కొత్తగూడెం క్రైం: ఆంధ్రప్రదేశ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దుల్లో భద్రతాబలగాలు భారీ మందుగుండు సామగ్రితో ఉన్న మావోయిస్టు డంప్‌ను స్వాధీనం చేసుకున్నాయి. గత నెల 15న ఆంధ్రా-ఒడిశా సరిహద్దు (ఏఓబీ) ప్రాంతంలో మావోయిస్టులకు, పోలీసులకు మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. తర్వాత రెండు రోజులు ఒడిశాలోని మల్కన్‌గిరి జిల్లా వలంటీర్ ఫోర్స్, సీఆర్పీఎఫ్ కోబ్రా, ఆంధ్రా పోలీసులు సంయుక్తంగా గాలింపు చేపట్టాయి. ఈ క్రమంలో ఏఓబీ కటాఫ్ ఏరియాలో ఛత్తీస్‌గఢ్ సరిహద్దుల్లో ఒడిశా రాష్ట్ర పరిధిలో మావోయిస్టుల డంప్‌ను స్వాధీనం చేసుకున్నాయి. శుక్రవారం మల్కన్‌గిరి ఎస్పీ రుషికేష్ డీ కల్లారి మీడియాకు వివరాలు వెల్లడించారు. వీటిలో ఒక ఎల్ఎంజీ, మూడు ఇన్సాస్ రైఫిళ్లు, మూడు కార్బైన్‌లు, ఒక ఎస్ఎల్ఆర్, ఒక 303 రైఫిల్, 300రౌండ్లు, ఒక టిఫిన్ బాంబు ఉన్నట్లు ఎస్పీ వెల్లడించారు.

రెండో రోజు 11,959 నామినేషన్లు

- ముమ్మరంగా సహకార ఎన్నికల ప్రక్రియ
- ఇప్పటివరకు 14,270 దాఖలు
- నేటి మధ్యాహ్నం 3 వరకు గడువు

హైదరాబాద్, నమస్తేతెలంగాణ: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల(పీఏసీఎస్) ఎన్నికలకు రెండోరోజు భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 904 పీఏసీఎస్‌ల పరిధిలోని 11,765 డైరెక్టర్ల స్థానాలకు మొత్తం 14,270 నామినేషన్లు దాఖలైనట్టు సహకారశాఖ ఎన్నికల అధికారులు వెల్లడించారు. తొలిరోజు 2,311 నామినేషన్లు దాఖలవ్వగా.. శుక్రవారం ఏకంగా 11,959 నామినేషన్లు వచ్చాయి. అత్యధికంగా నిజామాబాద్ జిల్లాలోని 89 సొసైటీల్లో 1091 నామినేషన్లు రాగా.. అత్యల్పంగా కొమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో 12 సొసైటీల్లో 156 నామినేషన్లు దాఖలయ్యాయి. శనివారం 3 గంటల తర్వాత నామినేషన్ల ప్రక్రియ ముగియనున్నట్టు అధికారులు తెలిపారు. ఈ నెల 9న అధికారులు నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. 10న నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థులకు గుర్తుల కేటాయిస్తారు. ఈ నెల 15న ఉదయం 7 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్.. అనంతరం ఓట్ల లెక్కింపు, ఫలితాలను వెల్లడించనున్నారు.

కాటన్ మిల్లులో అగ్ని ప్రమాదం

రూ.కోటి విలువైన 220 పత్తిబేళ్ల దగ్ధం

రాయపర్తి: కాటన్ మిల్లులో అగ్ని ప్రమాదం జరిగి రూ.కోటి మేర ఆస్తినష్టం వాటిల్లింది. వరంగల్ రూరల్ జిల్లా రాయపర్తి మండలం మైలారంలోని శ్రీ భాగ్యలక్ష్మి కొటెక్స్ కాటన్ మిల్లులో పత్తిని కొనుగోలు చేస్తున్నారు. పొక్లెయిన్‌తో పత్తి బేళ్ల చుట్టూ కందకం తవ్వుతుండగా భూఅంతర్భాగం నుంచి వెళ్లిన విద్యుత్ తీగలు తగిలి మంటలు చెలరేగడంతో 220 పత్తి బేళ్లు దగ్ధమయ్యాయి.

రైల్వే సమస్యలను పరిష్కరించండి

కేంద్ర మంత్రిని కలిసిన ఎంపీలు
శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేశ్‌నేతకాని

హైదరాబాద్, నమస్తేతెలంగాణ: తమ నియోజకవర్గాల్లో రైల్వేశాఖ పరిధిలో ఉన్న సమస్యలను పరిష్కరించాలంటూ కేంద్ర రైల్వే శాఖ మంత్రి పీయూష్‌గోయల్‌ను టీఆర్ఎస్ ఎంపీలు మన్నె శ్రీనివాస్‌రెడ్డి, బీ వెంకటేశ్ నేతకాని, పోతుగంటి రాములు కోరారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర రైల్వేస్టేషన్‌లో తుంగభద్ర, కర్నూల్ సీఈ, హంద్రీ, వెంకట్రాది ఎక్స్‌ప్రెస్‌తో సహా పలు ట్రైన్లకు హాల్టింగ్ ఇవ్వాలని మహబూబ్‌నగర్ ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి కోరారు. ఈ రైళ్లతో తెలంగాణ తిరుపతిగా పేరొందిన మన్యంకొండ వెంకటేశ్వస్వామిఆలయం, కురుమూర్తి రాయుడు ఆలయాలకు వచ్చే భక్తులకు ఎంతో ఉపయోగమన్నారు. ఎంతోమంది స్థానిక ప్రజలకు రైల్వేసౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో కొత్తగా రైల్వే లైన్లు ఇవ్వాలని కోరారు.

పెద్దపల్లి పరిధిలో...

పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని రైల్వే సమస్యలను పరిష్కరించాలని స్థానిక ఎంపీ బీ వెంకటేశ్‌నేతకాని కేంద్రమంత్రికి వినతిపత్రం అందజేశారు. పెద్దపల్లి రైల్వే స్టేషన్‌లో షెడ్ నిర్మించాలని, పెద్దపల్లి అసెంబ్లీ పరిధిలో ఆర్వోబీలు, బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తాండూరు మండలం రేచిని రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి కూడా నిర్మించాలని ఆయన కోరారు. మంచిర్యాల పట్టణం హమాలీ జెండా వద్ద ఫుట్ ఓవర్ బ్రిడ్జి, మంచిర్యాలలో రైల్వే స్టేషన్‌లో కొత్త ప్లాట్ ఫారం, కొత్త టికెట్ కౌంటర్ ప్రారంభించాలన్నారు. రద్దీ ఎక్కువగా ఉన్నందున భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు బోగీలు ఏర్పాటు చేయాలని, సికింద్రాబాద్ నుంచి కాగజ్‌నగర్‌కు కొత్తగా ఎక్స్‌ప్రెస్ రైలును నడపాలని కోరారు. ఈ వినతులపై కేంద్రమంత్రి పీయూష్ గోయల్ సానుకూలంగా స్పందించినట్టు ఎంపీలు తెలిపారు.

చెన్నూరు నియోజకవర్గంలో..

చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రాణహిత నదిపై బ్రిడ్జి నిర్మించినందున ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర నుంచి పెద్ద ఎత్తున వాహనాలు వస్తున్నాయని ఈ నేపథ్యంలో నియోజకవర్గంలో పలు ప్రాంతాల్లో అండర్ పాస్‌లు, ఫ్లై ఓవర్లను నిర్మించాలని ప్రభుత్వ విప్ బాల్క సుమన్ జాతీయ రహదారుల శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. రాబోయే రోజుల్లో ఇంకా ట్రాఫిక్ పెరిగే అవకాశమున్నందున నిజామాబాద్-జగదల్‌పూర్ జాతీయ రహదారి 63పై అండర్ పాస్ నిర్మించాలని జాతీయ రహదారుల అధికారులకు ప్రభుత్వ విప్ బాల్క సుమన్ రాసిన వినతిపత్రాన్ని ఎంపీ వెంకటేశ్‌నేతకాని అందించారు. దీనితో పాటుగా కిష్టంపేట వై జంక్షన్ వద్ద ఫ్లైఓవర్ నిర్మించాలని, చెన్నూరు నుంచి కత్తెరశాల రోడ్డులో ఫ్లైఓవర్‌ను, జైపూర్, బీమారంలో విద్యుదీకరణ పనులను చేపట్టాలని కోరారు. వీటన్నింటికి దాదాపుగా రూ.22.71కోట్లు అవుతాయని అంచనా వేశారు.

కేంద్ర రైల్వేశాఖ మంత్రి పీయూష్‌గోయల్‌కు వినతిపత్రం అందిస్తున్న
ఎంపీలు మన్నె శ్రీనివాస్‌రెడ్డి, బీ వెంకటేశ్ నేతకాని, పోతుగంటి రాములు

డీఎస్ తెలంగాణ ద్రోహి

- ఎంపీ అర్వింద్ జిల్లా ద్రోహి
- పసుపు బోర్డు తెస్తానని రైతులను మోసం చేశారు
- నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి విమర్శ



నిజామాబాద్ ఎంపీ అర్వింద్ రైతులకు రాసి ఇచ్చిన బాండ్‌ను చూపిస్తున్న బాజిరెడ్డి

డిచ్‌పల్లి, నమస్తేతెలంగాణ: సీఎం కేసీఆర్ ఎంతో విశ్వాసంతో డీఎస్‌కు రాజ్యసభ పదవి కట్టబెట్టారని, ఆయన మాత్రం ఇటు టీఆర్ఎస్‌కు.. అటు తెలంగాణకు ద్రోహం చేస్తున్నారని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ విమర్శించారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని తన నివాసంలో బాజిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎంపీగా గెలిపిస్తే వారం రోజుల్లో పసుపుబోర్డు తెస్తానని చెప్పి అర్వింద్ రైతులకు హామీ ఇచ్చారని, గెలిచి ఆరునెలలు గడిచినా బోర్డు ఊసే లేదని మండిపడ్డారు. పాత కరీంనగర్, నిజామాబాద్ జిల్లాల్లో ఎక్కువ మంది రైతులు పసుపు సాగుపై ఆధారపడి బతుకున్నారన్నారు. అప్పటి ఎంపీ కల్వకుంట్ల కవిత ఎమ్మెల్యేలందరినీ కలుపుకొని పసుపుబోర్డు కోసం ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలిశారని, అందులో భాగంగానే గతంలో నిజామాబాద్ జిల్లాలో డివిజన్ కార్యాలయం ఏర్పాటైందని బాజిరెడ్డి స్పష్టంచేశారు. సార్వత్రిక ఎన్నికల సమయంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్, ఆ పార్టీ జాతీయస్థాయి నాయకుడు రాంమాధవ్ సైతం జిల్లాకు వచ్చి పసుపు బోర్డు తెస్తామని జిల్లా ప్రజలకు హామీ ఇచ్చారని, వారి కల్లబొల్లి మాటలను నమ్మి జిల్లా ప్రజలు ఎంపీగా అర్వింద్‌ను గెలిపించారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా పసుపు బోర్డు అంశాన్ని మళ్లీ తెరపైకి తీసుకొచ్చి రాజకీయ లబ్ధిపొందేందుకు ప్రయత్నించారని విమర్శించారు. రైతులకు పసుపు బోర్డు కంటే ఇంకా పెద్ద బోర్డును తెస్తానని ప్రగల్భాలు పలికిన బీజేపీ నాయకులు.. తీరా కొండను తవ్వి ఎలుకను పట్టారన్నారు. ఎంపీ అర్వింద్, ఆయన తండ్రి డీఎస్ ఇద్దరు తోడుదొంగలని, ప్రజలను మోసం చేయడమే వారి పని అని ఎమ్మెల్యే బాజిరెడ్డి విమర్శించారు.

విద్యుదాఘాతంతో దంపతుల మృతి

బజార్‌హత్నూర్: భవన నిర్మాణ పనులకు కూలీగా వెళ్లి విద్యుదాఘాతానికి గురై దంపతులు మృతి చెందిన ఘటన ఆదిలాబాద్ జిల్లా బజార్‌హత్నూర్ మండలంలో చోటుచేసుకున్నది. స్థానిక ఎస్సై ఉదయ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని దిగ్నూర్ గ్రామానికి చెందిన చాటే నాగ్‌నాథ్(48), రత్నమాల(42) అదే గ్రామంలో ఇంటి నిర్మాణానికి కూలీ పనికి వెళ్లారు. పనులు చేస్తున్న క్రమంలో ఇనుపరాడ్లు పైకి ఎత్తుతుండగా ఇంటికి సమీపం నుంచి వెళ్తున్న 33 కేవీ విద్యుత్ తీగలకు ప్రమాదవశాత్తు ఇనుపరాడ్లు తగిలాయి. దీంతో ఇద్దరూ విద్యుత్‌షాక్‌కు గురై స్పృహ కోల్పోయారు. స్థానికులు హుటాహుటిన సమీపంలోని ఇచ్చోడ దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందినట్టు ఎస్సై తెలిపారు.

మ్యాన్ వైండింగ్ షాఫ్ట్‌ను ప్రారంభిస్తున్న సింగరేణి డైరెక్టర్లు భాస్కర్‌రావు, శంకర్

శాంతిఖనిలో అపార బొగ్గు నిక్షేపాలు

మ్యాన్ వైండింగ్ షాఫ్ట్ ప్రారంభించిన
డైరెక్టర్లు భాస్కర్‌రావు, శంకర్

బెల్లంపల్లి టౌన్: అడ్రియాల తర్వాత శాంతిఖని గనిలోనే లాంగ్‌వాల్ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినట్టు సింగరేణి డైరెక్టర్లు భాస్కర్‌రావు(పీపీ), శంకర్(ఈఅండ్ఎం) అన్నారు. మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలోని శాంతిఖనిలో మ్యాన్ వైండింగ్ షాఫ్ట్‌ను శుక్రవారం వారు ప్రారంభించారు. ఇతర అధికారులతో కలిసి మ్యాన్ వైండింగ్ షాఫ్ట్ ద్వారా పని స్థలాలను పరిశీలించారు. ఇక్కడ భాస్కర్‌రావు మాట్లాడుతూ కోలిండియాలోనే సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తిలో మెరుగైన ఫలితాలు సాధిస్తున్నదన్నారు. పురాతన గని కావడం, పనిస్థలాలు దూరంగా ఉండటంతో కార్మికులు ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా రూ.43 కోట్ల అంచనా వ్యయంతో ఇక్కడ మ్యాన్ వైండింగ్ షాఫ్ట్ పనులను ప్రారంభించినట్టు తెలిపారు.

టీఎన్జీవో క్రీడల్లో అపశ్రుతి

కబడ్డీ ఆడుతూ జూనియర్
పంచాయతీ కార్యదర్శి మృతి

సురేశ్ (ఫైల్)

డిచ్‌పల్లి, నమస్తేతెలంగాణ/ఖిలీల్‌వాడి: టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లాకేంద్రంలో నిర్వహిస్తున్న క్రీడాపోటీల్లో శుక్రవారం అపశ్రుతి చోటుచేసుకున్నది. కలెక్టరేట్ మైదానంలో శుక్రవారం మధ్యాహ్నం మెంట్రాజ్‌పల్లి జూనియర్ పంచాయతీ సెక్రెటరీ సురేశ్ (29) కబడ్డీ ఆడుతుండగా కుప్పకూలిపోయాడు. అక్కడే ఉన్న డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారం రాథోడ్ వైద్య చికిత్సను అందించి 108 వాహనంలో దవాఖానకు తరలించగా అప్పటికే సురేశ్ మరణించినట్టు వైద్యులు నిర్ధారించారు. సురేశ్ స్వస్థలం సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం చిప్పలపల్లి గ్రామం. ఇతడికి రెండేండ్ల క్రితం వివాహమైంది. 2018 నుంచి మెంట్రాజ్‌పల్లి జూనియర్ పంచాయతీ సెక్రెటరీగా విధులు నిర్వర్తిస్తున్నాడు. బాధిత కుటుంబాన్ని టీఎన్జీవోస్ జిల్లా నాయకులు పరామర్శించారు.

ఆరుగాలం కష్టించి శ్రమించి ఓ కౌలు రైతు పండించిన మిర్చిని గుర్తుతెలియని దుండగులు దహనం చేశారు. తెల్లారితే విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న మిర్చిప

త్వరితగతిన స్టేడియాల అభివృద్ధి

క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న స్టేడియాల అభివృద్ధి, మరమ్మతు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం రవీంద్ర భారతి లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో క్రీడా శాఖ ఉన్నతాధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణను క్రీడాహబ్‌గా మార్చేందుకు అన్ని విధాల కృషి చేస్తున్నామని మంత్రి తెలిపారు.

జయేశ్ రంజన్‌కు లైన్‌క్లియర్

టీవోఏ ఎన్నికల్లో పోటీకి అనుమతించాలని హైకోర్టు ఆదేశం

హైదరాబాద్, నమస్తే తెలంగాణ/ ఆట ప్రతినిధి: తెలంగాణ ఒలింపిక్ సంఘం (టీవోఏ) అధ్యక్ష పదవికి పోటీచేసేందుకు ఐటీ శాఖ కార్యదర్శి జయేశ్ రంజన్‌కు హైకోర్టు అనుమతినిచ్చింది. జయేశ్ నామినేషన్‌ను ఆమోదించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్వో) బి.చంద్రకుమార్‌కు న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. టీవోఏ అధ్యక్ష పదవికి తన నామినేషన్‌ను తిరస్కరిస్తూ ఆర్వో తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ జయేశ్ రంజన్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా.. న్యాయమూర్తి జస్టిస్ వినోద్ కుమార్ శుక్రవారం విచారణ జరిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనుమతితోనే రేసులో నిలిచానని జయేశ్ న్యాయస్థానానికి వివరించారు. దీనిపై విచారణ జరిపిన న్యాయమూర్తి .. జయేశ్ నామినేషన్‌ను ఎన్నికల అధికారి తిరస్కరించడాన్ని తప్పుబట్టారు. ఈ నెల 9వ తేదీన టీవోఏ ఎన్నికలు జరుగనుండగా.. అధ్యక్ష పదవి కోసం జయేశ్, కె.రంగారావు పోటీ పడుతున్నారు.

విజయం మాదే: జగన్‌మోహన్ రావు

తెలంగాణ ఒలింపిక్ సంఘం ఎన్నికల్లో జయేశ్ రంజన్ నేతృత్వంలోని తమ ప్యానల్ అఖండ విజయం సాధిస్తుందని రాష్ట్ర హ్యాండ్‌బాల్ సంఘం అధ్యక్షుడు, టోవోఏ ప్రధాన కార్యదర్శి పదవికి పోటీలో ఉన్న ఏ.జగన్‌మోహన్ రావు ధీమా వ్యక్తం చేశారు. హైకోర్టు తీర్పు అనంతరం శుక్రవారం ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'జయేశ్ నామినేషన్‌ను ఉద్దేశపూర్వకంగానే తిరస్కరించారు. హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం. ఎన్నికల వరకే మా మధ్య పోటీ ఉంటుంది.. ఆ తర్వాత అందరం ఐకమత్యంతో తెలంగాణ క్రీడారంగాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తాం' అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టీటీ సంఘం కార్యదర్శి ప్రకాశ్ రాజ్, హ్యాండ్‌బాల్ సంఘం కార్యదర్శి పవన్, సోమేశ్వర్ రావు, ఫణిరావు పాల్గొన్నారు.

చావో.. రేవో

టీ20ల్లో ప్రత్యర్థిని వైట్‌వాష్ చేసిన టీమ్‌ఇండియా.. తొలి వన్డేలో ఓటమి పాలై ఒత్తిడిలో పడింది. సిరీస్‌లో సజీవంగా ఉండాలంటే తప్పక నెగ్గాల్సిన మ్యాచ్‌లో తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమవుతున్నది. మరోవైపు తమ వన్డే చరిత్రలో అత్యధిక లక్ష్యఛేదనను విజయవంతంగా పూర్తిచేసిన న్యూజిలాండ్ ఆక్లాండ్‌లోనే సిరీస్ ఒడిసి పట్టాలని భావిస్తున్నది. మొదటి మ్యాచ్‌లో బౌలింగ్, ఫీల్డింగ్ లోపాల వల్ల ఓటమి పాలైన కోహ్లీ గ్యాంగ్.. ఈ మ్యాచ్‌లో వాటిని సరిదిద్దుకొని సత్తాచాటేందుకు రెడీ అయింది. మరింకెందుకు ఆలస్యం ఉదయం ఏడున్నరకే మ్యాచ్ షురూ..

నేడు భారత్, న్యూజిలాండ్ రెండో వన్డే

ఉదయం 7.30 నుంచి స్టార్ స్పోర్ట్స్‌లో..

ఆక్లాండ్: పొట్టి ఫార్మాట్‌లో దుమ్మురేపిన టీమ్ ఇండియా.. వన్డే సిరీస్‌లో తొలి మ్యాచ్ ఓడి ఒత్తిడిలో కూరుకుపోయింది. సిరీస్ నెగ్గాలంటే మిగిలిన రెండు వన్డేలు తప్పక గెలువాల్సిన పరిస్థితిలో న్యూజిలాండ్‌తో శనివారం రెండో పోరుకు రెడీ అవుతున్నది. ఇదే జోరు కొనసాగిస్తూ.. సిరీస్ చేజిక్కించుకోవాలని కివీస్ భావిస్తుంటే.. ఈ మ్యాచ్ నెగ్గి సిరీస్ సమం చేయాలని విరాట్ గ్యాంగ్ కృతనిశ్చయంతో ఉన్నది. టీమ్‌ఇండియా స్వదేశంలో ఆడిన గత రెండు సిరీస్‌ల్లో తొలి మ్యాచ్‌లు ఓడాక.. వరుసగా రెండు వన్డేలు నెగ్గి సిరీస్ చేజిక్కించుకోవడం గమనార్హం. హామిల్టన్ వన్డేలో ఇరు జట్లు చక్కటి ఆటతీరు కనబరిచినా.. తుదికంటా పోరాడిన న్యూజిలాండ్‌ను విజయం వరించింది. ఒక్క ఓటమితో దిగులు చెందాల్సిన అవసరం లేదంటున్న కోహ్లీ.. తిరిగి పుంజుకొని సత్తాచాటుతామని ధీమా వ్యక్తం చేస్తున్నాడు. కీలక బౌలర్లు వికెట్లు తీయలేకపోవడంతో పాటు ఫీల్డింగ్ లోపాలు, అదనపు పరుగులే కొంపముంచాయనుకుంటున్న టీమ్ మేనేజ్‌మెంట్ ఈ మ్యాచ్‌లో అలాంటి తప్పిదాలు పునరావృతం కాకూడదని భావిస్తున్నది. మరోవైపు రెగ్యులర్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ లేకున్నా.. టాపార్డర్ సమిష్టిగా రాణించడంతో కివీస్ అలవోకగా విజయం సాధించింది. రెండు జట్లు సమరానికి సై అంటున్న తరుణంలో ఎవరిది పైచేయి అవుతుందో చూడాలి.

సమిష్టిగా సత్తాచాటాలి

మొదటి వన్డేలో నయా ఓపెనర్లు మయాంక్ అగర్వాల్, పృథ్వీ షా శుభారంభాన్నిచ్చినా.. తమదైన మార్క్ వేయడంలో విఫలమయ్యారు. ఇప్పటికే టెస్టుల్లో నిరూపించుకున్న ఈ యువ ద్వయం.. ఆక్లాండ్‌లో అదరగొట్టాలని చూస్తున్నది. వన్‌డౌన్‌లో కోహ్లీ కీలక ఇన్నింగ్స్‌లు ఆడుతున్నా.. అతడి బ్యాట్ నుంచి సెంచరీ రాక చాన్నాళ్లైనట్లు అనిపిస్తున్నది. కీలక మ్యాచ్‌ల్లో తనలోని అసలు సిసలు పోరాట యోధుడిని వెలికితీసే విరాట్ మరోసారి సూపర్ ఇన్నింగ్స్ ఆడాల్సిన అవసరముంది. ఇన్నాళ్లు టీమ్‌ఇండియాను ఇబ్బందిపెట్టిన మిడిలార్డర్.. ఇప్పుడిప్పుడే కుదురుకుంటున్నది. నాలుగో స్థానంలో అయ్యర్ అదరగొడుతుంటే.. ఆర్డర్‌తో సంబంధం లేకుండా రాహుల్ రఫ్ఫాడిస్తున్నాడు. పరిస్థితులకు తగ్గట్లు గేర్లు మారుస్తున్న రాహుల్ వికెట్ల వెనుక కూడా చక్కటి ప్రదర్శన కనబరుస్తున్నాడు. ఆల్‌రౌండర్ల కోటాలో జాదవ్, జడేజా ఖాయమే. ఎటొచ్చి తొలి మ్యాచ్‌లో భారీగా పరుగులిచ్చిన కుల్దీప్, శార్దూల్‌ను పక్కన పెట్టి చాహల్, సైనీలకు అవకాశం ఇస్తారా చూడాలి. బుమ్రా, షమీ పరుగులు కట్టడి చేసినా.. మిడిల్ ఓవర్లలో వికెట్లు పడగొట్టలేకపోవడం వల్లే గత మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఓటమి పాలైంది. ఈ లోపాలను సవరించుకుంటే.. కివీస్‌ను నిలువరించడం పెద్ద కష్టమేమీ కాదు. శుక్రవారం ఆప్షనల్ ప్రాక్టీస్ కావడంతో కోహ్లీ, రాహుల్, బుమ్రా, షమీ ప్రాక్టీస్‌కు రాలేదు. శార్దూల్, సైనీ, జాదవ్, దూబే, పంత్, జడేజా, కుల్దీప్ నెట్స్‌లో చెమటోడ్చారు.

ఫుల్ జోష్‌లో..

తమ వన్డే చరిత్రలో అత్యధిక లక్ష్యాన్ని ఛేదించి మంచి జోరుమీదున్న న్యూజిలాండ్ అదే ఊపులో సిరీస్ చేజిక్కించుకోవాలని చూస్తున్నది. బ్యాటింగ్‌లో గప్టిల్, నికోల్స్, లాథమ్, టేలర్ ఆకట్టుకుంటున్నారు. తొలి వన్డేలో టేలర్, లాథమ్ ఇన్నింగ్స్‌ల గురించి ఎంత చెప్పినా తక్కువే. గత మ్యాచ్‌లో అరంగేట్రం చేసిన బ్లుండెల్, ఆల్‌రౌండర్లు నీషమ్, గ్రాండ్‌హోమ్ కూడా రాణిస్తే.. కివీస్‌కు తిరుగుండదు. బ్లాక్‌క్యాప్స్ బౌలింగ్‌లో అనుభవలేమి కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నది. సీనియర్ పేసర్ సౌథీ ధారాళంగా పరుగులు సమర్పించుకుంటున్నాడు. న్యూజిలాండ్ క్రికెట్‌లో అత్యంత పొడగరి కైల్ జెమీసన్ (6 అడుగుల 8 అంగులాలు) ఈ మ్యాచ్‌లో అరంగేంట్రం చేయడం దాదాపు ఖాయమే.

రెండేండ్లుగా మన ఫీల్డింగ్ అద్భుతంగా సాగుతున్నది. ముఖ్యంగా వన్డే ప్రపంచకప్‌లో కోహ్లీసేన అదరగొట్టింది. అయితే, గతేడాది స్వదేశంలో వెస్టిండీస్‌తో సిరీస్ నుంచి ప్రమాణాలు పడిపోయాయి. ఫీల్డింగ్ సాధారణంగా మారింది. ప్రాక్టీస్‌కు తగినంత సమయం లేకపోవడం కూడా ప్రభావం చూపుతున్నది.

- శ్రీధర్, టీమ్ ఇండియా ఫీల్డింగ్ కోచ్

తుది జట్లు (అంచనా)

భారత్: కోహ్లీ (కెప్టెన్), మయాంక్, పృథ్వీ షా, అయ్యర్, రాహుల్, జాధవ్, జడేజా, శార్దూల్/సైనీ, కుల్దీప్/చాహల్, షమీ, బుమ్రా.

న్యూజిలాండ్: లాథమ్ (కెప్టెన్), గప్టిల్, నికోల్స్, బ్లుండెల్, టేలర్, గ్రాండ్‌హోమ్, నీషమ్, శాంట్నర్, జెమీసన్, బెనెట్, సౌథీ.

పిచ్, వాతావరణం

ఈడెన్ పార్క్ పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం. సాయంత్రం మంచు ప్రభావం ఉంటుంది. టాస్ గెలిచిన జట్టు ఛేజింగ్‌కు మొగ్గుచూపొచ్చు. మ్యాచ్ రోజు వర్షసూచన లేదు.

న్యూజిలాండ్-ఏ 276/5

భారత్-ఏతో రెండో అనధికారిక టెస్టు

లింక్లిన్ (న్యూజిలాండ్): అనధికారిక టెస్టు సిరీస్‌లో న్యూజిలాండ్-ఏ బ్యాట్స్‌మెన్ జోరు కొనసాగుతున్నది. భారత్-ఏతో జరిగిన తొలి టెస్టును 'డ్రా' చేసుకున్న ఆ జట్టు.. శుక్రవారం ప్రారంభమైన రెండో టెస్టులోనూ మంచి స్కోరు దిశగా పయనిస్తున్నది. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన న్యూజిలాండ్-ఏ తొలి రోజు ఆటముగిసే సమయానికి 90 ఓవర్లలో 5 వికెట్లకు 276 పరుగులు చేసింది. కెప్టెన్ హమీష్ (40), ఫిలిప్స్ (65), సీఫర్ట్ (30), క్లీవర్ (46 నాటౌట్), డారిల్ (36 నాటౌట్) తలాకొన్ని పరుగులు చేశారు. మన బౌలర్లలో హైదరాబాదీ పేసర్ సిరాజ్, అవేశ్ ఖాన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు.

మన అమ్మాయిలకు మరో ఓటమి

మెల్‌బోర్న్: ముక్కోణపు టీ20 టోర్నీలో భారత మహిళల జట్టు వరుసగా రెండో పరాజయం మూటగట్టుకుంది. శుక్రవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం 4 వికెట్ల తేడాతో ఇంగ్లండ్ చేతిలో ఓడింది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన మన అమ్మాయిలు నిర్ణీత ఓవర్లలో 6 వికెట్లకు 123 పరుగులు చేశారు. స్మృతి మంధన (40 బంతుల్లో 45; 7 ఫోర్లు, 1 సిక్స్) మినహా తక్కినవారు పెద్దగా ప్రభావం చూపలేకపోయారు. అనంతరం లక్ష్యఛేదనలో స్కీవర్ (50) అర్ధశతకంతో ఆకట్టుకోవడంతో ఇంగ్లండ్ 18.5 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 124 పరుగులు చేసింది.

ఫైనల్లో నార్త్‌ఈస్ట్

హైదరాబాద్, నమస్తే తెలంగాణ ఆట ప్రతినిధి: ప్రీమియర్ బ్యాడ్మింటన్ లీగ్(పీబీఎల్) ఐదో సీజన్‌లో నార్త్‌ఈస్టర్న్ వారియర్స్ ఫైనల్‌కు దూసుకెళ్లింది. శుక్రవారం గచ్చిబౌలి స్టేడియంలో జరిగిన తొలి సెమీఫైనల్లో వారియర్స్ 3-(-1) తేడాతో చెన్నై సూపర్‌స్టార్స్‌పై సునాయాస విజయం సాధించింది. నార్త్‌ఈస్ట్ మూడు మ్యాచ్‌ల్లో గెలిచి తొలిసారి తుదిపోరుకు చేరితే.. ట్రంప్ మ్యాచ్‌లోనూ ఓడిన చెన్నై మైనస్‌లోకి పడిపోయింది. శనివారం జరిగే రెండో సెమీఫైనల్లో బెంగళూరు రాప్టర్స్ పుణె సెవెన్ ఏసెస్ తలపడనున్నాయి.

వాణిజ్య

తెలంగాణలో మరో ప్లాంట్

సిద్ధమవుతున్న టెక్నో పెయింట్స్

హైదరాబాద్, ఫిబ్రవరి 7: హైదరాబాద్ కేంద్రంగా పనిచేస్తున్న టెక్నో పెయింట్స్.. ఇక్కడ మరో ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని చూస్తున్నది. ఇప్పటికే ఈ సంస్థకు నాలుగు ప్లాంట్లుండగా, ఆంధ్రప్రదేశ్‌లో ఒకటి ఉన్నది. ఈ నేపథ్యంలో కొత్తగా హైదరాబాద్‌లో ఆరో ప్లాంట్ పెట్టాలని ఈ రంగుల తయారీ, కాంట్రాక్ట్ కంపెనీ సిద్ధమైంది. విదేశీ మార్కెట్లకు టెక్నో పెయింట్స్‌ను విస్తరించే పనిలో ఉన్నామని, ఇందులో భాగంగానే ఆఫ్రికాలో జాయింట్ వెంచర్‌ను ఏర్పాటు చేసేందుకు స్థానిక భాగస్వాములతో చర్చలు జరుపుతున్నామని సంస్థ వ్యవస్థాపకుడు ఆకూరి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం సంస్థ వార్షిక ఉత్పాదక సామర్థ్యం 42 వేల మెట్రిక్ టన్నులుగా ఉన్నది. ఒక్క సుల్తాన్‌పూర్ పారిశ్రామిక వాడలోనే 40 వేల మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యం కలిగిన ప్లాంట్‌ను ఏర్పాటు చేశామన్నారు. దక్షిణాది రాష్ట్రాలతోపాటు మహారాష్ట్ర, యూపీ, ఢిల్లీ మార్కెట్లలో సంస్థ పెయింట్స్ అమ్మకాలు జరుగుతున్నాయి.

మా ప్లాంట్ ఎక్కడికీ వెళ్లదు: కియా ఎండీ

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లోని కియా మోటర్స్ ప్లాంట్‌ను తమిళనాడుకు తరలించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్టు వస్తున్న వార్తలకు ఆ కంపెనీ ఎండీ తెరదించారు. అనంతపురం జిల్లాలోనే తమ ప్లాంట్‌ను కొనసాగిస్తామని, అక్కడి నుంచే ప్రపంచస్థాయి వాహనాలను తయారుచేస్తామని స్పష్టం చేశారు. కియా ప్లాం ట్‌ను అనంతపురం జిల్లా నుంచి తరలించేందుకు తమిళనాడు ప్రభుత్వంతో కియా ప్రతినిధులు చర్చలు జరుపుతున్నట్టు 'రాయిటర్స్' వార్తా సంస్థ ప్రచురించిన కథనం ఏపీలో ప్రకంపనలు సృష్టిస్తున్న నేపథ్యంలో ఆయన ఈ ప్రకటన చేశారు. ఈ మేరకు కియా ఎండీ పంపిన సందేశాన్ని ఆ సంస్థ ప్రతినిధి శుక్రవారం చదివి వినిపించారు. ఏపీ నుంచి తమ ప్లాంట్‌ను ఎక్కడికీ తరలించాలనుకోవడం లేదని ఆయన తెలిపారు.

ఎన్టీపీసీ లాభం రూ.3,198 కోట్లు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7: ప్రభుత్వ రంగ విద్యుదుత్పాదక దిగ్గజం ఎన్టీపీసీ ఏకీకృత నికర లాభం గతంతో పోల్చితే ఈ ఆర్థిక సంవత్సరం (2019-20) మూడో త్రైమాసికం (అక్టోబర్-డిసెంబర్)లో దాదాపు 23 శాతం పెరిగి రూ.3,197.93 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2018-19) ఇదే వ్యవధిలో రూ.2,608.18 కోట్లుగా ఉన్నది. ఆదాయం ఈసారి రూ.25,953.09 కోట్లుగా ఉంటే, పోయినసారి రూ.25,677.09 కోట్లుగా ఉన్నట్లు శుక్రవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ)కు ఎన్టీపీసీ తెలియజేసింది.

అనిల్‌కు బ్రిటన్ కోర్టు షాక్

లండన్, ఫిబ్రవరి 7: రిలయన్స్ అడాగ్ గ్రూప్ అధినేత అనిల్ అంబానీకి బ్రిటన్ కోర్టు షాకిచ్చింది. చైనా బ్యాంకులకు బకాయిల కేసులో ఆరు వారాల్లో 100 మిలియన్ డాలర్లు డిపాజిట్ చేయాలని శుక్రవారం ఆదేశించింది. రుణ ఒప్పందంలో భాగంగా మూడు చైనా బ్యాంకులకు అనిల్ అంబానీ 680 మిలియన్ డాలర్లకుపైగా చెల్లించాల్సి ఉన్నది. మరోవైపు కోర్టు ఆదేశాన్ని సమీక్షిస్తున్నామని అనిల్ అంబానీ అధికార ప్రతినిధి తెలిపారు.

తగ్గిన ఎస్బీఐ ఎంసీఎల్ఆర్

ముంబై, ఫిబ్రవరి 7: ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్బీఐ శుక్రవారం తమ మార్జినల్ కాస్ట్ ఆఫ్ ఫండ్స్ ఆధారిత రేటు (ఎంసీఎల్ఆర్)ను 5 బేసిస్ పాయింట్ల మేర కోత పెట్టింది. 7.90 శాతం నుంచి 7.85 శాతానికి తెచ్చింది. ఈ నెల 10 నుంచి కొత్త రేట్లు అమల్లోకి వస్తాయని తెలిపింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2019-20)లో ఎంసీఎల్ఆర్‌ను ఎస్బీఐ తగ్గించడం వరుసగా ఇదితొమ్మిదోసారి కావడం గమనార్హం.

అమ్మో.. క్యాకరోనా!

ప్రపంచ ఆర్థిక వ్యవస్థనే కాటేస్తున్న మహమ్మారి • సార్స్ వ్యాధితో కలిగిన నష్టం కంటే అధికం

ఈ ఏడాది 0.4 శాతం తగ్గనున్న ప్రపంచ జీడీపీ

చైనా ఆర్థిక వ్యవస్థ మందగిస్తే ప్రపంచానికే విపత్తు • ఐహెచ్ఎస్ మార్కిట్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 7:

చైనాలో మొదలై వివిధ దేశాలకు శరవేగంగా వ్యాప్తిచెందుతున్న కరోనా వైరస్ యావత్ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కాటేస్తున్నది. ఈ వైరస్ వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కలిగే నష్టం 2003లో 'సార్స్' వ్యాధి (సెవర్ అక్యూట్ రెస్పిరేటరీ సిండ్రోమ్) ప్రబలినప్పుడు కలిగిన నష్టం కంటే ఎంతో అధికంగా ఉంటుందని, ప్రస్తుతం చైనా ఆర్థిక వ్యవస్థ ఏమాత్రం మందగించినా ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు జరిగే నష్టం పెను ఉప్పెనలా ఉంటుందని ఐహెచ్ఎస్ మార్కిట్ శుక్రవారం వెల్లడించింది. ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో రెండవదిగా ఉన్న చైనాలో ప్రస్తుతం అనేక ప్రాంతాలు కరోనా వైరస్ కోరల్లో చిక్కుకోవడంతో ఆ దేశమంతటా పారిశ్రామిక, వ్యాపార రంగాలు కుదేలయ్యాయి. 'ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కరోనా వైరస్ దుష్ప్రభావం 2003లో ప్రబలిన సార్స్ వ్యాధి వల్ల కలిగిన నష్టం కంటే ఎంతో భారీగా ఉంటుంది. సార్స్ వ్యాధి ప్రబలినప్పుడు ప్రపంచంలోని అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో ఆరో స్థానంలో నిలువడంతో పాటు ప్రపంచ జీడీపీలో 4.2 శాతం వాటాను కలిగివున్న చైనా ఇప్పుడు అతిపెద్ద ఆర్థిక వ్యవస్థల్లో రెండో స్థానంలో నిలిచింది. ప్రస్తుతం ప్రపంచ జీడీపీలో 16.3 శాతం వాటాను కలిగి ఉన్నది. ఇలాంటి తరుణంలో చైనా ఆర్థిక వ్యవస్థ ఏమాత్రం మందగించినా ఆ నష్టం ప్రపంచానికి పెను ఉప్పెనలా పరిణమిస్తుంది' అని ఐహెచ్ఎస్ పేర్కొన్నది. ప్రస్తుతం చైనాలో కరోనా వైరస్‌ను కట్టడిచేసేందుకు విస్తృతస్థాయిలో చేపడుతున్న చర్యలు ఈ నెలాఖరు వరకు కొనసాగి మార్చి ఆరంభంలోగా పురోగతి సాధించగలిగితే ప్రపంచ వాస్తవిక జీడీపీ 2020 ఆర్థిక సంవత్సర తొలి త్రైమాసికంలో 0.8 శాతం మేరకు, రెండో త్రైమాసికంలో 0.5 శాతం మేరకు తగ్గడంతోపాటు 2020 సంవత్సరం మొత్తంమీద దాదాపు 0.4 శాతం వరకు తగ్గుతుందని ఐహెచ్ఎస్ వివరించింది.

పడకేసిన వాహన ఉత్పత్తి

ప్రస్తుతం చైనాలోని 11 రాష్ట్రాల్లో కరోనా వైరస్ ప్రభావం అధికంగా ఉండటంతో సెలవులను పొడిగించారు. చైనాలో ఉత్పత్తయ్యే మొత్తం వాహనాల్లో మూడింట రెండొంతులు ఈ రాష్ట్రాల్లోనే తయారవుతాయి. ఈ రాష్ట్రాల్లోని వాహన పరిశ్రమలు ఈ నెల 10 వరకు పనిచేయకపోయినా తొలి త్రైమాసికంలో ఉత్పత్తి దాదాపు 3.5 లక్షల యూనిట్ల మేరకు తగ్గుతుందని అంచనా. ఒకవేళ ఈ పరిస్థితి వచ్చేనెల మధ్యవరకు కొనసాగి పొరుగు రాష్ట్రాల్లోని పరిశ్రమల్లో కూడా ఉత్పత్తి ఆగిపోతే వాహన విడిభాగాల తయారీకి ప్రధాన కేంద్రంగా ఉన్న హుబెయి నుంచి సరఫరాలకు అంతరాయం ఏర్పడి చైనా వ్యాప్తంగా విడిభాగాల కొరత ఏర్పడి నష్టం మరింత అధికమవుతుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో చైనాలో వాహనాల ఉత్పత్తి తొలి త్రైమాసికంలో 1.7 లక్షల యూనిట్లకు పైగా (కరోనా సంక్షోభానికి ముందున్న అంచనాల కంటే దాదాపు 32.3 శాతం) తగ్గవచ్చని ఐహెచ్ఎస్ మార్కిట్ అంచనా వేసింది.



ఎయిర్‌లైన్స్‌పై కరోనా పడగ

హాంకాంగ్: కరోనా వైరస్ వ్యాప్తితో ప్రముఖ విమాన యాన సంస్థలు కుదేలవుతున్నాయి. ఇప్పటికే ఇబ్బందులతో సతమతమవుతున్న తమ సంస్థను కరోనా సమస్యలు కూడా చుట్టుముట్టడంతో 400 మంది సిబ్బందిని తొలగించనున్నట్టు హాంకాంగ్ ఎయిర్‌లైన్స్ శుక్రవారం ప్రకటించింది. మిగిలిన సిబ్బందిని వేతనరహిత సెలవు తీసుకోవాల్సిందిగా కోరనున్నట్టు తెలిపింది. హాంకాంగ్‌లోని అతిపెద్ద విమానయాన సంస్థల్లో ఇది రెండవది. మరోవైపు క్యాథే పసిఫిక్ కూడా తమ సంస్థలోని మొత్తం 27 వేల మంది సిబ్బందిని బలవంతంగా ఇంటికి సాగనంపుతున్నది. కరోనా వైరస్ వల్ల ఆరోగ్య సంక్షోభం తలెత్తడంతో ప్రయాణికుల సంఖ్య రోజురోజుకూ తగ్గుతున్నదని, దీన్ని దృష్టిలో ఉంచుకొని మార్చి-జూన్ మధ్యలో వేతనరహిత సెలవు తీసుకోవాల్సిందిగా తమ సిబ్బందిని కోరామని క్యాథే పసిఫిక్ వెల్లడించింది.

హ్యుందాయ్ ప్లాంట్ మూసివేత

ప్రపంచంలో భారీ కర్మాగారం

సియోల్: ప్రపంచంలోనే అత్యధిక ఉత్పాదకత కలిగిన తమ భారీ వెహికల్ కాంప్లెక్స్‌ను హ్యుందాయ్ శుక్రవారం మూసేసింది. కరోనా వైరస్ వ్యాప్తివల్ల చైనాలో పారిశ్రామిక ఉత్పత్తి దారుణంగా క్షీణించి వాహన విడిభాగాల కొరత ఏర్పడటమే ఇందుకు కారణం. ఉల్సన్‌లోని ఈ భారీ కాంప్లెక్స్‌కు ఏటా 14 లక్షల వాహనాలను తయారుచేసే సామర్థ్యమున్నది. ఈ కాంప్లెక్ మూసివేతతో వేలమంది కార్మికుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. దాదాపు 25 వేలమంది కార్మికులను బలవంతపు సెలవుతో సాగనంపిన హ్యుందయ్ యాజమాన్యం.. వారికి అరకొర వేతనాలిచ్చి సరిపెడుతున్నది.

విడిభాగాల కొరతతో..

టోక్యో: విడిభాగాల సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో భారత్‌లో తమ వాహనాల ఉత్పత్తికి విఘాతం కలిగే అవకాశం ఉన్నదని, దీన్ని దృష్టిలో ఉంచుకొని చైనా నుంచి కాకుండా ఇతర దేశాల నుంచి విడిభాగాలను తెప్పించుకోవడంపై పరిశీలన జరుపుతున్నామని జపాన్ ఆటోమొబైల్ సంస్థ సుజుకీ శుక్రవారం వెల్లడించింది. మరోవైపు చైనాలోని తమ అన్ని ప్లాంట్లను ఈ నెల 16 వరకు మూసివేయనున్నట్టు టొయోటా ప్రకటించగా.. చైనాలోని వాహన సరఫరాదారులు త్వరగా విధుల్లో చేరకపోతే యూరప్‌లోని తమ ప్లాంట్‌ను రెండు వారాల్లో మూసేస్తామని ఫియట్ క్రిస్లర్ సంస్థ స్పష్టం చేసింది.

శుక్రవారం బెంగళూరులో బీదర్‌కు ట్రూజెట్ కొత్త సర్వీసును జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభిస్తున్న కర్ణాటక ముఖ్యమంత్రి యెడియూరప్పా (ఇన్‌సెట్‌లో విమానం)

బెంగళూరు-బీదర్ ట్రూజెట్ సర్వీసు

హైదరాబాద్, ఫిబ్రవరి 7: ఉడాన్ సేవల్లో భాగంగా ట్రూజెట్ శుక్రవారం బీదర్‌కు విమాన సర్వీసును ప్రారంభించింది. దీన్ని ముఖ్యమంత్రి యెడియూరప్ప బెంగళూరులో ప్రారంభించినట్లు సంస్థ తెలిపింది. ఇదే విమానంలో యెడియూరప్ప, సహచర ఎమ్మెల్యేలు, అధికారులు బీదర్‌కు కేవలం 1:40 గంటల్లో వెళ్లారన్నది. బస్సు ప్రయాణం 12 గంటలు కావడం గమనార్హం. బెంగళూరు నుంచి బీదర్‌కు రోజూ సర్వీసులుంటాయన్న ట్రూజెట్.. ఉదయం 11:25 గంటలకు బెంగళూరు నుంచి, మధ్యాహ్నం 1:35 గంటలకు బీదర్ నుంచి బయలుదేరుతుందని ప్రకటించింది.

నష్టాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు

సెన్సెక్స్ 164, నిఫ్టీ 40 పాయింట్లు పతనం

ముంబై, ఫిబ్రవరి 7: దేశీయ స్టాక్ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. వరుసగా నాలుగు రోజులు లాభాల్లో కదలాడిన సూచీలు.. శుక్రవారం ట్రేడింగ్‌లో చతికిలపడ్డాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) సూచీ సెన్సెక్స్ 164.18 పాయింట్లు లేదా 0.40 శాతం దిగజారి 41,141.85 వద్ద ముగియగా, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 39.60 పాయింట్లు లేదా 0.33 శాతం పడిపోయి 12,098.35 వద్ద నిలిచింది. కరోనా వైరస్ భయాలు మళ్లీ మదుపరులలో కనిపించడంతో లాభాల స్వీకరణకు దిగారు. ఈ క్రమంలోనే ఇండస్‌ఇండ్ బ్యాంక్, మహీంద్రా అండ్ మహీంద్రా, రిలయన్స్ ఇండస్ట్రీస్, టాటా స్టీల్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు 2.69 శాతం నష్టపోయాయి. రియల్టీ, ఆటో, టెలికం షేర్లు నిరాశపరుచగా, హెల్త్‌కేర్, కన్స్యూమర్ డ్యూరబుల్స్ షేర్లు మెరిశాయి. ఆసియా, ఐరోపా మార్కెట్లూ నష్టాలకే పరిమితమైయ్యాయి.

epaper.nt

నమస్తే తెలంగాణ
జిందగీ
శనివారం 8 ఫిబ్రవరి 2020 WWW. NTNEWS.COM /nt.zindagi

తండ్రికోసం.. బైక్ ప్రయాణం!

పంజాబీ కుటుంబానికి చెందిన ఆమెకు ఆశలు, ఆశయాలున్నాయి.. ఆర్థిక సమస్యలతో ఆశలు, ఆడపిల్ల కావడంతో ఆశయాలూ.. వదులుకోవడం ఇష్టం లేదు. కుటుంబం, దేశం రెండూ రెండు కండ్లలా భావించింది. బైక్‌రైడ్ చేయాలనే ఆశను, ఆశయంగా మార్చుకున్నది. రోజూ పదిగంటలు.. 500 కిలోమీటర్లు ప్రయాణించి కాన్సర్ వ్యాధి పట్ల మహిళ లకు అవగాహన కల్పిస్తున్నది. బైక్‌పై ఆమె ప్రయాణం మొదలై.. ఇటీవలె హైదరాబాద్‌కు చేరుకున్నది. జర్నీ అనుభవాలను తెలుసుకునేందుకు 'జిందగీ' ఆమెను పలుకరించింది.

భయపడుతూనే ఉంటుంది

ఆడపిల్లను బయటికి పంపించాలంటే భయపడే సమాజం మనది. అందరి అమ్మలానే మా అమ్మ కూడాభయపడుతుంటుంది. మరోవైపు గర్వంగానూ ఫీలవుతుంది. కుటుంబ బాధ్యతలన్నీ అక్క చూసుకుంటుంది. రాష్ట్రాలు చుట్టే ప్రయత్నంలో ఫిబ్రవరి 4న హైదరాబాద్‌లో 'క్యాన్సర్ ఇన్ ఉమెన్ – నైలా ఉద్యమం' పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని చేపట్టిన అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్‌కి చీఫ్ గెస్ట్‌గా నన్ను ఆహ్వానించారు. 2020 సంవత్సరంలో అమెరికన్ అంకాలజీ ఇనిస్టిట్యూట్ 13 రాష్ట్రాలలో 2020 మంది నైలా వలంటీర్లను సన్నద్ధం చేయనున్నది. ఇందులో నేను భాగమైనందుకు చాలా అనందంగా ఉంది. మూడు నెలల్లో 50 వేల కిలోమీటర్ల ప్రయాణం పూర్తయ్యాక ఉద్యోగ బాధ్యతలు స్వీకరిస్తాను.

– నమ్రతా సింగ్

పదమూడేండ్లు క్యాన్సర్‌తో పోరాటం. కుటుంబం కోసం ఉద్యోగం. పిల్లల భవిష్యత్తు కోసం నిరంతర శ్రమ. ఒకసారి కాదు, మూడుసార్లు ఆపరేషన్ అయింది. క్యాన్సర్ అనే మహమ్మారి మనిషిని పిప్పి చేసింది. ఇబ్బందులు ఏవైనా ఆయన కండ్లలో మాత్రం సంకల్పం కనిపిస్తుంది. దేశానికి సేవచేయాలని చిన్న కూతురుకు పసితనంలోనూ నూరిపోశాడు. ఇక సెలవు తీసుకుంటానని తిరిగిరాని లోకాలకు వెళ్లాడు తండ్రి. మనిషి లేకపోయినా ఆయన మాటలు మాత్రం నిరంతరం గుర్తుకువస్తూనే ఉన్నాయి ఆమెకు. ఆర్థిక సమస్యలు ఎదురవ్వడంతో బైక్ కొనాలనుకోవడం, నేర్చుకోవాలన్న తపన రెండూ కుదరలేదు. ఇప్పుడా రెండూ కుదిరాయంటున్నది నమ్రతా సింగ్. బైక్‌రైడింగ్‌తో దేశప్రజలకు సేవచేస్తున్నానంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నది.

నమ్రత స్వస్థలం ఛత్తీస్‌గడ్ అయినప్పటికీ ఉద్యోగపరంగా బెంగళూరుకు వచ్చింది. తండ్రి చనిపోయారు. తల్లి ప్రైవేట్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నది. ఆమెకు అక్క ఉంది. ఇప్పుడామె సెంట్రల్ గవర్నమెంట్‌లో పనిచేస్తున్నది. నమ్రత రాయ్‌పూర్‌లోని పండిట్ రవిశంకర్ శుక్లా యూనివర్సిటీలో ఫిజియోథెరపి కోర్సు చేసింది. తండ్రి లేకపోవడంతో ఆర్థిక సమస్యలను ఎదుర్కోవాల్సి వచ్చింది. చదువు అయ్యాక ఉద్యోగ ప్రయత్నాలు మొదలుపెట్టింది. 2013లో బెంగళూరులో ఉద్యోగం వచ్చింది. జీతంలో కొంత డబ్బు కుటుంబానికి ఇచ్చి మిగిలింది దాచుకున్నది. అప్పటి నుంచి పొదుపు చేయడం మొదలుపెట్టింది. బాగా చదువుకున్నది మంచి ఉద్యోగం చేస్తున్నది. కుటుంబానికి బాసటగా నిలబడింది. చిన్నప్పుడు తండ్రి చెప్పిన మాటలను స్ఫూర్తిగా తీసుకున్నది. అలా ఒకరోజు హాస్పిటల్‌కి వస్తున్న చాలామంది పేషెంట్స్‌ని గమనించింది. వారంతా క్యాన్సర్‌తో బాధపడతున్నవారే. అందులో ఎక్కువగా రొమ్ము క్యాన్సర్‌తో బాధపడుతున్న వారిని చూసి ఆమెకు బాధ కలిగింది. ఈ రోగాన్ని ఫీజియోథెరపిస్ట్ అయిన నమ్రత నయం యలేదు. కనీసం ఆపలేనా అనుకున్నది. దేశం బాగుండాలంటే ప్రజలు బాగుండాలి. అప్పుడే నాన్న ఆత్మకు శాంతి చేకూరుతుంది. క్యాన్సర్ అనే మహమ్మారిని ముందుగానే పసిగట్టేలా ప్రజలకు అవగాహన కల్పించాలి. దీంతోపాటు మరో రెండు విషయాలు కూడా చెప్పాలనుకున్నది నమ్రత.

ఈ మూడు అంశాలతో..

ఆరోగ్యం విషయంలో మూడు అంశాలు తప్పనిసరిగా తెలుసుకోవాలి. రొమ్ము, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై అవగాహన. నెలసరిలో అక్కరకొచ్చే కప్స్, మూడోది గుడ్ టచ్ – బ్యాడ్ టచ్. నెలసరికి వాడే శానిటరీ ప్యాడ్స్ భూమిలో కలిసిపోవడానికి చాలా ఏండ్లు పడుతుంది. తక్కువ ఖర్చు, ఏండ్ల తరబడి వాడేందుకు వీలుగా పర్యావరణానికి హాని కలిగించని కప్స్‌ను నెలసరికి వాడటం మంచిది. ఇకపోతే గుడ్ టచ్ – బ్యాడ్ టచ్.. తల్లిదండ్రులు ఉద్యోగ పరంగా ఆఫీసుకు వెళ్లి పిల్లల్ని బంధువుల వద్ద వదిలివెళ్తూ ఉంటారు. ఇదే అదునుగా కొందరు పిల్లలపై చేతులు వేయడం, అసభ్యకరంగా ప్రవర్తిస్తుంటారు. స్పర్శలో తేడాను చిన్న వయసులో పసిగట్టలేరు. ఈ మూడు అంశాలను ఎంచుకున్నది. బస్సులు, రైళ్లలో ప్రయాణం చేయాలంటే చాలా సమయం పడుతుంది. ఇలాంటి అవేర్‌నెస్‌లకు ఆమెకు ఎంతో ఇష్టమైన బైక్ రైడ్ సరైందని అనుకున్నది. దాచిన డబ్బుతో 2019 జులై 11న బైక్ కొన్నది. అది డామినార్ 400 భారీ బైక్.

యూట్యూబ్‌లో చూసి రైడ్

డామినార్ బైక్ బరువు 200 కిలోల వరకు ఉంటుంది. దానికి తోడు నమ్రత ధరించిన బట్టలు, షూస్, హెల్మెట్ మొత్తం కలిపి 9 కిలోల బరువు ఉంటుంది. దీనికి తోడు ఇంక లగేజ్ కూడా ఉంటుంది. అసలు నమ్రతకు బైక్ నడపడమే రాదు. ఎక్కడా శిక్షణ తీసుకోలేదు. యూట్యూబ్‌లో చూసి బైక్ నేర్చుకొంది. వీడియోలు చూసింది. ఖాళీ ప్రదేశం ఎంచుకొని ప్రాక్టీస్ చేసింది. మూడు, నాలుగు రోజుల్లో బైక్ నేర్చుకున్నది. కింద పడితే లేపడానికి టెక్నిక్స్ కూడా నేర్చుకున్నది. బండి మధ్యలో ఆగిపోతే చిన్న రిపేర్లు చేయడం ఎలానో తెలుసుకున్నది. ఒక రైడర్‌కు ఉండాల్సిన లక్షణాలన్నీ నమ్రతకు వచ్చాయి. 2019 సెప్టెంబర్ 1న బెంగళూరులో తన ప్రయాణం మొదలుపెట్టింది. తర్వాత గోవా, మహారాష్ట్ర, గుజరాత్, రాజస్తాన్, ఢిల్లీ, హిమాచల్ ప్రదేశ్ ఇలా ఇప్పటివరకు 14 రాష్ట్రాలు చుట్టొచ్చింది. కొన్నిరోజులు ఎండలు, మరికొన్ని రోజులు వర్షాలు ఇలా వాతావరణం మారుతూ ఉంటుంది. మంచుకొరికే చలిలో కూడా ప్రయాణం ఆపలేదు. స్కూల్, కాలేజ్, హాస్పిటల్స్, జైళ్లు ఇలా మహిళలు ఉండే ప్రతిచోటా ఆ మూడు అంశాలపై ఉపన్యాసాలిస్తున్నది. అందరికీ అర్థమయ్యేలా వివరిస్తుంది. ఈ విధంగా దాదాపు 2 లక్షల మంది మహిళలకు అవగాహన కల్పించింది. రోజూ 10 గంటల ప్రయాణంలో 300 నుంచి 500 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సిందే అంటున్నది. ఐదు నెలల్లో 18,200 కిలోమీటర్లు ప్రయాణించింది. రెండు, మూడు నెలలలో మిగిలిన రాష్ట్రాలు కవర్ చేస్తానంటున్నది.

సోషల్ సర్వీస్

బైక్‌రైడ్ ఇష్టమున్నవాళ్లు తప్పకుండా క్రీడారంగంలో రాణిస్తారు. అలాగే నమ్రతకు ఆటలు ఆడడమంటే చాలా ఇష్టమట. స్కూల్, కాలేజ్‌లో చాలా మెడల్స్ కూడా గెలుచుకున్నది. రన్నింగ్‌రేస్, వాలీబాల్, ఇటాలియన్ క్రికెట్, కబడ్డీ పోటీల్లో పాల్గొన్నది. కొన్ని మెడల్స్ కూడా గెలుచుకున్నది. వీటితోపాటు సోషల్‌సర్వీస్ కూడా చేస్తున్నది. చైల్డ్ హోమ్, వోల్డేజ్ హోమ్‌లో ఉండేవారికి ఉచితంగా ఫిజియోథెరపీ ట్రీట్‌మెంట్ చేస్తున్నది. ఏడేండ్ల నుంచి ఈ సేవకు పూనుకున్నది. ఆరోగ్య విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటుంది. కూడబెట్టుకున్నదంతా హాస్పిటల్‌కు పెట్టడం ఇష్టముండదు. బైక్‌రైడ్‌కు ముందు ఏడాదిపాటు జిమ్‌కు వెళ్లింది. దేనికైనా తట్టుకునేలా శరీరాన్ని మార్చుకున్నది. అప్పర్‌బాడీపై 100 కిలోల బరువు, లోయర్ బాడీపై 150 కిలోల బరువును సులువుగా లేపుతుంది. ఎక్కడికెళ్లినా లోకల్‌ఫుడ్‌ని ఎంచుకుంటున్నది. ప్రాంతాలు మారేకొద్దీ ప్రజల కట్టుబాట్లు, వారి ఆచారాలు అన్నీ భిన్నంగా ఉంటాయి. వారితో మాట్లాడటం వల్ల తెలియని విషయాలు తెలుసుకుంటున్నది.

...✍ సరస్వతి వనజ

పాలమ్ స్పోర్ట్స్‌క్లబ్.. అంతర్జాతీయ కబడ్డీకి అడ్డా!

కష్టాల సుడులను ఎదురీదినవారే.. విజయ ప్రవాహాన్ని ఆస్వాదిస్తారు. అలాంటి వారిలో ముందుంటారు కబడ్డీ కోచ్ నీలం సాహు. కారణం.. ఆమె శిక్షణ ఇచ్చిన క్రీడాకారిణులు నేడు అంతర్జాతీయ కబడ్డీలో విజయవంతంగా రాణిస్తున్నారు. దేశానికి పేరు ప్రఖ్యాతులు తెస్తున్నారు.

కబడ్డీ మన దేశపు క్రీడ. పురుషుల కబడ్డీలో ఇండియాది తిరుగులేని ఆధిపత్యం. మహిళా కబడ్డీలోనూ అదే జోరు. అంతర్జాతీయ వేదికలపై ధీరత్వంతో ప్రత్యర్థులను మట్టికరిపిస్తున్న మన మహిళా కబడ్డీకి.. ఎంతో నేర్పు, నైపుణ్యం కలిగిన క్రీడాకారిణులను పంపిస్తున్నది మాత్రం 'పాలమ్ స్పోర్ట్స్ క్లబ్'. అక్కడ మట్టిలో మాణిక్యాలను తయారు చేసేది మాత్రం అజయ్, నీలం దంపతులు. ఇప్పటి వరకు ఈ క్లబ్ నుంచి 14 మంది యువతులను అంతర్జాతీయ కబడ్డీ జట్టుకు పంపించారంటే.. వారిలో ఉన్నకసి, కబడ్డీపై ప్రేమ ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చు. ఢిల్లీకి చెందిన పీఈటీ నీలం సాహుకు చిన్ననాటి నుంచే కబడ్డీపై మక్కువ. అందుకే భర్త సహకారంతో సొంతంగా కబడ్డీ క్లబ్‌ను ఏర్పాటు చేశారు. దాని పేరే 'పాలమ్ కబడ్డీ క్లబ్' ఇది దేశంలోని ఏకైక మహిళా కబడ్డీ క్లబ్. హర్యానాకు చెందిన పేదింటి యువతులను, కబడ్డీపై ప్రేమ ఉన్నవారిని ఎంపిక చేసుకొని.. ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు నీలం సాహు. ఈ క్లబ్ నుంచి జిల్లా, రాష్ట్ర, జాతీయ కబడ్డీ పోటీల్లో ప్రైవేట్‌గా పాల్గొంటూ కప్పులు, మెడల్స్ కొల్లగొడుతున్నారు నీలం సాహు దంపతులు. అలా జాతీయ కబడ్డీలో ప్రతిభ చూసి.. అంతర్జాతీయ పోటీలకు జాతీయ జట్టు తరపున ప్రాతినిధ్యం వహించేలా కఠిన శిక్షణ ఇస్తున్నారు నీలం. ఈ క్లబ్ నుంచే 14 మంది క్రీడాకారిణులు జాతీయ జట్టు తరపున అంతర్జాతీయ వేదికలపై అదరగొట్టారు. వారంతా అగ్రశ్రేణి క్రీడాకారిణులుగా వెలుగొందారు. మొదట్లో క్లబ్ ఏర్పాటుకు సరైన వసతులు లేకపోయినా.. నీలం దంపతులే సొంతంగా డబ్బులు ఖర్చు పెట్టి అన్ని వసతులు సమకూర్చారు. మంచి వసతి, స్పోర్ట్స్ షూ, ప్రోటీన్స్‌తో కూడిన ఆహారం, మ్యాట్స్.. ముఖ్యంగా వారి భద్రత, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి కన్నబిడ్డల్లా చూసుకుంటున్నారు. అందుకే ఈ క్లబ్ నుంచి వచ్చిన ఏ క్రీడాకారిణికి అయినా.. ఆటలో, ఆలోచనలో, నేర్పులో ఓ పరిణితి ఉంటుంది. భవిష్యత్ మహిళా కబడ్డీకి ఆశాదీపంగా ఉన్న 'పాలమ్ స్పోర్ట్స్ క్లబ్' నుంచి మరింతమంది మాణిక్యాలు రావాలని ఆశిద్దాం.

ఆవలింత మంచిదేనా?

- గర్భంలో ఉండగానే శిశువుకు ఆవలింత మొదలవుతుంది. 11 వారాల వయసున్న గర్భస్థ శిశువు కూడా ఆవలిస్తుందని అధ్యయనాలు చెబుతున్నాయి.
- నిద్ర ముంచుకు వస్తుందని తెలుపడమే కాదు.. అలసిపోయిన శరీరాన్ని రీఫ్రెష్ చేసేందుకు కూడా ఆవలింత వస్తుందట. ఈ ఆవలింతతో శరీరానికి ఉండే లేజీనెస్ పోతుంది.
- బోర్ కొట్టినప్పుడు, నిద్ర ముంచుకు వచ్చినప్పుడు ఆవలింత వస్తుంది. బుక్స్ చదివేటప్పుడు చాలామంది ఆవలిస్తూ ఉంటారు. కానీ ఆసక్తికరంగా ఏదైనా పనిచేస్తున్నప్పుడు మాత్రం ఆవలింతలు రావు.
- ఆవలించడం వల్ల మెదడుకు రక్త ప్రసరణ బాగా జరిగి మెదడు మరింత షార్ప్‌గా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఎక్కువ ఆవలింతలు వస్తున్నాయంటే దానర్థం మెదడు తనని తాను యాక్టివ్‌గా ఉంచుకోవడానికి ప్రయత్నిస్తుందని అర్థం చేసుకోవాలని వైద్యులు అంటున్నారు..
- సాధారణంగా అలసట చెందినప్పుడు, విసుగు చెందినప్పుడు మెదడు ఉష్ణోగ్రత పెరుగుతుంది. ఆ సమయంలో మెదడు చల్లటి గాలిని కోరుకుంటుంది. మెదడును చల్లబరిచేందుకు ఉత్తేజాన్ని ఇచ్చేందుకు ఆవలింత దోహదం చేస్తుంది. ఆవలింత ద్వారా మెదడు రీఫ్రెష్ అవుతుంది.

మానసిక సౌందర్యమే ముఖ్యం

- దాపరికం లేకుండా మాట్లాడాలి. చెప్పదలచుకొన్న విషయాల్ని సూటిగా వెల్లడించాలి. పెదాల మీద చిరునవ్వును ఎప్పుడూ చెరగనీయకూడదు. అందరితో స్నేహంగా ఉండాలి.
- డిజైనింగ్ దుస్తులు వాడలేకపోయినా శుభ్రంగా ఉన్న దుస్తులు ధరిస్తే చాలు. మాట్లాడే వ్యక్తి కళ్లలోకి సూటిగా చూడడం అలవాటు చేసుకోవాలి. ఎదుటి వారు చెప్పే దాన్ని పూర్తిగా విని, ఆ తర్వాత మనోభావాలను వ్యక్తీకరించాలి.
- ఒకరితో మాట్లాడుతున్నప్పుడు మరొకరిని పొగడకూడదు. లేదా నిందించకూడదు. మాటల్లో వ్యక్తం కాని విషయాల్ని సున్నితమైన బాడీ లాంగ్వేజ్ ద్వారా చెప్పాలి. చిన్న, పెద్ద తేడాలేకుండా అందరిపట్ల గౌరవ మర్యాదలు ప్రదర్శించాలి.
- చేసే పని ఏదైనా క్రమశిక్షణను పాటించాలి. పూర్తి నిబద్ధతతో పనిపూర్తి చేయాలి. అవసరమైనప్పుడు మృదుభాషణతో ఎదుటి వారి స్పందనను అంచనా వేసి దాన్ని బట్టి మనసులోని భావాలను వెల్లడించాలి.
- అవతలివారు మనతో మాట్లాడటం ఓ ఆనందకరమైన విషయంగా పరిగణించేలా నడుచుకోవాలి. ఉన్నంతలో పోషక ఆహారం తీసుకుంటూ రోజూ వ్యాయామం చేయాలి. ఎల్లప్పుడూ పెదాలపై చిరునవ్వు ఉండాలి.

చాలా మంది అందం కోసం విశ్వ ప్రయత్నాలు చేస్తుంటారు. ఎంతో డబ్బు ఖర్చు పెడుతుంటారు. కానీ మెరిసే చర్మం ఒక్కటే అందం కాదు. మానసిక సౌందర్యమూ అందమే అంటున్నారు తత్వవేత్తలు. మానసిక అందాన్ని రెట్టింపు చేసుకునేందుకు కొన్ని చిట్కాలు.

నాలుకను చూసి వ్యాధి నిర్ధారణ

జ్ఞానేంద్రియాల్లో ముఖ్యమైంది నాలుక. మాట్లాడాలన్నా, రుచిచూడాలన్నా, ఆహారాన్ని నమిలి మింగాలన్నా నాలుక సాయం ఎంతో అవసరం. అయితే డాక్టర్లు నాలుకను చూసి కూడా జబ్బు తీవ్రతను, రాబోయే జబ్బులను చెప్పగలరు. మనమూ నాలుకను చూసి అనారోగ్యాన్ని చెప్పొచ్చు. ఎలాగంటే?

- విపరీతమైన వాంతులు, విరేచనాల వల్ల శరీరంలోని నీరు బయటికి పోయి 'డీహైడ్రేషన్' బారిన పడుతుంటాం. ఈ సందర్భంలో ఎన్ని నీళ్లు తాగినా నాలుక పొడిబారినట్లు అనిపిస్తుంది. పిల్లల్లో, వృద్ధుల్లో ఈ మార్పు మరింత స్పష్టంగా కనిపిస్తుంది. భయం, ఆందోళన, సైనసైటిస్, కొన్ని మానసిక సమస్యల వల్ల కూడా నాలుక పొడిబారవచ్చు.
- కొందరి నాలుక నోట్లో పట్టనంత పెద్దదిగా మారుతుంది. దీన్ని వైద్య పరిభాషలో మాక్రోగ్లాసియా అంటారు. ఎదుగుదల హార్మోన్ల ఉత్పత్తి అధికంగా ఉండటం, ముదిరిన థైరాయిడ్ సమస్య ఈ లక్షణానికి ప్రధాన కారణాలు. కొన్నిసార్లు క్యాన్సర్ కణతులు, ఎలర్జీ కూడా ఈ లక్షణాలకు మూలం కావచ్చు.
- ఒంట్లో ఇనుము, నాయిసిన్ వంటి బీ కాంప్లెక్స్ విటమిన్లు తగ్గినప్పుడు నాలుక నున్నగా అయిపోతుంది. యాంటీ బయాటిక్స్, ఎసిడిటీ మందుల వాడకం వల్ల నాలుక నల్లబడే అవకాశం ఉంది. నాలుక నున్నగా అయిపోయినప్పుడు పోషకాలు, ఇనుము ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాల్సి ఉంటుంది.
- కొందరికి విటమిన్ బి 12 లోపం వల్ల నాలుక మీద నల్లమచ్చలు రావచ్చు. మరికొందరికి కాఫీ, నలుపురంగులో నల్లమచ్చలు వస్తుంటాయి. అయితే మానసికి ఒత్తిడిని ఎదుర్కొంటున్న పిల్లలు, నిద్రలేమి బాధితులు, వ్యక్తిగత సమస్యల బాధితుల్లో నాలుకమీద నంజు పొక్కులు కనిపిస్తాయి. కానీ ఇలా మచ్చలు కనిపిస్తే తప్పకుండా వైద్యున్ని సంప్రదించాలి. ఈ మచ్చలు క్యాన్సర్‌కు దారి తీసే అవకాశం ఉంది.

- **మూడింట రెండొంతుల మంది మహిళల్లో ముఖ్యంగా గర్భిణుల్లో రక్తహీనత వల్ల ముదురు గులాబీ రంగులో ఉండాల్సిన నాలుక పాలిపోయి కనిపిస్తుంది. నాలుకపాలిపోతే రక్తహీనత ఉన్నట్లుగా గుర్తించి తగిన మందులు వాడాలి. తగిన ఆహారం తీసుకోవాలి.**

'ఈ సినిమాలో నలుగురు కథానాయికలకు వేర్వేరు కథలుంటాయి. ప్రేమ, అనుబంధాలు, పెళ్లి గురించిన అంశాలను చర్చించే చిత్రమిది. నేను చేసిన స్మిత పాత్ర నా నిజజీవితానికి దగ్గరగా ఉంటుంది' అని చెప్పింది కేథరిన్. ఆమె ఓ కథానాయికగా విజయ్ దేవరకొండ సరసన నటిస్తున్న చిత్రం 'వరల్డ్ ఫేమస్ లవర్'. క్రాంతిమాధవ్ దర్శకుడు. వల్లభ నిర్మాత. ఈ నెల 14న ప్రేక్షకులముందుకురానుంది. ఈ సందర్భంగా కేథరిన్ పాత్రికేయులతో ముచ్చటించింది.

ప్రేమపై నమ్మకం ఉంది!

ఈ సినిమాలో ఉన్న నలుగురు నాయికలకు కథానుగుణంగా సమప్రాధాన్యత ఉంటుంది. ఇందులో నేను బొగ్గుగనిలో ఉద్యోగం చేసే అమ్మాయిగా కనిపిస్తాను. ఆధునిక ఆలోచనలతో స్వతంత్ర వ్యక్తిత్వాన్ని కలిగిన మహిళగా నా పాత్ర చిత్రణ శక్తివంతంగా ఉంటుంది. కోల్‌మైనింగ్ ప్రాంతంలో కథానాయకుడు విజయ్‌తో నాకున్న అనుబంధం ఏమిటి? అతని జీవితంపై నా ప్రభావం ఎంత అన్నది తెరపై చూస్తేనే బాగుంటుంది. మిగతా ముగ్గురు కథానాయికలతో నా కాంబినేషన్‌లో ఎలాంటి సన్నివేశాలు ఉండవు. ఈ చిత్రంలో నలుగురు కథానాయికలకు భిన్నమైన నేపథ్యాలు, కథలుంటాయి. విజయ్ దేవరకొండతో పనిచేయడం చక్కటి అనుభూతినిచ్చింది. సెట్స్‌లో ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటూ పనిలో పర్‌ఫెక్షన్ కనబరచాలని తపిస్తాడు. వ్యక్తిగతంగా నేను బాక్సాఫీస్ లెక్కలను పట్టించుకోను. నా నటన బాగుందని పేరొస్తే చాలనుకుంటాను. ఇద్దరు ముగ్గురు నాయికల సినిమాల్లో నటించడానికి నాకు ఎలాంటి అభ్యంతరాలు లేవు. సవాలుతో కూడిన పాత్రల ద్వారా ప్రేక్షకుల అభిమానం సొంతం చేసుకోవాలనుకుంటున్నా. ప్రేమపై నాకు నమ్మకం ఉంది. ఒకరినొకరు అర్థం చేసుకుంటే ప్రేమప్రయాణం అందంగా సాగిపోతుంది. 'వరల్డ్ ఫేమస్ లవర్' నా కెరీర్ విభిన్న చిత్రంగా నిలిచిపోతుందనే విశ్వాసం ఉంది.

ద్విపాత్రాభినయంలో మహేష్‌బాబు?

ఇటీవల విడుదలైన 'సరిలేరు నీకెవ్వరు' చిత్రంతో మంచి విజయాన్ని అందుకున్నారు మహేష్‌బాబు. ఆయన తదుపరి సినిమా గురించి ఆసక్తికరమైన వార్తలు వెలువడుతున్నాయి. వంశీపైడిపల్లి దర్శకత్వంలో దిల్‌రాజు నిర్మాతగా మహేష్‌బాబు తదుపరి సినిమా చేయబోతున్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన స్క్రిప్ట్‌ను సిద్ధం చేసే పనిలో ఉన్నారు వంశీపైడిపల్లి. ఇందులో మహేష్‌బాబు ద్విపాత్రాభినయంలో నటించనున్నారని తెలుస్తున్నది. పూర్తి వైరుధ్యమున్న రెండు భిన్న పాత్రల్లో ఆయన కనిపిస్తారని అంటున్నారు. గ్యాంగ్‌స్టర్‌గా ఓ పాత్ర ఉంటుందని సమాచారం. ఈ చిత్రాన్ని ఈ వేసవిలో సెట్స్‌మీదకు తీసుకొచ్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది.

నాగశౌర్య యాక్షన్ హీరోగా ఎదిగాడు!

రమణతేజ, శంకర్‌ప్రసాద్, ఉషా, నాగశౌర్య, బుజ్జి

'సినిమా చూసిన ప్రతి ఒక్కరూ బాగుందంటున్నారు. పాజిటివ్ మౌత్‌టాక్ వల్ల సినిమా మరింత మందికి చేరువైంది. నాతో ఉత్తమ చిత్రాన్ని తీసినందుకు అమ్మకు కృతజ్ఞతలు' అన్నారు నాగశౌర్య. ఆయన కథానాయకుడిగా నటించిన 'అశ్వత్థామ' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. రమణతేజ దర్శకుడు. ఉషా ముల్పూరి నిర్మాత. శనివారం హైదరాబాద్‌లో సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మాత మాట్లాడుతూ 'శౌర్య కెరీర్‌లోనే భారీ ప్రారంభ వసూళ్లు సాధించిన చిత్రమిది. శౌర్య నటన, పోరాట ఘట్టాల్లో కనబరచిన కొత్తదనం బాగుందని ప్రశంసిస్తున్నారు. ముమ్ముందు మా సంస్థలో మరిన్ని మంచి సినిమాలు అందిస్తాం' అన్నారు. 'నాగశౌర్యను కొత్త కోణంలో ప్రజెంట్ చేసిన సినిమా ఇదని అందరూ చెబుతుంటే ఆనందంగా ఉంది. నా తొలి చిత్రం ఈ స్థాయి విజయాన్ని సొంతం చేసుకోవడం ఆనందంగా ఉంది' అని దర్శకుడు తెలిపారు. లైన్ ప్రొడ్యూసర్ బుజ్జి మాట్లాడుతూ 'కథలోని వైవిధ్యం, నాగశౌర్య పర్‌ఫార్మెన్స్ బాగుందని అందరూ మెచ్చుకుంటున్నారు. శౌర్య కెరీర్‌లో ఇదొక మైలురాయిలా చెప్పవచ్చు' అన్నారు. 'నాగశౌర్య అందించిన కథ నన్ను ఆశ్చర్యానికి గురిచేసింది. సున్నితమైన సబ్జెక్ట్‌ను చక్కటి స్క్రీన్‌ప్లే దర్శకుడు అద్భుతంగా డీల్ చేశాడు. ఈ సినిమాతో నాగశౌర్య యాక్షన్ హీరోగా ఎదిగాడు' అని శరత్‌మరార్ చెప్పారు.

అనూప్, మున్నా, ఎస్వీబాబు, ప్రదీప్, అమృత, చంద్రబోస్

చంద్రబోస్ మనసుతో మ్యాజిక్ చేశారు

'మంచి సినిమా చేశామనే నమ్మకాన్ని అందరి ముఖాల్లోని నవ్వు చాటిచెబుతున్నది. 'నీలి నీలి ఆకాశం' సాంగ్ వీడియో చూసి అద్భుతంగా ఉందని ప్రశంసించి తానే స్వయంగా సామాజిక మాధ్యమాల ద్వారా విడుదల చేశారు హీరో మహేష్‌బాబు. ఆయన విడుదల చేయడం వల్లే ప్రపంచంలోని తెలుగు వారందరికి ఈ పాట చేరువైంది' అని అన్నారు ప్రదీప్ మాచిరాజు. ఆయన హీరోగా పరిచయమవుతున్న చిత్రం '30 రోజుల్లో ప్రేమించటం ఎలా?'. ఎస్వీబాబు నిర్మాత. అమృత అయ్యర్ కథానాయిక. మున్నా దర్శకత్వం వహించారు. బుధవారం హైదరాబాద్‌లో 'నీలి నీలి ఆకాశం..' వీడియోగీతాన్ని చిత్రబృందం ప్రదర్శించింది. చంద్రబోస్ సాహిత్యాన్ని అందించిన ఈ పాటకు అనూప్ రూబెన్స్ స్వరాల్ని సమకూర్చారు. సిధ్‌శ్రీరామ్, సునీత ఆలపించారు. ప్రదీప్ మాచిరాజు మాట్లాడుతూ ' చంద్రబోస్ పెన్నుతో కాకుండా మనసుతో మ్యాజిక్ చేశారు. అందువల్లే పాట సెన్సేషన్ అయ్యింది. ప్రతి చోట ఇదే పాట వినిపిస్తుంది. త్వరలో సినిమాను విడుదలచేస్తాం' అని తెలిపారు. ఈ సినిమాకు చంద్రబోస్ సాహిత్యం, అనూప్ రూబెన్స్ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయని దర్శకుడు మున్నా పేర్కొన్నారు. చంద్రబోస్ మాట్లాడుతూ 'పాటకు విజయోత్సవం జరగడం ఇదే తొలిసారి. ఇందులో నేను భాగస్వామిని కావడం గర్వంగా ఉంది. ఈ పాట విని 'మీ కీర్తి కిరీటంలోని ఎన్నో కలికితురాళ్లలో ఇదొక కలికితురాయి' అని ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ప్రశంసించారు. సుకుమార్, హరీష్‌శంకర్ అభినందించడం ఆనందంగా ఉంది' అని తెలిపారు.

శ్రీదేవి నా అభిమాన నటి

గరీమాసింగ్

'శ్రీదేవి నా అభిమాన నటి. చిన్నతనం నుంచి ఆమె సినిమాలు చూస్తూ పెరిగాను. కళ్లతోనే భావాలను పలికించే తీరు నచ్చుతుంది. ఆమె స్ఫూర్తితోనే నటినయ్యాను' అని తెలిపింది గరీమా సింగ్. ఆమె ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'ఒక చిన్న విరామం'. సంజయ్ వర్మ, పునర్నవి భూపాలం, నవీన్ ప్రధాన పాత్రల్ని పోషిస్తున్నారు. సందీప్ చేగూరి దర్శకనిర్మాత. ఈ నెల 14న విడుదలకానుంది. గరీమాసింగ్ పాత్రికేయులతో ముచ్చటిస్తూ 'ప్రేమ, ద్వేషం, క్రైమ్ థ్రిల్లింగ్ అంశాలతో ముడిపడిన చిత్రమిది. ఓ ప్రయాణం కొంత మంది జీవితాల్ని ఎలాంటి మలుపులు తిప్పిందనేది ఆకట్టుకుంటుంది. ఇద్దరు వ్యక్తులను ప్రేమించే యువతిగా భిన్న పార్శ్వాలతో వైవిధ్యంగా నా పాత్ర ఉంటుంది' అని తెలిపింది.

ఐదుగురు వ్యక్తుల కథ

మధుసూదన్, వైభవీజోషి, సునీల్

వైభవీజోషి, శ్రీజిత ఘోష్, మధుసూదన్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'మీనా బజార్'. రానా సునీల్ కుమార్ సింగ్ దర్శకుడు. నాగేంద్ర సింగ్ నిర్మాత. ఈ చిత్ర గీతాలు శుక్రవారం విడుదలయ్యాయి. ఈ సందర్భంగా చిత్ర దర్శకనిర్మాత మాట్లాడుతూ 'బజార్‌లో అమ్మేవారు, కొనేవారు ఉంటారు. ఐదు ప్రధాన పాత్రల ఆధారంగా ఈ కథను రాసుకున్నా. ప్రతి మనిషిలో ఇగో ఉంటుంది. అలాంటి ఐదు పాత్రలు కలిస్తే ఎలా ఉంటుందన్నదే చిత్ర ఇతివృత్తం. ఆద్యంతం థ్రిల్‌ని పంచే సినిమా ఇది' అన్నారు. 'క్లైమాక్స్ వరకు ఈ సినిమాలోని మలుపు ఏమిటో ఎవరూ ఊహించలేరు. నన్ను సీరియల్స్‌లో ఆదరించారు. సినిమాల్లో కూడా మీ సపోర్ట్ కావాలి' అని హీరో మధుసూదన్ కోరారు. సినిమా టైటిల్ ఆసక్తికరంగా ఉందని సీనియర్ నటి దివ్యవాణి చెప్పింది. ఈ కార్యక్రమంలో హేమ, త్రినాథ్‌రావు నక్కిన తదితరులు పాల్గొన్నారు.



నమస్తే తెలంగాణ
సంపద
[కరీంనగర్]
శనివారం 8 ఫిబ్రవరి 2020

అనుమతుల్లో ఆలస్యం ఉండదిక!



క్రెడాయ్ తెలంగాణ ఛైర్మన్ గుమ్మి రాంరెడ్డి

నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించడానికి తెలంగాణ ప్రభుత్వం విప్లవాత్మక నిర్ణయాల్ని తీసుకుంటుందని.. కొత్త మున్సిపల్ చట్టం నిర్మాణ రంగానికి ప్రయోజనం కలుగుతుందని.. ప్రజలకు ఉపయోగపడుతుందని క్రెడాయ్ తెలంగాణ ఛైర్మన్ గుమ్మి రాంరెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత.. ఈ రంగం ఎదుర్కొంటున్న సమస్యలన్నింటికీ సీఎం కేసీఆర్ ఏకకాలంలో పరిష్కారం చూపెట్టారని ఆయన గుర్తు చేశారు. టీఎస్ బీపాస్ ద్వారా 21 రోజుల్లో ఇంటి అనుమతిని మంజూరు చేసే విధానం దేశంలోనే ఇప్పటివరకూ లేదన్నారు. ఇది అమల్లోకి వచ్చాక, తెలంగాణ రాష్ట్రం అడుగుజాడల్లో ఇతర రాష్ట్రాలు పయనిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. దీంతో, తెలంగాణ రియల్ రంగం స్థితిగతుల్లో సమూల మార్పులు చోటు చేసుకుంటాయని తెలిపారు. అనుమతులు సులభంగా లభిస్తే.. నిర్మాణ రంగానికి ప్రయోజనం కలగడంతో బాటు కొనుగోలుదారులకు తక్కువ రేటుకే ఫ్లాట్లు లభిస్తాయన్నారు. అవినీతికి పాల్పడితే ఉద్యోగుల్ని విధుల్లో నుంచి సస్పెండ్ చేయడం బదులు శాశ్వతంగా తొలగించేందుకు కఠిన చట్టాలను రూపొందిస్తామని మంత్రి కేటీఆర్ హెచ్చరికలు జారీ చేశారని.. దీంతో అనుమతుల ఆలస్యం తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందన్నారు.

▪ ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరాశపర్చిందని, నిర్మాణ రంగాన్ని నీరుగార్చేలా ఉందని అభిప్రాయపడ్డారు. దేశవ్యాప్తంగా నిర్మాణ సంస్థల నిధుల కొరతను పరిష్కరిస్తామోనని ఎదురు చూసినా.. పట్టించుకోలేదన్నారు. ఆలస్యమైన వాణిజ్య సముదాయాల కోసం రూపొందించిన ప్రాజెక్టు రుణాల ప్రారంభ తేదీని రిజర్వు బ్యాంక్ మరో ఏడాది దాకా పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నదని అన్నారు. మౌలిక సదుపాయలరహిత రంగానికిచ్చే రుణాలకు అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకోవడం మంచిదే అయినప్పటికీ, దీని వల్ల కలిగే ప్రయోజనం గురించి తెలియాలంటే మరికొంత సమయం పడుతుందన్నారు.

ఉపయోగపడని నిర్ణయాలు..

ఆదాయ పన్ను సెక్షన్ 43 సీఏ కింద ఎవరైనా ఒక ఇల్లు లేదా ఫ్లాట్ కొనుగోలు చేస్తే.. సేల్ డీడ్, ప్రభుత్వం నిర్దేశించిన మార్కెట్ విలువ మధ్య వ్యత్యాసం ఐదు శాతం కంటే ఎక్కువుంటే పన్ను కట్టాల్సి ఉంటుంది. ఈ ఐదు శాతాన్ని కాస్త పదిశాతానికి పెంచుతూ బడ్జెట్‌లో చిన్న మార్పు చేశారు. ఇదివరకే నమోదు చేసుకుని, అసంపూర్తిగా ఉన్న మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల్ని పూర్తి చేసేందుకు మరో ఏడాది వరకూ గడువును పెంచేశారు. అయితే, ఈ రెండు నిర్ణయాల వల్ల నిర్మాణ రంగానికి పెద్దగా ఉపయోగమేమీ లేదన్నారు. తెలంగాణ రాష్ట్రం తప్ప దేశంలోని ఇతర నగరాల్లో ఇండ్ల అమ్మకాలు పెద్దగా జరగడం లేదు. ఆయా నగరాల్లో మార్కెట్ సానుకూలంగా లేదు. ఈ క్రమంలో అమ్మకాల్ని పెంచడానికి ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం శోచనీయమన్నారు.

అల.. అశోకామైసన్‌లో..

లగ్జరీ గృహాల్లో నివసించాలని కలలు కనేవారికి అశోకా బిల్డర్స్ అందించే చక్కటి ఆప్షన్.. అ-లా-మైసన్. కొంపల్లిలో రూపుదిద్దుకున్న ఈ పాజెక్టును చూస్తే ఎవరైనా ఎగిరి గంతేయాల్సిందే. రిసార్టును తలపిస్తూ.. నివాసితులకు ప్రశాంతతను కలిగిస్తూ.. కొంపల్లిలో అత్యాధునికంగా ముస్తాబైన ప్రాజెక్టే.. అ-లా- మైసన్.

అశోకా బిల్డర్స్ వద్ద విల్లా కొనుగోలు చేస్తే భవిష్యత్తులో ఎలాంటి బాదరాబందీల్లుండవని కొనుగోలుదారులు భావిస్తుంటారు. అందుకే, అశోకా సంస్థ ఎక్కడ ప్రాజెక్టును ప్రారంభించినా తమ ప్రత్యేకతను చాటి చెబుతుంది. కొంపల్లిలో దాదాపు 65 ఎకరాల్లో నిర్మించిన అ-లా-మైసన్ ప్రాజెక్టును చూస్తే ఈ విషయం ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. జాతీయ రహదారులు, ఓఆర్ఆర్‌తో చక్కని రవాణా అనుసంధానం కలిగిన కొంపల్లిలో చేపట్టారు. ఇక్కడ్నుంచి సుచిత్రా సర్కిల్‌కు సులువుగా చేరుకోవచ్చు. దీనికి సమీపంలో అధిక సంఖ్యలో వాణిజ్య సముదాయాలు, షాపింగ్ మాళ్లు, స్కూళ్లు, కాలేజీలు, రెస్టారెంట్లు ఏర్పాటయ్యాయి. ఓఆర్ఆర్, డీఆర్ఎస్, డీపీఎస్, జైన్ ఇంటర్నేషనల్ స్కూళ్లతో పాటు బాలాజీ, హర్ష వంటి హాస్పిటల్స్ అందుబాటులో ఉన్నాయి. ఎంఎంటీఎస్, మెట్రో రైలు వంటి రవాణా సౌకర్యం ద్వారా తక్కువ సమయంలోనే నగరానికి చేరుకోవచ్చు.

ఎంతెంత దూరం?

అ-లా-మైసన్ నుంచి ఓఆర్ఆర్ కేవలం నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఇక్కడ్నుంచి ప్యారడైజ్ పదమూడు కిలోమీటర్లు, జేఎన్‌టీయూ నుంచి 14 కి.మీ, హైటెక్‌సిటీకి 20 కి.మీ. దూరంలో ఏర్పాటైంది. ఈ ప్రాజెక్టులో అన్ని రకాల ఆధునిక సదుపాయాలు కలిగి ఉండటం విశేషం.

క్లబ్‌హౌస్ ప్రధాన ఆకర్షణ..

ఈ ప్రాజెక్టులో నిర్మిస్తున్న క్లబ్ హౌస్‌ను ఎంతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దుతున్నారు.

- 20 వేల చ.అ విస్తీర్ణంలో పూర్తి స్థాయిలో ఏసీ సౌకర్యం
- కిడ్స్‌పూల్‌తో కూడిన స్విమ్మింగ్‌పూల్
- ఆధునిక జిమ్, యోగా, మెడిటేషన్ హాల్, స్పా అండ్ సెలూన్
- కాఫీ షాప్, లాంజ్ ▪ లైబ్రరీ, మీటింగ్ రూం
- ఇండోర్ స్క్వాష్ అండ్ బ్యాడ్మింటన్ కోర్టు
- అవుట్‌డోర్ టెన్నిస్, బాస్కెట్‌బాల్, వాలీబాల్ కోర్టులు
- యాంఫీథియేటర్, బాంకెట్ హాల్, పార్టీ లాంజ్

65 ఎకరాల్లో సూపర్ ప్రాజెక్టు

ఆధునిక నిర్మాణాల్లో నివసించాలని కోరుకునేవారి కోసం 65 ఎకరాల్లో ప్రీమియం విల్లాస్ కమ్యూనిటీని తీర్చిదిద్దుతున్నాం. 65 శాతం ఓపెన్ స్పేస్, 35 శాతం బిల్టప్ ఏరియాగా నిర్మిస్తున్నాం. 10 ఎకరాల్లో పార్కులు, లంగ్ స్పేసెస్‌కు కేటాయించాం. వంద శాతం పవర్ బ్యాకప్ ఉంటుంది. అతిథులకు ప్రత్యేక రూములు, సూపర్ మార్కెట్, ఫార్మసీ వంటివి అందుబాటులో ఉంటాయి.

– ఎన్. జైదీప్ రెడ్డి, డైరెక్టర్, అశోకా బిల్డర్స్

క్రెడాయ్ ప్రాపర్టీ షో గ్రాండ్ సక్సెస్

జనవరి 31 నుంచి ఫిబ్రవరి 2 వరకూ హైటెక్స్‌లో జరిగిన క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షో విజయవంతంగా ముగిసింది. ఈ మేరకు సంఘ సభ్యులంతా సంతోషం వ్యక్తం చేస్తున్నారు. మూడు రోజుల పాటు జరిగిన సదస్సులో ఐటీ, ఐటీఈఎస్, ఫార్మా వంటి రంగాలకు చెందిన సందర్శకులు అధిక సంఖ్యలో విచ్చేశారని క్రెడాయ్ ప్రతినిధులు అంటున్నారు. అల్ట్రా లగ్జరీ ఫ్లాట్లు, విల్లాలను కొనడంపై అధిక ఆసక్తి చూపెట్టారని చెబుతున్నారు. దాదాపు రెండున్నర నుంచి మూడు కోట్లలోపు బడ్జెట్‌లో విల్లాలు, ఫ్లాట్లను కొనాలనుకున్న వారే ఎక్కువగా ప్రాపర్టీ షోలకు విచ్చేస్తుంటారని క్రెడాయ్ అంచనా వేసింది. ప్లాట్లను కొనుగోలు చేయాలనుకునేవారి శాతమూ ఎక్కువే ఉన్నది.

▪ కొందరు కొనుగోలుదారులేం చేస్తుంటారంటే.. అప్పటికే బయట తాము కొనాలనుకున్న ప్లాట్లకు సంబంధించిన పూర్తి సమాచారం తెలిసినప్పటికీ, ఏదో ఒక రాయి తీసి ప్రకటించకపోతారా? అనే ఆలోచనతో ప్రాపర్టీ షోలకు విచ్చేసేవారూ ఎక్కువగా ఉంటారని క్రెడాయ్ అంచనా వేస్తున్నది. ధర విషయంలో భేరమాడటానికి అవకాశం ఉంటుందా? ఇంకాస్త మంచి లొకేషన్‌లో ప్రాజెక్టులు ఏమైనా ఉన్నాయా? మంచి సదుపాయాలు, మెరుగైన వసతులు వంటివి ఉపయోగంలో ఉన్నాయా? వంటి విషయాల్ని తెలుసుకోవడానికి ఈ ప్రాపర్టీ షో చాలా ఉపయోగపడిందని పలువురు డెవలపర్లు చెబుతున్నారు. క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షోలో మూడు రోజుల కలిపి యాభై వేలకు పైగా సందర్శకులు విచ్చేశారు. ఒక్కో స్టాల్‌లో దాదాపు 1500 నుంచి 2000 మంది సందర్శకులు రిజిస్టర్ చేసుకున్నారని తెలిసింది.

▪ క్రెడాయ్ హైదరాబాద్ ప్రాపర్టీ షోలో ఈసారి సందర్శకులకు ట్యాగ్ విధానాన్ని అమలు చేశారు. వచ్చేసారి మరో అడుగు ముందుకేసి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సాయంతో ఫేషియల్ రికగ్నైజేషన్ టెక్నాలజీని వాడుకోవాలన్న ఆలోచనలున్నాయని సంఘం ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. దీని వల్ల సందర్శకుల విషయంలో మరింత స్పష్టత వచ్చే అవకాశమున్నదని తెలిపారు.

రూ.16 కోట్ల జీఎస్టీ ఎగవేసిన బిల్డర్

జీఎస్టీ చెల్లించడం లేదనే ఆరోపణలపై జీఎస్టీ ఇంటెలిజెన్స్ డైరెక్టరేట్ జనరల్(డీజీజీఐ) ఒక రియల్ ఎస్టేట్ డెవలపర్‌ను అరెస్టు చేసింది. ప్రముఖ డెవలపర్ సంస్థకు చెందిన పలు కార్యాలయాల్లో డీజీజీఐ అధికారులు తనిఖీ చేశారు. సదరు నిర్మాణ సంస్థలు భారీ స్థాయిలో పన్ను ఎగవేసినట్టు గత సంవత్సరం నవంబర్‌లో డీజీజీఐ ఫిర్యాదు అందుకున్నది. డీజీజీఐ తనిఖీలో వివిధ ప్రాజెక్టుల్లో వారి పెట్టుబడులకు సంబంధించిన డైరీలు, ఖాతాదారుల నుంచి వచ్చిన నగదుతో సహా పలు పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. రియల్టర్లు వారి ప్రాజెక్టులో అమ్మకపు విలువను తగ్గించడంతోపాటు ఆదాయంలో ఎక్కువ భాగాన్ని నగదు రూపంలోనే పొందడం ద్వారా జీఎస్టీ చెల్లించడం లేదని తేలింది. రూ.135 కోట్లను నగదు రూపంలో ఖాతాదారుల నుంచి అందుకున్నట్టు డెవలపర్ యజమాని అంగీకరించారు. దీనిపై రూ.16 కోట్లకుపైగా జీఎస్టీ చెల్లించలేదు. అదనంగా అమ్మకం ద్వారా వచ్చే చెక్ కాంపోనెంట్లపై ఏప్రిల్-2018 నుంచి రూ.2.8 కోట్లకు పైగా జీఎస్టీ చెల్లించలేదని అధికారులు తేల్చారు. డెవలపర్ జీఎస్టీ ఎగవేసిన ఈ సంఘటన గుజరాత్‌లో చోటు చేసుకుంది.

క్రెడిట్ స్కోరే కీలకం..

గృహరుణం లేనిదే సొంతింటి కలను సాకారం చేసుకోవడం సాధ్యం కాదు. ఈ విషయం దాదాపు మధ్యతరగతి, వేతనజీవులందరికీ తెలిసిందే. మన కుటుంబానికి అన్ని విధాలుగా నప్పే ప్రాజెక్టు లభించగానే.. గృహరుణానికి సంబంధించిన పలు ముఖ్యమైన విషయాలపై తప్పకుండా అవగాహన పెంచుకోవాలి.

గృహ రుణ గరిష్ఠ పరిమితి ప్రధానంగా వయో పరిమితిపై ఆధారంగా ఉంటుంది. స్వయం ఉపాధి పొందుతున్న వారైతే 24 నుంచి 65 ఏండ్ల వరకు, నెలవారీ జీతానికి పని చేస్తున్న వారికైతే 60 ఏండ్ల వరకు వయో పరిమితి ఆధారంగా రుణమిస్తారు. గృహ రుణం దరఖాస్తు దారుని నికర ఆదాయంపై కూడా ఆధారపడి ఉంటుంది. అందుకే తమ ఆర్థికస్థితి ఓపద్ధతి ప్రకారం నిర్వహించడానికి ప్రయత్నించాలి.

చలన వడ్డీ రేటే మేలా?

వడ్డీరేటులో బ్యాంకుల మధ్య వ్యత్యాసం ఉంటుంది. గృహరుణం తీసుకునే ముందు రేటు తెలుసుకుని, పోల్చుకోవడం చాలా అవసరం. స్థిర వడ్డీరేటు, చలన వడ్డీరేటు వంటి రెండు రకాలుంటాయి. స్థిరమైన వడ్డీ రేటు ప్రకారం మార్కెట్ హెచ్చు తగ్గుల వల్ల ఎలాంటి సమస్యా ఉండదు. రుణ వ్యవధిలో రుణాన్ని స్థిర వాయిదాలో తిరిగి చెల్లించాలి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్ణయించే రేటులో హెచ్చుతగ్గుల కారణంగా వడ్డీ రేటు కూడా మారుతుంది. అలాంటప్పుడు స్థిరమైన వడ్డీ రేటు కంటే తక్కువ వడ్డీరేటు లభించే అవకాశం ఉంది. నెలవారీ ఈఎంఐలు ప్రామాణిక పద్ధతిలో ఉంటాయి. ఆర్‌బీఐ రుణ రేటు పెరిగితే ఈఎంఐలో కూడా మారుతుంది.

వ్యవధి ఎంతుండాలి?

ఈఎంఐలు ప్రధానంగా గృహ రుణం పూర్తయ్యే కాలంపై ఆధారపడి ఉంటుంది. దీర్ఘకాలిక ఈఎంఐ, స్వల్ప కాలిక ఈఎంఐల మధ్య ఉన్న వ్యత్యాసం ప్రజలకు తెలియదు. రుణం పూర్తయ్యే కాలం తక్కువగా ఉన్నప్పుడు వాయిదాలో చెల్లించే మొత్తం పెరగొచ్చు. కానీ చివరి దశలో రుణం సులువుగా చెల్లించవచ్చు. దీర్ఘకాలంలో పూర్తయ్యే ఈఎంఐలకు పెద్ద మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది.

క్రెడిట్ స్కోర్ కీలకం

గృహ రుణ దరఖాస్తుదారుల్లో క్రెడిట్ స్కోర్ కీలక పాత్ర పోషిస్తుంది. గృహ రుణం కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత బ్యాంకులు వారి క్రెడిట్ స్కోర్‌ను పరిశీలిస్తాయి. క్రెడిట్ స్కోర్ ఆధారంగా రుణం మంజూరు చేయాలో లేదో నిర్ణయించుకుంటాయి. క్రెడిట్ స్కోర్ 350 నుంచి 900 వరకు మారుతూ ఉంటుంది.

సంతకం ముందే..

నిబంధనలు-షరతులతో గృహ రుణం తీసుకున్నప్పుడు మరింత జాగ్రత్త అవసరం. పత్రాలపై సంతకం చేయడానికి ముందే క్షుణ్ణంగా వాటిని పరిశీలించాలి. నిబంధనలు, షరతుల పట్ల జాగ్రత్త వహిస్తే భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బంది ఉండదు.



నమస్తే సంపద
జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, డీటీసీపీ, రెరా పరిధిలో మీకు ఎలాంటి సమస్యలున్నా.. హోమ్‌లోన్స్, లీగల్, రిజిస్ట్రేషన్, ట్యాక్సేషన్ వంటి అంశాల్లో మీకు ఎలాంటి సందేహాలున్నా మాకు రాయండి. మా నిపుణులు మీకు సమాధానాలిస్తారు. మీ ప్రశ్నలు పంపాల్సిన మా చిరునామా..
8-2-603/1/7,8,9, కృష్ణాపురం, రోడ్‌నంబర్.10, నమస్తే తెలంగాణ, మొదటి అంతస్తు, బంజారాహిల్స్, హైదరాబాద్-34.
nt.sampada@gmail.com

4,00,000 రకాల
పట్టు చీరల ప్రదర్శన & అమ్మకం
పెళ్ళి పట్టు చీరల
మేళ
మన కరీంనగర్‌లో
₹13995 ₹11995 ₹3295 ₹1495
₹1995 ₹5995 ₹2896 ₹1295
ధర్మవరం, కంచి, ఆరణి, పోచంపల్లి ఉప్పాడ,
వెంకటగిరి, గద్వాల్, బెనారస్, కోయంబత్తూర్, కేరళ నుండి ప్రత్యేకమైన పెళ్ళి పట్టు చీరలు మరియు డిజైనర్ శారీస్, ఫ్యాన్సీ శారీస్, క్యాటలాగ్ శారీస్ ఇంకామరెన్నో...
Father & son twinning
ఈ వెడ్డింగ్ సీజన్‌కై సరికొత్త
మెన్స్ ఎత్నిక్ వేర్ కలెక్షన్
సౌత్ ఇండియా
షాపింగ్ మాల్
ఉస్మాన్‌పుర, కరీంనగర్.
ఫోన్: 0878-224 0225
24X7 ONLINE SHOPPING VISIT www.SISMO.in
Follow us on: southindiashoppingmall southindiashopping

వివాహ వైభవం ఇక్కడినుండే ప్రారంభం!
VIVAAHA COLLECTIONS
Samudrika Pattu
Saatvika Pattu
Parinaya Pattu
Sampradaya Pattu
GANDHARVA
vastrakala pattu
పెళ్ళి పట్టు చీరలపై 33% వరకు తగ్గింపు
₹1095 Pasidi Pattu Saree
₹1495 Narayani Pattu Saree
₹1795 Meenakshi Pattu Saree
Avishkara Pattu Saree ₹2250
Swarna Pattu Saree ₹2596
Satyabhama Pattu Saree ₹4695
Grand Groom COLLECTION
UPTO 30% OFF ON SUTTING SHIRTINGS
Raymond Arvind LinenClub OCM Grasim DIGJAM
UPTO 20% OFF ON ETHNIC WEAR
Manyavar Manish UVAAM TATTVA ETHOS
916 బంగారు ఆభరణాలు | పట్టు శారీస్
డిజైనర్ శారీస్ | ఫ్యాన్సీ శారీస్ | కాటన్ శారీస్
సల్వార్ సూట్స్ | గాఘ్రాస్ | మెన్స్ వేర్ | కిడ్స్‌వేర్
రెగ్యులర్ వేర్ వస్త్రాలపై వేరెవ్వరూ ఇవ్వలేని
అద్భుత ఆఫర్లు
First time ever!
Bridal Jewellery
25% OFF on V.A.
On Gold Jewellery
DIAMOND JEWELLERY Starts from 43,666 PER CARAT
EF-VVS & IGI Certified Diamond Jewellery
The CHENNAI SHOPPING MALL
HYDERABAD & SECUNDERABAD
VanHeusen Allen Solly Levi's CLASSIC POLO LOUIS PHILIPPE mufti WHITE HOUSE PAN AMERICA TWILLS KILLER DUKE
Celebrate today, pay later. Bringing you great EMI options.
BAJAJ FINSERV
PhonePe
All Credit Card and Debit Card Accepted Here